సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **బ్యాంక్ ఆఫ్ బరోడా, యంవిపి కాలనీ బ్రాంచ్** యొక్క అధీకృత అధికారి అయిన ఈ దిగువ సంతకందారు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 నందలి సెక్షన్13(12)కు అనుబంధమైన రూలు 9 ప్రకారము సంక్రమించిన అధికారములతో **ఋణగ్రహీత: శ్రీ దబ్బీరు వెంకటేశ్వరరావు,** తండ్రి: డి.గజపతిరావు మరియు **హామీదారులు: శ్రీమతి దబ్బీరు దేవిక** భర్త: డి.వెంకటేశ్వరరావు, **శ్రీ దూడి వెంకట భాస్కరరావు,** తండ్రి: డి.ఆదినారాయణ వారు చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.25,69,466.04పై.** (అక్షరాల ఇరవై అయిదు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయిల నాలుగు పైసలు మాత్రమే) **తేది: 06-05-2022** నుండి వడ్డీ మరియు ఏవైన ఇతర ఛార్జీలు నోటీసు తేది నుండి 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **తేది. 27-07-2022న డిమాండ్ నోటీసు** జారీ చేయబడినది మరియు సదరు **సంక్షిప్త డిమాండ్ నోటీసును తేది:21-10-2022న "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్" (ఇంగ్లీష్) మరియు వార్త (తెలుగు)** దినపత్రికలలో ప్రచురించడమైనది.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారులు బకాయి సొమ్మును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టములోని సెక్షన్ 13(4)కు అనుబంధమైన సదరు రూల్సు నందలి రూలు 9 ప్రకారము **తేది.03-01-2023**న దిగువ పేర్కొన్న ఆస్తి **స్వాధీనత** తీసుకోవడమైనదని ప్రత్యేకంగా ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

ఈ ఆస్తి విషయమై ఎవరు ఎటువంటి లావాదేవిలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా **రూ.25,69,466.04పై.** (అక్షరాల ఇరవై అయిదు లక్షల అరవై తొమ్మిది వేల నాలుగు వందల అరవై ఆరు రూపాయిల నాలుగు పైసలు మాత్రమే) మరియు **తేది.06-05-2022** నుండి వడ్డీ,నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు సంభవనీయ ఖర్చులకు **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి యొక్క ఛార్జికి లోబడి వుండునని ప్రత్యేకించి ఋణగ్రహీత/ హామీదారు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకానికి హెచ్చరించడమైనది.

**SARFAESI** చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనల ప్రకారం ఋణగ్రహీతలు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం జిల్లా, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, విశాఖపట్నం జాయింట్ సబ్ రిజిస్ట్రార్, కంచరపాలెం గ్రామం, దుర్గానగర్ ఏరియా పట్టా నెం.16, పాత సర్వే నెం.30 మరియు కొత్త సర్వేనెం.13/1 (విశాఖపట్నం (అర్బన్) తహసీల్దార్ ఎస్.ఆర్.నెం.403/2012/ఎటి/ తేది: 23-05-2012 ఎండోర్స్‌మెంట్ సర్టిఫికెట్ ప్రకారం)లోని 108.75 చ॥గ॥లు లేదా 90.915 చ॥మీ॥లలో 1/3 వంతు 36.25 చ॥గ॥లు లేదా 30.309 చ॥మీ॥ల అవిభాజ్య మరియు అనిర్దేశపు వాటా మరియు 12 చ॥గ॥లలో 1/3వ వంతు 4 చ॥గ॥లు లేదా 3.344 చ॥మీ॥లు అవిభాజ్య మరియు అనిర్దేశపు ఉమ్మడి రాస్తా, మొత్తం 120.75 చ॥గ॥ల 1/3 వంతు 40.25 చ॥గ॥లు లేదా 33.654 చ॥మీ॥ల విస్తీర్ణంతో గల ఆర్.సి.సి భవనంలో 1035 చ॥అ॥ల పరిధిలో డి.నెం.57-4-37, అసెస్‌మెంట్ నెం. 66820, నీటి పన్ను అసెస్‌మెంట్ నెం.14565, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెంలు.104612 & 104613తో గల మొదటి అంతస్తు యావత్తు. **హద్దులు: తూర్పు:** పల్ల అక్కులు గారి ఆస్తి, **దక్షిణం:** శ్రీ అడారి సత్యారావు గారి ఆస్తి, **పడమర:** 20 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** సమందు భద్రకమ్మ గారి ఆస్తి తరువాత 87×2.6 అ॥లు వెడల్పు ఉమ్మడి రాస్తా. **కొలతలు: తూర్పు:** 11".3' అ॥లు లేదా 03.42 మీ॥లు, **దక్షిణం:** 87".0' అ॥లు లేదా 26.51 మీ॥లు, **పడమర:** 11".3' అ॥లు లేదా 03.42 మీ॥లు, **ఉత్తరం:** 87".0' అ॥లు లేదా 26.51 మీ॥లు.

తేది: 03-01-2023 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: విశాఖపట్నం బ్యాంక్ ఆఫ్ బరోడా

వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.

-గాంధీజీ

# ప్రాణాలను పీల్చేస్తున్న ధూమపానం!

మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే, మరొకటి పిశాచి. ఇందులో మరో వాదనకు తావు లేదు. మద్యపానాన్ని పోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొంతలో కొంత నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం హర్షించదగ్గ పరిణామం. ధూమపానాన్ని నియంత్రించేందుకు చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అమలు గురించి అంతగా పట్టించుకోకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోతున్నదేమోననిపిస్తున్నది. చుట్టా, బీడీ, సిగరెట్, గుట్కా, ఏ పేరుతో పిలిచినా పేర్లలో వ్యత్యాసాలే కానీ, వాటికి మూలం పొగాకు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు,అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానానికి చేరుకున్నదంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా పరిణమించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పొగతాగేవారే కాదు, వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చుతున్న పరిసరాల వారిపై కూడా ఈ ప్రభావం తీవ్రంగా చూపుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించినంత వరకు దాదాపు ఇరవై కోట్లమంది పొగాకుకు అలవాటు పడ్డట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం, సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదమూడు, పధ్నాలుగు ఏళ్ల వయసు నుండి ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా ఈ పొగాకు కారణంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. పొగాకు వినియోగం కారణంగా ఆగ్నేయాసియాలో గంటకు 150 మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలో వెల్లడించింది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. వీటి కారణంగా అనేకవ్యాధులు సంక్రమిస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభైశాతానికి, మహిళల్లో పదిహేను శాతానికి,నోటికేన్సర్లు అయితే డెబ్బైఐదు శాతానికి పొగాకే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడి ఆ తర్వాత మాను కున్నా దాని ప్రభావం రెండు, మూడుదశాబ్దాల పాటు కొనసాగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన పొగాకును పారద్రోలేందుకు కేంద్రపాలకులు 2003లోనే శ్రీకారం చుట్టారు. అప్పట్లో తెచ్చిన చట్టం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించడంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకు ప్రకటనలకు బ్రేక్ వేసింది.ఇందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అవేమీ ఆలోచించకుండా బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ,శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో లక్షలాది మంది కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగిరోడ్లపైకి వచ్చారు.బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తుందనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుసేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తున్నది. దీంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వులను అమలు చేయడం సాధ్యంకాదని, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాలు తేల్చి చెప్పాయి. ఢిల్లీ, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాలు గడువును పొడిగించుకున్నాయి. చట్టంలో కూడా లోపాలున్నట్లు విమర్శలున్నాయి. ప్రభుత్వం నోటీసులో పేర్కొన్న బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్ద లోపంగా కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నది. అంతేకాదు ఈ చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం కూడా లేదు. అసలు ఒకవ్యవస్థే లేదని చెప్పొచ్చు. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా యేటా ముప్పైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతుందని అంచనా.లక్షలాది మంది రైతులు పొగాకును సాగు చేస్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ పొగాకు పంటను రైతులతో సాగు చేయించే అలవాటు చేయించారు. రైతులతోపాటు మరెందరో రైతుకూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అవేమీ పట్టించుకోకుండా చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు యేటా వసూలు చేసుకుంటున్నారు.ఎక్కడపడితే అక్కడ ఈ ఉత్పత్తులను అమ్ముతున్నారు. దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల సమీపంలో అమ్మకాలు జరుగుతున్నాయి. మంచినీళ్లు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు లేవు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను వినియోగాన్ని నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.



జాన్ కెనడీ

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.



ఎమర్సన్

# పంచాయతీలు బలపడితేనే గ్రామస్వరాజ్యం

**స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది. తద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని చెప్పకతప్పదు. అది జరగాలంటే 2018లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని పునః పరిశీలించి 73వ రాజ్యాంగ సవరణస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నిబంధనలను తొలగించాల్సిందే. ఆదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముకగా కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధిని పణంగా పెట్టరాదు.**



నీలం సంపత్

భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌ను సవరిస్తూ చేసిన 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలలో మొదటిదైన గ్రామపంచాయతీ వ్యవస్థ బలోపేతానికి 1992లోనే పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 1993 నుండి అమలు చేస్తున్న సదరు చట్టం ద్వారా గ్రామస్థాయిలో 29 రకాల మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత రాష్ట్రాలదే. ఈ చట్టానికి తోడుగా రాష్ట్రాలకు సైతం పంచాయతీ రాజ్ చట్టాలను రూపొందించుకునే వెసులుబాటు ఉన్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్రం 2018లో నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని జారీ చేయడం జరిగింది. ఈ చట్టం 73వ రాజ్యాంగ సవరణకు తూట్లు పొడుస్తూ జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని పంచాయతీరాజ్ రంగ నిపుణులనుకుంటున్నారు.ఎందుకంటే ఈ చట్టం ప్రత్యక్ష ఎన్నికలద్వారా ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లపై అధికారులు హరితహారంలో మొక్కలు నాటలేదనో, నర్సరీలు పెంచట్లేదనో మరో కారణంతోనో వారి చెక్‌పవర్ రద్దుచేయడం, సస్పెండ్ చేయడం, శాశ్వతంగా పదవి నుండి తొలగించడం లాంటి అప్రజాస్వామిక చర్యలు తీసుకునే చట్టపరమైన వెసులుబాటును కలిగిస్తూ వారి గౌరవానికి భంగం కలిగిస్తున్న వైనం ప్రజాస్వామ్యవ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధంగా చెప్పకతప్పదు. కలెక్టర్ లోకల్ బాడీస్ (అడిషనల్ కలెక్టర్) రూపంలో ఓ ప్రత్యేక అధికార వ్యవస్థను సృష్టించి వారిని నేరుగా కలెక్టర్లకు అనుసంధానం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తితో ఏర్పాటైన పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి అవసరమైన భూసేకరణతోపాటు నర్సరీలపెంపకం, రైతువేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, స్వర్గధామాలు, చెత్త డంపింగ్ యార్డులూ, చెత్తశుద్ధి ప్లాంట్లు,ఎండబెట్టే కల్లాల కోసం అవసరమైన భూములనూ, లక్షలాది రూపాయల నిధులను ప్రభుత్వం సమకూర్చకుండానే నిర్దిష్ట కాలవ్యవధితో వాటిని పూర్తి చేయాలని, లేనిపక్షంలో మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని లేదా పదవుల్లో నుండి తొలగిస్తామని అధికారులు సర్పంచ్‌లపై చేస్తున్న ఒత్తిడితోనే సర్పంచ్‌లు తమ వ్యక్తిగత ఆస్తులను సైతం తాకట్టు పెట్టి వారి వారి గ్రామపంచాయతీలలో సదరు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అధికారులు వారికి పెట్టిన టార్గెట్లను పూర్తి చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో తమ కుటుంబాలను అప్పులపాలు చేసుకుంటూ గ్రామపంచాయతీల అభ్యున్నతికి వెన్నెముకగా మారి వాటి పురోభివృద్ధికి ఊపిరులూదుతున్న సర్పంచ్‌లకు నెలలు, సంవత్సరాలు గడిచినా వారు ఖర్చు చేసిన పదేసి, ఇరవైయేసి లక్షల రూపాయల నిధులను తిరిగి వారికి చెల్లించకపోవడం బాధాకరం. ఫలితంగా సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నియామకం జరిగి నాలుగైదేళ్లయినా తమ సర్వీసులు రెగ్యులరైజ్ కాక రోజూ 33 రిజిష్టర్లలో తగు నమోదులతో తమపై రాజకీయ నాయకులు, బ్యూరోక్రసీ చేస్తున్న ఒత్తిళ్ల మూలంగా అధిక పనిభారంతో ఉద్యోగ భద్రత కొరవడి విపరీతమైన మానసిక ఒత్తిళ్లతో కొంతమంది, విధి నిర్వహణను కొనసాగించే క్రమంలో రహదారి ప్రమాదాలకు గురవుతూ మరికొంతమంది ఇప్పటికి దాదాపు 37 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రాణాలు కోల్పోయిన వైనం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరికి దర్పణంగా భావించకతప్పదు. రాజకీయ పార్టీల ప్రమేయమే లేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడే సర్పంచ్ ఆ గ్రామ స్థానికుడిగా, నాయకుడిగా రాజకీయాలకతీతంగా ఆప్రాంత అభివృద్ధి కోసంకృషి చేయాలంటే రాష్ట్రంలో పాలనాపగ్గాలను చేపట్టిన రాజకీయ పార్టీలు రాజ్యాంగ స్ఫూర్తితో అందుకు సహకరించాలి. కాని ఆచరణలో ఏ గ్రామాల సర్పంచులైతే తమ పార్టీతో సఖ్యతలో ఉంటున్నారో వారి గ్రామా



ల అభ్యున్నతికి మాత్రమే ప్రభుత్వాలు సహకరిస్తున్నాయనిమిగతా వారికి అవసరమైన నిధులివ్వక వేధింపులకు గురిచేస్తున్నాయని స్థానిక సంస్థల నిపుణులంటున్నారు. మరోవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపం, రాజకీయ వైరుధ్యాలు కూడా గ్రామాల అభివృద్ధికి శాపంగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఎన్ని రాజ్యాంగ సవరణలు చేసినాసర్పంచులే కేంద్ర బిందువుగా గ్రామ సభల తీర్మానాలతో గ్రామాల అభివృద్ధికి పునాదులు పడడం లేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులే గ్రామపంచాయతీల పాలనలోచక్రం తిప్పుతున్న వైనంతో గ్రామ పంచాయతీలు పరాన్నజీవులుగా కాలం వెల్లిబుచ్చాల్సి వస్తోంది. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుర్తించిన పనుల స్థానంలో రైతుకల్లాలు, రైతు వేదికలు,నర్సరీలకు సంబంధించిన పనులు చేయడమే కాకుండా గ్రీన్ కాంపొనెంట్ పేరుతో సదరు నిధులలో 10 శాతాన్ని హరితహారం పనుల కోసం ఉపయోగించుకోవడం కోసం డిజిటల్ కీ ద్వారా చేసిన నిధుల మళ్లింపు నిబంధనల ఉల్లంఘనేనని తెలంగాణ గ్రామపంచాయతీ సర్పంచుల ఛాంబర్ ఆరోపిస్తోంది.అటవీశాఖ అధికారుల లెక్కలప్రకారమే తొలి మూడు సంవత్సరాలలో హరితహారం కోసం ఖర్చు 2,359 కోట్ల రూపాయలలో 1479 కోట్ల రూపాయలు అంటే 62 శాతం నిధులు చట్టవిరుద్ధంగా బదలీ చేయబడిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో నిన్నగాక మొన్న నిబంధనలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ నిధుల నుండి రైతు కల్లాల నిర్మాణం కోసం మళ్లించిన 153 కోట్ల రూపాయలను తమకు రీయింబర్స్ చేయాల్సిందిగా కేంద్రప్రభుత్వం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపడం గమనార్హం. 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు కన్నా ముందు రాష్ట్ర ప్రభుత్వ నిధుల మళ్లింపు వ్యవహారాన్ని పసిగట్టిన కేంద్రం తాము గ్రామీణాభివృద్ధికి కేటాయించబోయే నిధులను కేటాయించడానికి పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో భాగంగా ప్రత్యేక ఖాతాలను తెరిస్తేనే నేరుగా నిధులను నిర్దేశిత లక్ష్యాల సాధనకోసం సదరు ఖాతాలలోకి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎనిమిది నెలల క్రితమే తేల్చిచెప్పింది. రాష్ట్రంలో 33 జిల్లాల్లో విస్తరించి ఉన్న 12751 గ్రామపంచాయతీలు వివిధ కారణాల వల్ల ఈ ఖాతాలను తెరవనందున ఈ రోజువరకు నిధులు కేటాయింపులు జరగలేదు. అయినప్పటికీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి గ్రామపంచాయతీలు చేసిన తీర్మానాల ఆధారంగా ఎన్ఆర్ఇజిఎస్‌లో భాగంగా చేయాలనుకున్న సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి 60 శాతంగా ఉన్న లేబర్ కాంపోనెంట్‌కు సమన్వయం చేయడానికి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌తో పనులు పూర్తి చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనొచ్చుననే సదుద్దేశంతోపాటు అధికారులు, రాజకీయనాయకుల ఒత్తిళ్లతో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను సర్పంచ్‌లే తమ వ్యక్తిగత నిధులతో ప్రారంభించడం అనివార్యమైంది. కేంద్ర ప్రభుత్వం తమ నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వకుండా నేరుగా గ్రామపంచాయతీల ఖాతాలకు చేరవేయాలని తీసుకున్న నిర్ణయానికి ప్రతిచర్యగా స్టేట్ ఫైనాన్స్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా గ్రామపంచాయతీలకు సమకూర్చాల్సిన నిధులను నిలిపివేయడం ప్రతీకార చర్యగా పరిగణించకతప్పదు. మరోవైపు ఆర్థిక వనరుల కొరతతో సతమతమవుతున్న సదరు గ్రామపంచాయతీలు వివిధ పన్నులను విధించడం ద్వారా రాబడిని పెంచుకునే అవకాశమే లేకుండా రాష్ట్రప్రభుత్వమే టి.యస్-బి.పాస్ ద్వారా గ్రామాలలో భవనాల నిర్మాణాలకు సంబంధించిన అనుమతి పన్నులతోపాటు స్టాంప్‌డ్యూటీ, మినరల్ ఫీజులను సైతం నేరుగా సేకరిస్తూ గ్రామపంచాయతీల ఆదాయవనరులకు గండికొడుతోంది.ఇక గ్రామ పంచాయతీలకు రాబడి మార్గంగా కేవలం ఇంటిపన్ను తప్ప ఇంకో మార్గం లేదు.ఈ నేపథ్యంలో జాతిపిత మహాత్మాగాంధీ గారన్నట్లు స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది. తద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని చెప్పకతప్పదు. అది జరగాలంటే 2018లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని పునః పరిశీలించి 73వ రాజ్యాంగ సవరణస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నిబంధనలను తొలగించాల్సిందే. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముకగా కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధిని పణంగా పెట్టరాదు. ప్రజాక్షేత్రంలో గ్రామాలకు ప్రథమ పౌరులుగా వ్యవహరించే సర్పంచుల స్వయం పాలన అధికారాన్నిగౌరవిస్తూ వారి నేతృత్వంలోనే గ్రామాల అభ్యున్నతికి జరుగుతుందనే సత్యాన్ని గ్రహిస్తూ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చాల్సిన బాధ్యతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. ●

# ప్రజావాక్కు

## ముందు కిరాణం.. లోన మందు పురాణం

దేశానికి పల్లెలు పట్టుగొమ్మల లాంటివి.దేశ అభివృద్ధిలో వాటి భాగసామ్యం ఎనలేనిది.అలాంటి పచ్చని పల్లెల్లో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి పేరిట కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి అందులో విచ్చలవిడిగా అర్ధరాత్రిదాకా మద్యంవిక్రయిస్తున్నారు. ముందు కిరాణం, లోనమందు పురాణం నడిపిస్తున్నారు. దేశానికి వెన్నెముక అయిన యువత అత్యధికంగా దానికి బానిసవుతోంది. ఎప్పుడూ అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా తాగేసి ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. అంతేకాక దానివల్ల కొన్నికుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తాగి ప్రమాదాల్లో గాయపడి,మరణించి తల్లిదండ్రులకు శోకం మిగులుస్తున్నారు. నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతామన్న తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో బెల్ట్‌షాపులను నిర్మూలించాలి. అదేవిధంగా ఎపిసర్కారు సైతంఇలాంటి చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

## ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జి.ఓ.లో రోడ్లపైన రోడ్డుకిరువైపులా ర్యాలీలు, సభలు జరపకూడదని చెప్పడం పాలకుల నిరంకుశ పోకడలకు పరాకాష్ఠ. అమరావతి రైతుల పాదయాత్రకూ ఇలాగే అడ్డంకులు సృష్టించి అభాసుపాలయ్యారు.గతంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వంలో విధించని నిర్బంధాలు పాలకుల చేతకానితనం, వైఫల్యం, కుతంత్రపు ఆలోచనలకు అద్దంపడుతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు నియామకాలు లేవు. ఉన్న పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో శాంతిభద్రతలు కాపాడడంలో చేష్టలుడిగి చేతులెత్తేశారు. ఈ జి.ఓ.ల ప్రహసనం ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం దిక్కుతోచక చేస్తున్న వెకిలి చేష్టలుగానే భావించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

## పన్నులు కట్టడమెందుకు?

కొద్దిరోజులు రోడ్లు బాగోలేకపోతే నష్టమేమీలేదని అధికార పార్టీ శాసనసభ్యులొకరు వ్యాఖ్యానించడం వారి బాధ్యతారాహిత్యానికి అద్దంపడుతున్నది. కొత్తరోడ్లు ఎలాగూ వేసే పరిస్థితిలేదు. ఉన్నరోడ్లు కూడా సరిగాలేకపోతే ప్రభుత్వం ఉన్నది ఎందుకు? ఇక ప్రజలు పన్నులు కట్టడమెందుకు? ఇటువంటి వారిని ప్రజలు ఎన్నుకోవడం పెద్ద తప్పు అని చెప్పాలి.అభివృద్ధికితోడ్పడని నాయకులను ఎన్నుకోకూడదు. ప్రజాధనం వృధా తప్ప ఒరిగేదేమీ ఉండదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## నోట్లరద్దు పద్ధతిగానే జరిగిందన్న కోర్టు..

రెండువేలపదహారు నవంబరు 8న ప్రధాని ప్రకటించిన నోట్లరద్దుపై వ్యాజ్యాలని విన్న అత్యున్నత న్యాయస్థానం ఆ ప్రక్రియలో ప్రభుత్వం పరిధి మీరడం లాంటిదేమీ లేదని, అంతా పద్ధతి ప్రకారమే జరిగిందని తీర్పు వెలువరించింది. నలుగురు న్యాయమూర్తులుఇదేఅభిప్రాయం వెలిబుచ్చగా,ఒక్కరు మాత్రం సరికాదంటూ విభేదించారు.న్యాయస్థానం మద్దతు ప్రభుత్వానికి కొంచెం ఊరట. ఒకవేళ ఆ ప్రక్రియని న్యాయస్థానం తప్పుపట్టి ఉన్నావాస్తవంలో పెద్దప్రభావం ఏమీఉండేది కాదు. కానీ ప్రభుత్వం వైపు నుండి తప్పు జరిగినట్లు భావన స్థిరపడిపోయేది. ఎప్పుడో జరిగిపోయిన నిర్ణయం. పర్యవసానాలు కూడా అనుభవమైపోయాక అది తప్పోఒప్పోఅన్నది కేవలం మేధో మధనం కోసమే. అయినా విధానపరమైన నిర్ణయాల్లో న్యాయస్థానం ఎటూజోక్యం చేసుకోదు. నోట్లరద్దు విషయంలో రిజర్వు బ్యాంకుని సంప్రదించకుండా ఏకపక్షంగా హఠాత్తుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని పిటిషనర్ల వాదన.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

## టిఆర్టీకై నిరుద్యోగుల పడిగాపులు

వివిధ రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం డి.ఎడ్ బి.ఎడ్ అభ్యర్థులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష టిఆర్టీ విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. టెట్ అన్ని పరీక్షల కంటె ముందు నిర్వహించి టిఆర్టీకి మార్గం సుగమం చేసామని పేర్కొని ఎనిమిది నెలలు కావస్తున్నా టిఆర్టీ జాడే లేదు. వివిధ రకాల ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇస్తూ నోటిఫికేషన్లు కూడా జారీ చేస్తున్నారు. కానీ ఇంతవరకు టిఆర్టీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం బాధాకరం.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, జనగాం జిల్లా

## ప్రభుత్వ ఆస్పత్రులను పునరుద్ధరించాలి

ప్రస్తుత సమాజంలో ప్రజలు దేవుడిగా భావించే వైద్యులు కార్పొరేట్ ఆస్పత్రులలో అనవసరమైన మందులు, పరీక్షల పేరుతో లూటీ చేస్తున్నారు. వైద్యులు సైతం దళారులను నియమించుకొని వైద్యాన్ని దందాగా మార్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అంటే ప్రాణాలతో చెలగాటంగా మారింది. ప్రైవేట్ ఆస్పత్రులపై ఉన్న నమ్మకాన్ని ఆసరాగా తీసుకుని అందిన కాడికి దండుకుంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్పత్రులను పునరుద్ధరించాలి.

-పుప్పాల నవీన్ పటేల్, మహబూబాబాద్‌జిల్లా

# చైనా,రష్యా కొత్త ఒరవడులు

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, చైనాకు దగ్గర కావడమా లేక చైనాయే రష్యాకు దగ్గర అవుతుందా అని తెలియాలంటే ఇద్దరి స్నేహం ఎంత కాలం ఉంటుందో చెప్పలేం. రష్యా చైనాతో ఒప్పందాలు చేసుకోవడం దరిమిలా భారత్ ప్రయోజనాలు దెబ్బతినవు. ఎటొచ్చి చైనాతోనే రష్యాకు ఇబ్బందులు పరిణమించే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే రష్యా, భారత్‌ల స్నేహం ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగుతోంది. భారత్‌ను వదులుకోవడం సుతారము రష్యాకు ఇష్టం ఉండదు. కానీ చైనా అలా కాదు భారత్‌తో కయ్యానికే కాలుదువ్వే పరిస్థితి. రెండు దేశాల మధ్య ఎన్నో ఉద్రిక్తతలు వచ్చాయి. సరిహద్దుల్లో అలజడులు, చొరబాటు చర్యలు ఉన్నాయి. ఒక్కోసారి దేశాల మధ్య కాల్పులు కూడా జరుగుతుంటాయి. రెండు దేశాలు కాల్పులు కాని, అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని పంచశీల ఒప్పందం 1954లో చేసుకున్నాయి. అయితే చైనా ఒప్పందాన్ని తుంగలో తొక్కి భారత్‌పైకి దాడికి ఉపక్రమించి భారత్‌ను దెబ్బతీసింది. ఇది భారత్‌తో చైనా చేసుకున్న ఓ ఒప్పందం. అయితే రష్యా,చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఎంతవరకు మెరుగుపడతాయో చెప్పలేం. 2023లో రెండు అగ్రరాజ్యాలు వీడియో లింక్ ద్వారా సమావేశం కావడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా పుతిన్‌రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం, స్థిరత్వం, సైనిక మొదలగు అంశాలు చర్చకు వచ్చాయని వాటిని బలోపేతం చేస్తామని చెప్పారు. రెండు దేశాల సహకారమే మా ముందున్న లక్ష్యం అని ఇరువురు పేర్కొన్నారు. ఈ దిశలో సమన్వయం పెంచుకోవాలని, దేశ ప్రజలకు ఉపయుక్తమైన ప్రయోజనాలు, సంబంధాలు మెరుగుపరుచుకోవాలని పునరుద్ఘాటించారు. పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడం దృష్ట్యా సైనికసహకారాన్ని విస్తరించుకోవాలనే కోరిక వ్యక్తం చేశారు.



విశ్వంలో దేశాల మధ్యపెరుగుతున్న ఉద్రిక్తతలు నేపథ్యంలో రష్యా,చైనాలు ముందుకు వచ్చి శాంతిస్థాపనకు కృషి చేయడమే మా లక్ష్యం అని చెప్పారు. రష్యా, చైనా సంబంధాలలో సైనిక కూటమి అనేది ఒక ప్రత్యేకతను సంతరించుకుందని ఇరువురి మధ్య సాయుధ దళాల సహకారం, దృఢతరం కావాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. చైనా అందుకు ఒక అడుగు ముందుకు వేసి రష్యాతో వ్యూహాత్మక సహకారాన్ని పెంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్‌పై దాడి చేయడం సబబేనని పేర్కొంది. ఆ దాడిని ఖండించడానికి కూడా నిరాకరించింది. ఉద్రిక్తతలు సృష్టించి ఇప్పుడు శాంతి చర్చలు అంటే సమస్య పరిష్కారం కాదని చైనా పేర్కొంది. రష్యా, ఉక్రెయిన్ దేశాలను నిశితంగా పరిశీలిస్తే ఇక శాంతి చర్చలు ఉండవని స్పష్టమవుతోంది. ఉక్రె యిన్‌కు చెక్ పెట్టాలని రష్యా, చైనాతో సంబంధాలు పటిష్ట పరుచుకుందని తెలుస్తోంది. అదేవిధంగా చైనా కూడా అమెరికా తో విభేదించి రష్యాను మిత్ర దేశంగా పేర్కొంటూ రెండు దేశాల సహాయ సహకారాలు అంతర్జాతీయ ఒరవడి కొత్త పుంతలు తొక్కుతాయని పేర్కొన్నారు. క్రెమ్లిన్, బీజింగ్ రెండు కూడా కొత్త ఒరవడి సృష్టించడానికి ఏర్పాటైన సహకారాన్ని దృఢతరం చేస్తామని ప్రకటించారు. రష్యా, చైనా ఒప్పందం, సహకారం భారత్ నిశితంగా గమనిస్తోంది. అటు రష్యా కూడా, చైనాతో సహకారాన్ని ఆశించినా పూర్తి నిబద్ధత చూపలేదు.చైనా మాటలకు అంతుపొంతు ఉండదని రష్యాఆలోచన.ఎందుకంటే భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందం తుంగలోకి తొక్కింది. స్నేహమంటే భారత్‌తోనే కొనసాగిస్తామని, రష్యా, భారత్ స్నేహం తిరుగులేదని రష్యా అభిప్రాయంగాఉంది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో రష్యా, ఉక్రెయిన్‌ల యుద్ధం పర్యవసానంగా చైనా ఎటువంటి సహకారం అందిస్తుందోనని రష్యాకు కాసింత అనుమానంగా ఉంది. ఏదిఏమైనా రెండు దేశాలు ఓ కొత్త ఒరవడిని సృష్టించుకున్నాయని చెప్పకతప్పదు. ●

# పింఛన్లు, రేషన్ కార్డులుంటేనే ప్రజాసంక్షేమం

బి.బి.రామకృష్ణారావు

వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది అంటారు. అలాంటి వృద్ధులకు నిబంధనల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సామాజిక పింఛనులు, రేషన్‌కార్డులు రద్దు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం బాధాకర విషయం. నోటిదగ్గర కూడు లాగేసుకోవడం లాంటిదని లబ్ధిదారులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు పింఛను రూ. 2500 నుంచి రూ.2750 వరకు జనవరి నుంచి పెంచడం అభినందించతగ్గదే. పింఛనుదార్లు ఎక్కువగా పేదలు, కింది మధ్యతరగతి వృద్ధులే ఎక్కువగా ఉంటారు. వృద్ధులందరూ ఆత్మగౌరవంతో జీవించడానికి తమ పిల్లల మీద ఆధారపడకుండా అందరికీ పింఛన్లు ఇవ్వాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ,వార్డు సచివాలయాల అధికారులు జనవరి నుంచి పింఛను రాదని లబ్ధిదారులకు నోటీసులు అందచేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక మందులు లాంటివి ఎలాకొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 300 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నారనో, వెయ్యి చదరపు అడుగుల స్థలంలో ఇల్లు ఉన్నదనో, తమ పిల్లలకు నాలుగు చక్రాల మోటారు వాహనం ఉందనో లాంటి కారణాలతో వచ్చే నెల నుండి పింఛన్లు ఇవ్వమని సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. తమకు సంపాదనే లేనప్పుడు ఈ నిబంధనలు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ నిబందనలు హేతుబద్ధంగా, న్యాయంగా, ధర్మంగా లేవంటున్నారు. పేద, కింద మధ్యతరగతికి చెందిన వారికి సాధారణంగా సొంత ఇండ్లు ఉండవు. ఒకవేళ ఉంటే లబ్ధిదారుల పిల్లలు అంతా ఒకే ఇంట్లో ఉంటే కరెంటు బిల్లు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. అలాగే శిధిలావస్థలో ఉన్న పురాతన ఇళ్లు సామాన్యులకు ఉంటాయి. ఇల్లు పెద్దదే ఉండవచ్చు. కానీ వాటివల్ల అద్దెలు లాంటి ఆదాయాలు పెద్దగా రావు. పిల్లలు అంతా ఆ ఇంట్లోనే నివాసం ఉండవచ్చు. అలాంటప్పుడు వారు ఎలా అనర్హులు అవుతారనే ప్రశ్న ఉదయిస్తోంది. లబ్ధిదారుల పిల్లలకు నాలుగు చక్రాల మోటారు వాహనాలు ఉంటే పింఛను రద్దు చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. ఫీజులు ప్రభుత్వం చెల్లించడంతో సామాన్యులు పిల్లలు కూడా ఏవిధంగా డిగ్రీ పూర్తి చేస్తున్నారు. వారికి ప్రభుత్వాలు ఉద్యోగం ఇవ్వకపోయినా ఏదో



ఒక ప్రైవేట్ ఉద్యోగం వెతుక్కుంటున్నారు. లేనియెడల నాలుగు చక్రాల పాత మోటారు వాహనాన్ని అద్దెకు తిప్పి జీవనం సాగిస్తున్నారు. లక్షో, రెండు లక్షల రూపాయలతో పాత చిన్నకారో, పాతలారీయో, పాత గూడ్స్ వాహనమో కొని లబ్ధిదారులు రిజిస్టర్ చేయించుకుంటున్నారు. వారి పిల్లలకు పెళ్లయి, పిల్లలున్నా పింఛను లబ్ధిదారులు రేషన్ కార్డులోనే వారి పేరు ఉండటంతో పింఛనుకు, రేషన్ కార్డుకు అనర్హులని నోటీ సులు ఇస్తున్నారు. మా పిల్లలు పేరు మీద మోటారు వాహనాలు ఉంటే తమ పింఛనుతోపాటు రేషన్‌కార్డు రద్దు అవడమేమిటో లబ్ధిదారులకు అర్థంకావడం లేదు. ఏదో ఒక పనిచేస్తూ పెళ్లి అయిన తర్వాత రేషన్‌కార్డును పొంది, వృద్ధాప్యంలో రద్దు చేస్తే ఆత్మగౌరవంతో ఎలా బతకాలని అంటున్నారు. రేషన్‌కార్డు రద్దు చేస్తే ఆరోగ్యశ్రీకార్డు కూడా రద్దవుతుంది. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోవడం సాధ్యంకాదు. ఈ విధంగా హేతుబద్ధంగా లేని నిబంధనల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి పింఛన్లు రద్దయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒక్కో జిల్లాలో సుమారు 10వేల వరకు పింఛను రద్దయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కొన్ని పార్టీలు పింఛన్లు, రేషన్ కార్డులు రద్దుచేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నవరత్నాలకు చెందిన 95 శాతం హామీలు అమలు చేసిన నిబంధనలు పేరుతో కొంత మంది వృద్ధులు పింఛన్లు, రేషన్‌కార్డులు రద్దు చేస్తే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఇంతవరకూ ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. అలాంటి కీర్తి పొందిన ప్రభుత్వం వృద్ధుల పింఛన్లు రద్దు చేయడం న్యాయం కాదు. సుమారు 50 సంవత్సరాలు ఏదో ఒక పనిచేసి ఉత్పత్తిలో పాలుపంచుకుని దేశానికి సేవ చేసిన వారికి చివరి దశలో పింఛను, రేషన్‌కార్డు రద్దు చేయడం సంక్షేమ ప్రభుత్వం చేయవలసిన పనికాదు. ధనికులైన ప్రజాప్రతినిధుల పింఛన్లు రద్దు చేసి పేద, మధ్యతరగతి వృద్ధులకు పింఛన్లు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. పింఛను రద్దు చేస్తే పిల్లలు సరిగ్గా చూడక మనో వ్యధతో త్వరగా వృద్ధులు చనిపోయే అవకాశం ఉంది. పింఛను ఇవ్వడం వల్లనే కొంత వరకు పిల్లలు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూస్తున్నారు. అందరికి పింఛన్లు ఇచ్చి మానవాభివృద్ధి సూచికలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంటుందని ఆశిద్దాం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

5-1Pg5:Layout 1 1/5/23 12:32 AM Page 1



## డెహ్రాడూన్ నుంచి ముంబై ఆసుపత్రికి
# రిషబ్ తరలింపు



**డెహ్రాడూన్, జనవరి 4:** రోడ్డు ప్రమాదంలో గాయపడి డెహ్రాడూన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ప్రముఖ క్రికెటర్ రిషబ్‌ను ముంబైలోని ఓ ఆసుపత్రికి తరలించనున్నారు. గత శుక్రవారం పంత్ నడుపుతున్న కారు ఘోర రోడ్డు ప్రమాదానికి గురవడం తెలిసిందే. మోకాలులో లిగమెంట్ కట్ అయిపోవడంతో పాటు, నుదురు, వీపుపై గాయాలయ్యాయి. అప్పటి నుంచి అతడికి డెహ్రాడూన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు. మెరుగైన చికిత్స కోసం పంత్‌ను ముంబైలోని ఓ ఆసుపత్రికి తరలించాలని బిసిసిఐ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా బిసిసిఐ ప్యానెల్ వైద్యులు రిషబ్ పంత్ వైద్య రిపోర్ట్‌లను పరిశీలించి, అతడి తాజా పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. దీని ఆధారంగా అవసరమైతే మెరుగైన చికిత్స కోసం అతడ్ని విదేశానికి తరలించే ఆలోచన చేస్తున్నట్లు, ముఖ్యంగా లండన్‌కు తరలించొచ్చని సమాచారం. మరోవైపు చికిత్సతో పంత్ క్రమంగా కోలుకుంటున్నా డన్నది తాజా సమాచారం. మళ్లీ పంత్ బ్యాట్ పట్టాలంటే మోకాలు లిగమెంట్ సమస్య పూర్తిగా నయం కావాలి. ఈ విషయంలోనే అతడికి మెరుగైన వైద్యం అందించాలన్నది బిసిసిఐ యోచనగా తెలుస్తోంది. చికిత్సతో పంత్ కోలుకోవడాన్ని బిసిసిఐ పర్యవేక్షించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పంత్ త్వరగా కోలుకోవాలని తోటి క్రికెటర్లు, అభిమానులు కూడా కోరుకుంటున్నారు.

# గ్రీన్ హైడ్రోజెన్ మిషన్‌కు రూ.19,744కోట్లు
## కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,జనవరి 4:** కేంద్ర కేబినెట్ జాతీయ హరిత హైడ్రోజెన్ మిషన్‌కు 19,744 కోట్లరూపాయలు కేటాయించింది. స్వచ్ఛ ఇంధన ఉత్పత్తిరంగంలో ప్రపంచ హబ్‌గా భారత్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ మొత్తం కేటాయించినట్లు ప్రభుత్వంప్రకటించింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలకేబినెట్ ఈమేరకు ఆమోదించినట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ప్రాథమికంగా ఈ మిషన్‌కు 19,744 కోట్లు కేటాయించామని, సైట్ పథకంకోసం ఇందులోనే 1466 కోట్లు కూడా ఉన్నట్లు తెలిపారు. పైలట్‌ప్రాజెక్టులకు ఈమొత్తం వినియోగిస్తారు. పరిశోధన అభివృద్ధిరంగాలకు 400 కోట్లు, మిషన్ ఇతర విభాగాలకు రూ.388 కోట్లు కేటాయించారు. పునరుత్పత్తి విద్యుత్ మంత్రిత్వశాఖ ఈస్కీం అమలుకోసం మార్గదర్శకాలురూపొందిస్తుంది. హరిత హైడ్రోజన్ ఉత్పత్తిసామర్థ్యం కనీసం ఐదు ఎంఎంటి అంటే పదిలక్షల మెట్రిక్‌టన్నులు సాలీనా ఉత్పత్తి చేసేటట్లు ఉండాలి. 2030నాటికి భారత్‌లో పునరుత్పత్తి ఇందన సామర్థ్యం 125 గిగావాట్లకు చేర్చేటట్లుగా ఈ ఉత్పత్తిరంగం సామర్థ్యం పెరగాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆరుక్షల మందికి ఉద్యోగాలతోపాటు ఎనిమిదిలక్షలకోట్ల పెట్టుబడులు కూడా అందుతాయని కేబినెట్ అంచనావేసింది. ఇప్పటివరకూ దిగుమతిచేసుకుందున్న శిలాజ ఇంధనాలకు లక్షకోట్లవరకూ వ్యయం అవుతోంది. ఈపథకం వల్ల 2030నాటికి హరితవాయు ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నులవరకూ తగినంచేందుకు వీలవుతుందని కూడా కేబినెట్‌లో చర్చించారు. అంతేకాకుండా ఈ మిషన్‌వల్ల ఎగుమతి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. గ్రీన్ హైడ్రోజెన్‌తోపాటు సహ ఉత్పన్నాలు, పారిశ్రామిక, మొబిలిటీ, ఇంధనరంగాల్లో కర్బన ఉద్గారాలను కూడా తగ్గిస్తుంది. ఇక ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. దేశీయంగా ఉత్పత్తిరంగ సామర్థ్యాలను పెంపొందిస్తుంది. మరింతగా ఉపాధి అవకాశాలను కల్పిస్తుంది. అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంతో పాటు ఈ రంగంలో మరింత పెట్టుబడులను పెంచుతుందని అంచనావేసారు. డిమాండ్ సృష్టితో పాటు, ఉత్పత్తి, వినియోగం, గ్రీన్ హైడ్రోజెన్ ఎగుమతులకు కూడా తోడ్పడుతుంది. అన్ని సంబంధిత మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వశాఖలు, ఏజెన్సీలు, సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపరిధిలో సమన్వయంతోకూడిన కార్యాచరణ అమలుచేయాలని మిషన్ లక్ష్యాలను చేరుకోవాలని కేబినెట్ సూచించింది.

ఈ మొత్తం వ్యవస్థకు కేంద్ర పునరుత్పత్తి ఇంధన వనరులశాఖ పర్యవేక్షణచేస్తుందనినిర్ణయించారు.

అంతేకాకుండాప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాన్ని కూడాపెంపొందించేందుకునిర్ణయించారు. వ్యూహాత్మక హైడ్రోజెన్ ఇన్నొవేషన్ భాగస్వామ్యం(షిప్) పథకం కూడా ఈ మిషన్‌లో ఒక అంతర్భాగం. ఆర్‌అండ్‌డి ప్రాజెక్టులు లక్ష్యసాధన దిశగా, నిర్ణీత వ్యవధిలో పూర్తయ్యేటట్లు మంత్రిత్వశాఖ చూస్తుంది. అంతర్జాతీయంగా అమలవుతున్న టెక్నాలజీలను అనుసంధానం చేసి సమన్వయంతోకూడిన వృత్తినైపుణ్య విధానం ఈ మిషన్‌లో అంతర్భాగంగా ఉంటుంది.

# 67 కోట్లను దాటేసిన మహమ్మారి మరణాలు
## ప్రపంచంలో 66.62 కోట్ల కరోనా కేసులు

**జెనీవా, జనవరి 4:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ ఉధృతమవుతూనే ఉంది. చిన్న చిన్నదేశాల్లో వైరస్ మరోసారి ప్రజలను భయకంపితులను చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 66.62 కోట్లమందికికరోనాసోకి 67.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,196 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.32 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.83 లక్షలమంది చనిపోయారు. మరో 7527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.34 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.16 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9648 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.64 కోట్లకపైగా నమోదుకాగా మరో 36.40 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 20.79 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 13,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.23 కోట్లమందిఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తూనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 20.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 13,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.23 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.70 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.45కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,366 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లమందికిపైగా రికవరీకాగా మరో 4,44,196 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 23,474 మందిచనిపోయారు. రికవరీలు 1.33కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2,59,693 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నట్లు తేలింది.

# పశువుల అక్రమ రవాణా కేసులో
## టిఎంసినేత అనుబ్రతా మండల్‌కు బెయిల్ నిరాకరణ



**కోల్‌కత్తా,జనవరి 4:** పశువులఅక్రమరవాణా కేసులో టిఎంసి నేత అనుబ్రతా మండల్ బెయిల్‌పిటిషన్‌ను కోల్‌కత్తా హైకోర్టు తిరస్కరించింది. మండల్ తరపున సీనియర్ న్యాయవాది కేంద్ర మాజీ మంత్రి కపిల్‌సిబాల్ వాదనలు వినిపించారు. తృణమూల్ కాంగ్రెస్‌నేతగానుబీర్‌భమ్ జిల్లా అద్యక్షుడుగా ఉన్న మండల్ 145 రోజులుగా కస్టడీలోనే ఉన్నట్లు ఆయన కోర్టుకు నివేదించారు. అయితే ఈకేసులో ప్రధాన నిందితుడు బిఎస్‌ఎఫ్ అధికారి సతీష్‌కుమార్‌కు కేవలం 33 రోజుల్లోనే బెయిల్‌మంజూరుచేసారని ఆయన తెలిపారు. పశువుల అక్రమరవాణాకేసుకు సంబంధించి కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ మండల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే సిబిఐ ఈ వాదనను వ్యతిరేకించింది. విచారణకు ఆటంకం కలిగిస్తారని, పశువుల అక్రమరవాణాకేసులో సాక్షులను ఒత్తిడిచేసే ప్రమాదం ఉందని వాదించింది. జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, ఎకె గుప్తాలతోకూడిన డివిజన్ బెంచ్ బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది. ఈ తరుణంలో కోర్టు నిందితుడి అభ్యర్థనను పరిగణనలోనికి తీసుకోలేదని స్పష్టంచేసింది. సిబిఐ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బీర్‌భుమ్‌జిల్లానుంచి బంగ్లాదేశ్‌కు పశువుల అక్రమరవాణాను సజావుగా సాగేందుకు పావులు కదిపారని వాదించింది. అయితే మండల్ తరపు న్యాయవాది ఇందుకు సంబంధించి సిబిఐ ఎలాంటి ఆధారాలను సాధించలేకపోయిందన్నారు.

# మద్యం మత్తులో మహిళపై మూత్రవిసర్జన

**న్యూయార్క్, జనవరి 4:** పీకల దాకా మద్యం సేవించిన వ్యక్తి ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ఓ అసహ్యకరమైన పని చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడగా, ఎయిర్ ఇండియా కూడా ఇది నిజమేనని అంగీకరించింది. నవంబరు 26న జరిగిన ఈ ఘటన వివరాలను పరిశీలిస్తే, న్యూయార్క్ నుంచి న్యూఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఎఐ102, బిజినెస్ క్లాస్‌లో ఓ సీనియర్ సిటిజన్ మహిళ ప్రయాణిస్తోంది. విమానంలో లైట్స్‌ను ఆఫ్ చేసిన తర్వాత, అదే తరగతిలో ప్రయాణిస్తున్న ఓ తాగుబోతు వ్యక్తి లేచి సదరు మహిళ సీటు వద్దకు వచ్చి మూత్ర విసర్జన చేశాడు. ఆ తర్వాత కూడా అతడు అక్కడే నిలుచుని ఉండడంతో, తోటి ప్యాసింజర్ ఒకరు అక్కడి నుంచి వెళ్లాలని కోరాడు. ఈ చెత్త పని గురించి సదరు బాధిత మహిళ నేరుగా టాటా గ్రూప్ చైర్ పర్సన్ చంద్రశేఖరన్ దృష్టికి తీసుకెళ్లారు. జరిగిన ఘటన పట్ల క్యాబిన్ క్రూ సిబ్బందిలో ఏ మాత్రం చలనం లేదని, ఓ జత పైజామా ఇచ్చి మార్చుకోవాలని సూచించారే కానీ, సదరు ప్యాసింజర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి పోలీసు, నియంత్రణ సంస్థకు తెలియచేశామని, సదరు బాధిత మహిళతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. విచారణ అనంతరం నిందితుడిపై తగిన చర్య తీసుకుంటామని ప్రకటించింది. సదరు ప్రయాణికుడిని నో ఫ్లై జాబితాలో చేర్చేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

# మధ్యప్రదేశ్ బిజెపి బహిష్కృత నేత హోటల్ కూల్చివేత!

**భోపాల్, జనవరి4:** నేరారోపణలు ఎదుర్కొంటున్న బహిష్కృత బిజెపి నేతకు చెందిన అక్రమ కట్టడాన్ని మధ్యప్రదేశ్ సర్కార్ కూల్చివేసింది. అనుమతుల్లేకుండా, రోడ్డును ఆక్రమించి కట్టిన హోటల్‌ను నేలమట్టం చేసింది. మధ్యప్రదేశ్‌లో అధికారులు డైనమేట్స్ పెట్టి హోటల్‌ను కూల్చి వేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి బహిష్కృత నేత మిశ్రి చాంద్ గుప్తా తన ప్రత్యర్థి జగదీశ్ యాదవ్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కిందటి యేడాది డిసెంబర్ నెల 22వ తారీఖున తన కారుతో యాదవ్‌ను తొక్కించి చంపారని ప్రచారం జరుగుతోంది. అప్పటి నుంచి గుప్తా పరారీలో ఉన్నారు. గుప్తాపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే గుప్తాను ఇంతవరకు పట్టుకోకపోవడంపై స్థానికంగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇండోర్‌లోని చాంద్ గుప్తాకు చెందిన హోటల్ జైరామ్ ప్యాలెస్‌ను అధికారులు కూల్చేశారు. గుప్తా ఈ హోటల్‌ను రోడ్డును ఆక్రమించి కట్టారని ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 60 డిటోనేటర్లు అమర్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని జైరామ్ ప్యాలెస్‌ను కూల్చిశారు.

# 18 యేళ్ల వరకు లెక్కలు చదవాల్సిందే!
## బ్రిటన్లకు తప్పనిసరి చేయనున్న సునాక్



**లండన్, జనవరి4:** ద్రవ్యోల్బణం, వైద్య సేవల్లో సంక్షోభం, జీతాలు పెంచాలని సిబ్బంది సమ్మెకు దిగడం వంటి పలు సమస్యలు బ్రిటన్ అధికార కన్జర్వేటివ్ పార్టీని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో కొత్త సంవత్సరంలో ఆ దేశ ప్రధాని రిషిసునాక్ మొదటి ప్రసంగం చేయనున్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపడానికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇది నా అనుభవపూర్వకంగా గ్రహించాను. జీవితంలో నేను పొందిన ప్రతి అవకాశం విద్య వల్లనే లభించింది. అందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి చిన్నారికి అత్యుతన్న ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను. సరైన ప్రణాళికతో దీనిని అందించాలనుకకుంటున్నాను. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యావ్యవస్థలతో మనం పోటీ పడలేకపోవడానికి నాకు కారణం కనిపించడం లేదు. ప్రస్తుతం 16 నుంచి 19 యేళ్ల మధ్య వయసులో ఉన్న సగం మంది యువత గణితాన్ని పాఠ్యాంశంగా ఎంచుకోవడం లేదు. మన పిల్లలకు ఇంతకుముందుతో పోలిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలకు అనలిటికల్ నైపుణ్యాల అవసరం తప్పనిసరి. ఆ నైపుణ్యాలు లేకుండా వారిని బయటకు పంపించడం వారిని నిరాశ పరచడమే అవుతుంది అని మెరుగైన బ్రిటన్‌ను తీర్చిదిద్దడంపై సునాక్ దృష్టి పెట్టారని తెలుస్తోంది. 18 యేళ్ల వయసులో ఉన్న విద్యార్థులు గణితాన్ని ఎంచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే దేశం పట్ల గర్వంగా ఉండాలని, ద్రవ్యోల్బణం, ఇంధన బిల్స్, వైద్య సేవల సంక్షోభం గురించి ఆందోళన చెందవద్దని చెప్పారు. అక్రమ వలసల సమస్యకు పరిష్కారం ఉపకరిస్తుందన్నారు. గత కొద్దికాలంగా కన్జర్వేటివ్ పార్టీ అనేక వివాదాలతో సతమతమవుతోంది. నెలల వ్యవధిలో ముగ్గురు ప్రధానులు మారడంతో ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత మొదలైంది. దేశంలో ప్రస్తుత ఆర్థిక, ఇంధన సమస్యలు కూడా దీనికి తోడయ్యాయి.

# ఢిల్లీలో మరో యువతికి కత్తిపోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 4:** ఢిల్లీలోమరో విషాదఘటన చోటుచేసుకుంది. 21 ఏళ్ల యువతిని ఆమె స్నేహితుడే కత్తితోపొడిచాడు. ఒకటిరెండుసార్లుకాదు సుమారు ఐదారుసార్లు కత్తితోపొడిచినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదర్శనగర్‌లో జరిగిన ఈసంఘటన వివరాల్లోకి వెళితే తనతో స్నేహాన్ని కట్‌చేసిందన్న కోపంతో ఆతడు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు సుఖ్వందర్‌ను అరెస్టుచేసారు. ఆతడిపై ఐపిసి 307 కింద కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. వారిద్దరూ చాలాకాలంగా స్నేహితులని, ఇటీవలే వారిద్దరిమధ్య మాటలు లేవని, దీనితో ఆతడు ఆగ్రహానికి లోనయ్యాడని కత్తితో దాడిచేసిన సుఖ్వందర్ అక్కడినుంచి పారిపోయాడన్నారు. అంబాలాకు పరారైన ఆతడినిపోలీసులు పట్టుకున్నారని, కత్తిపోట్లతోప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని బాబు జగజ్జీవన్‌రామ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 175
## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశ వ్యాప్తంగా 175కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,131 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,854 మంది కోలుకోగా 2570 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,709కి చేరగా, 79,88,156 మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,609కి చేరింది. అందులో 67,55,632మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,110 చేరింది.అందులో 40,31,494మంది కోలుకున్నారు.

# అంధకారంలోకి దాయాది పాక్
## విద్యుత్ ఆదా కోసం మాల్స్ మూసివేత



**ఇస్లామాబాద్, జనవరి 4:** కొత్త సంవత్సరం పాకిస్థాన్‌కి కన్నీటిని తెచ్చింది. ఇప్పటికే పాక్ ఆర్థికం శ్రీలంక బాటలో నడుస్తోంది. ఏ క్షణంలోనైనా అప్పుల ఊబిలో కూరుకున్న దాయాది అంధకారంలోకి జారుకుంటుందని ఇప్పటికే ఆర్థిక వేత్తలు పలు మార్లు హెచ్చరించారు. ఆర్థిక రంగం కుదేలవడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం వీలు కుదిరిన చోటల్లా పొదుపు మంత్రం పాటిస్తోంది. విదేశాల్లో నిరుపయోగంగా ఉంటున్న ఆస్తులను గుర్తించి అమ్మకానికి పెడుతోంది. దేశంలోనూ పొదుపు చర్యలు పాటించడంలో కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా విద్యుత్ ఖర్చును తగ్గించుకోవడానికి వినూత్న నిర్ణయం తీసుకుంది. షాపింగ్ మాల్స్, మ్యారేజీ హాళ్ల రాత్రిపూట తెరిచి ఉంచడంపై ఆంక్షలు విధించింది. రాత్రి 8:30 గంటలకల్లా షాపింగ్ మాల్స్, రాత్రి పది దాటేలోగా మ్యారేజీ హాళ్ల మూసేయాలని ఆదేశాలు జారీచేసింది. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ ప్లాన్‌లో భాగంగా పాకిస్థాన్ కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఆయిల్‌పైనా ఆంక్షలు విధించాలని నిర్ణయించింది. మార్కెట్లు, మ్యారేజీ హాళ్లు, షాపింగ్ మాల్స్‌ను రాత్రిపూట తొందరగా మూసేయడం వల్ల దాదాపు 6 వేల కోట్లు పొదుపు చేయొచ్చని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి క్వాజా ఆసిఫ్ పేర్కొన్నారు. పాత తరం విద్యుత్ బల్బుల ఉత్పత్తిని ఫిబ్రవరి 1 నుంచి, కొన్ని రకాల ఫ్యాన్ల ఉత్పత్తిని జులై నుంచి ఆపేయనున్నట్లు మంత్రి చెప్పారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ.2.2 వేల కోట్ల భారం తగ్గుతుందని మంత్రి వివరించారు. వంట గ్యాస్ వాడకాన్ని తగ్గించేందుకు కోనికల్ గీజర్ల వాడకాన్ని తప్పనిసరి చేయనున్నట్లు తెలిపారు. దీంతో మరో 9.2 వేల కోట్ల రూపాయలు ఆదా చేయాలని, వీధి లైట్లను ఆల్టర్నేటివ్‌గా ఉపయోగించడం ద్వారా రూ.4వేల కోట్లు పొదుపు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి క్వాజా ఆసిఫ్ వివరించారు. అయితే పాక్ వద్ద తగినంత ఇంధనం, బొగ్గు లేకపోవడంతో దాని పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిని చూస్తుంటే అచ్చం శ్రీలంక పతనం సమయంలో జరిగిన విషయాలు గుర్తుకువస్తున్నాయి. నిల్వలు అడుగంటడం వల్ల అక్కడ విద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా ప్రభావితం అవుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో కరెంటు కొరత పెరగడంతో పాక్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కరెంటు కష్టాలు తీవ్రరూపం దాల్చడంతో దాయాది ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇది కేవలం పాక్ ప్రజలను మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాక్ దివాళా తీయడం కాయం అన్నట్లు వార్తలు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. దిగజారుతున్న తన ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు, తన విదేశీ మారక నిల్వలను కాపాడుకునేందుకు పాక్ రంగంలోకి దిగింది. డిసెంబర్ మాసనంలోని లెక్కల ప్రకారం పాక్ వద్దకేవలం నెల రోజులకు సరిపడా దిగుమతుల చెల్లింపుకు సరిపోయే విదేశీ మారకం మాత్రమే ఉంది. అందుకే కొన్ని నెలల నుంచి పొదుపు దారిలో దిగిన పాక్.. ఇండియా, చైనా నుంచి టీ దిగుమతిని తగ్గించింది. దీనికి బదులు లస్సీ వంటి ఇతర దేశీయ పానీయాలను త్రాగాలని ప్రజలను కోరింది. దాదాపు అలాంటి ప్రకటనే ఇప్పుడు వెలువడింది. అదేవిధంగా పాకిస్థాన్ అన్ని ప్రభుత్వ సంస్థలు, విభాగాలు తక్షణమే విద్యుత్ వినియోగాన్ని 30శాతం తగ్గించాలని పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ కూడా ఆదేశించారు.

పైగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం 24.5శాతానికి పెరిగిన తర్వాత తాజాగా ప్రజలపై విద్యుత్ పిడుగు పడడంతో ఆందోళనలో ఉన్నారు. ఇది పెరిగిన మాంద్యానికి సంకేతం అని కూడా మరికొందరు భావిస్తున్నారు.

# 6465 విద్యుత్ బస్సుల కొనుగోలుకు టెండర్
## కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,జనవరి 4:** దేశంలోని ఆరురాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో నడిపేందుకుగాను కేంద్ర ప్రభుత్వం పరిధిలోని కన్వర్జన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ 6465 విద్యుత్ బస్సుల కొనుగోలుకు ఆర్డరు ఇచ్చింది. ఈ టెండరు విలువ 30,800 కోట్లుగా ఉంది. ఏకీకృత టెండర్‌ద్వారా విద్యుత్ బస్సులు ఢిల్లీ, తెలంగాణ, హర్యానా, గుజరాత్‌లోని సూరత్, కేరల, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ బస్సులను నడపాలని నిర్ణయించారు. సిఇఎస్‌ఎల్ కేంద్రప్రభుత్వ పరిధిలోని ఇంధన సంరక్షణ సేవలసంస్థకు అనుబంధ సంస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. జాతీయ విద్యుత్ బస్సుల పథకం కింద మొట్టమొదటి టెండర్ ఇదే అవుతుంది. 12 మీటర్ల బస్సు ఇంట్రాసిటీకి, 12 మీటర్ల బస్సు ఇంటర్‌సిటీ, తొమ్మిది, ఏడు మీటర్ల బస్సులను కూడా వివిధ కేటగిరీల్లో నడిపించారు. దేశవ్యాప్తంగా జాతీయ విద్యుత్ బస్సులపథకం కింద 50 వేల బస్సులను నడపాలని కేంద్రం నిర్ణయించింది. రవాణాశాఖలో డీజిల్‌బస్సుల స్థానంలో వీటిని నడుపుతారు. రాష్ట్రరవాణా శాఖలు కూడా వీటిలో భాగస్వాములుగా ఉంటాయి. అలాగే రాష్ట్రాల డిస్కమ్‌లు కూడా ఈ విద్యుత్‌బస్సులకోసం ఛార్జింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయాలని కేంద్రం సూచించింది. దేశంలో డీజిల్ వ్యయాన్ని తగ్గించేందుకు విద్యుత్ బస్సులను అమలుకు తీసుకురావాలని నీతి ఆయోగ్ సిఫారసులుచేసింది జాతీయ పథకం కింద 50 వేల బస్సులను కొనుగోలు చేయాలని సిఇఎస్‌ఎల్‌కు అప్పగించింది. ఏకీకృత టెండర్‌ను 5450 బస్సుల కొనుగోలుకు జారీచేసింది. ఫేమ్2 సబ్సిడీ పథకం అమలుతో పాటు డీజిల్, సిఎన్‌జితోపోలిస్తే ఇంధనం 27శాతం, 25శాతం తక్కువగా ఉంటుందని అంచనా వేసారు. అలాగే ఎలాంటి సబ్సిడీలు లేకపోయినా ఇబస్సుల్లో ఇందన ఆదాకారణంగా వీటిని ప్రనయోగాత్మకంగా పైలట్‌ప్రాజెక్టుకింద అమలు చేయాలని నిర్ణయించారు. ప్రక్రియను 2021జులైలోనే ప్రారంభించారు.

# ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధక్షేత్రం
## సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్ నియామకం



సియాచిన్, జనవరి4: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా పేరొందిన సియాచిన్‌లో భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని హిమాలయ పర్వత సానువుల్లో మొదటిసారి భద్రతా విధుల నిర్వహణకు తొలిసారిగా ఓ మహిళా ఆఫీసర్ నియమితులయ్యారు. సైన్యంలోని ఫైర్ అండ్ ఫ్యురీ కార్ప్స్ విభాగానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్ రక్షణ బాధ్యతలు చేపట్టారు. దీనికంటే ముందు కొన్ని నెలల పాటు సియాచిన్ బ్యాటిల్ స్కూల్లో ఆమె శిక్షణ పొందారు. ఇక్కడ అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో, అధిక మంచు, మైనస్‌డిగ్రీల ఉష్ణోగ్రత నడుమ విధులు నిర్వహించడం అంత సులభం కాదు. ఈ ప్రాంతం సముద్ర మట్టానికి 15632 అడుగుల ఎత్తులో ఉంటుంది. కఠోర శిక్షణ అనంతరం కుమార్ పోస్ట్ వద్ద శివ చౌహాన్‌ను నియమించినట్లు ఫైర్ అండ్ ఫురీ కార్ప్స్ ప్రకటించింది. కెప్టెన్ శివ చౌహాన్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి. 11 ఏళ్ల వయసులో తండ్రి మరనించగా, తల్లి కుటుంబ బాధ్యతలు చేపట్టి, శివను చదివించింది. భారత సాయుధ దళాల్లో చేరి దేశానికి సేవలు అందించాలన్న అభిలాషతో ఆమె సైన్యంలో ప్రవేశం పొందారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీలో శిక్షణ పొందారు. అసాధారణ ప్రతిభా సామర్థ్యాలు ప్రదర్శించడంతో సియాచిన్‌లో బ్యాటిల్ స్కూల్ శిక్షణకు ఎంపికయ్యారు. దీన్ని సైతం విజయవంతంగా పూర్తి చేసుకుని సియాచిన్‌లోని ఓ పోస్ట్ వద్ద తాజాగా నియమితులయ్యారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జివో నెం.1ను ఉపసంహరించుకోవాలి

అడ్డతీగల, జనవరి4, ప్రభాతవార్త

ప్రజా సమస్యలపై మాట్లాడే గొంతులను అణగదొక్కేందుకే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెం.1 జారీ చేసిందని అఖిల భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఉపాధ్యక్షుడు ఐవి రమణ విమర్శించారు. బుధవారం అడ్డతీగల మండల కేంద్రంలో గల స్థానిక ఆదివాసి భవనంలో ఆదివాసి ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ఇచ్చిన జీవో నెం.1 ప్రతులను ఎక్కడికక్కడ దగ్ధం చేయాలని పిలుపునిచ్చారు. రహదారులపైన సమావేశాలు, ర్యాలీలు, రోడ్ షోలు, ధర్నాలు ప్రదర్శనలు నిర్వహించకూడదనేలా వైసీపీ సర్కార్ ఆంక్షలు విధించడం రాజ్యాంగ వ్యతిరేకమని ఈ చీకటి జీవోను వెంటనే ఉపసంహరించుకోవాలని అన్నారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నూతన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన చీకటి జీవోను రద్దు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందించారు. రంపచోడవరం డివిజన్ కార్య వర్గ సభ్యుడు ఎం.లింగారెడ్డి, ఎం.సుబ్బన్న దొర, బి.సత్యనారాయణ రెడ్డి, అంజిరెడ్డి అబ్బులు దొర సిహెచ్ చంద్రమ్మ పాల్గొన్నారు.

## నేటి నుంచి అల్లూరి సీతారామరాజు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

అడ్డతీగల, జనవరి 4, ప్రభాతవార్త

రంపచోడవరం నియోజవర్గం అడ్డతీగల మండల కేంద్రంలో గత 30 సంవత్సరాలుగా సంక్రాంతి సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే అల్లూరి సీతారామరాజు మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ స్థానిక అనంత చక్రరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గురువారం ప్రారంభం అవుతుందని అల్లూరి యూత్ సభ్యులు తెలియజేశారు. 5వ తేదీన ప్రారంభమై 26వ తేదీ వరకు జరుగుతుందని, రంపచోడవరం నియోజవర్గ స్థాయిలో నిర్వహించే ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 64 టీములు పాల్గొంటున్నాయని అల్లూరి యూత్ సభ్యులు తెలిపారు.

## ఘనంగా త్యాగరాజు ఉత్సవాలు



చోడవరం, జనవరి 4 ప్రభాతవార్త

త్యాగరాజ ఉత్సవాలను ప్రభుత్వ విప్ వైఎస్సార్సీపి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు చోడవరం ఎమ్మెల్యే కారణం ధర్మశ్రీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. చోడవరంలో హార్డింగ్ రెస్టారెంట్ హౌస్ నందు నాలుగు, ఐదు, ఆరు తేదీలలో త్యాగరాజు ఉత్సవాలను త్యాగరాజ సంగీత పాఠశాల ప్రిన్సిపల్ రాయవరపు నానాజీ, ఉపాధ్యక్షులు పుల్లేటి సతీష్, టీవీ రమణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ధర్మశ్రీ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ఆనందకరమని తెలియజేశారు. త్యాగరాజు చిత్రపటాన్ని మంగళ వాయిద్యాలతో చోడవరం పురవీధులలో ఊరేగింపు నిర్వహించారు. ఎండోమెంట్ ఈవో సత్యనారాయణ, ఎంపీపీ గాడి కాసులమ్మ, వైస్ ఎంపీపీ బైనాకుమారి ఈశ్వరరావు, ఓరుగంటి నెహ్రూ బాబు, బన్నవోలు సర్పంచ్ మూడెడ్ల శంకర్రావు, బండి నూకాలమ్మ శ్రీనివాస్, బిజెపి శర్మ, గొర్ల శ్రీనివాస్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. 600 మంది కళాకారులు పాల్గొన్నారు. కోనసీమ జిల్లా ఏడిద గ్రామం నుంచి వచ్చిన నాదస్వరం బృందం ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి.

## నూతన సచివాలయ భవనం ప్రారంభం



చోడవరం, జనవరి 4 ప్రభాతవార్త

చోడవరం మండలం చోడవరం పంచాయితీ ఫకీర్ సాహెబ్ పేటలో నూతన సచివాలయ భవనాన్ని అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు ప్రభుత్వ విప్ చోడవరం ఎమ్మెల్యే కారణం ధర్మశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సేవలు ప్రజలకు పూర్తిగా అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సచివాల వ్యవస్థను తీసుకువచ్చారని గుర్తు చేశారు. సచి వాలయాల ద్వారా ప్రజలకు మరిన్ని సేవలు చేయవచ్చునని అలాగే ప్రజలకు ఏ అవసరమున్న సచివాలయ అధికారులకు గానీ లేక నన్ను స్వయంగా కలవవచ్చునని పనులు సత్వరమే పూర్తి చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు సచివాలయ సిబ్బంది అధికారులు ధర్మశ్రీ ని ఘనంగా సత్కరించారు. ఎంపీపీ గాడి కాసులమ్మను సత్కరించారు. ఎంపీడీవో శ్యాంసుం దర్, డిఇ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, వైస్ ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్తాడలో నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ



దేవీపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

రంపచోడవరం నియోజవర్గం గంగవరం మండలంలో కొత్తాడ గ్రామంలో గంగవరం మండలం దేవిపట్నం మండలానికి నూతనంగా మంజూరైన పెన్షన్లు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పాల్గొన్నారు. నూతనంగా మంజూరైన పెన్షన్‌లు పంపిణీ చేశారు. సచివాలయ కన్వీనర్లు గ్రామ వాలంటీర్లు విస్తృత సమావేశానికి హాజరయ్యారు. ముఖ్యఅతిథిగా నియోజకవర్గ పరిశీలకులు క్రరీ పాపారాయుడు హాజరయ్యారు. ఎమ్మెల్యే ధనలక్ష్మి మాట్లాడుతూ గడపగడపకు సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా జగనన్న పాలన కొనసాగుతుందని దానికి అనుగుణంగా సచివాలయం కన్వీనర్లు నియామకం చేపట్టడం జరిగిందని అన్నారు. నూతనంగా నియమించబడిన సచివాలయ కన్వీనర్లు జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేయాలని వారికి సూచించారు. దేవీపట్నం మండలం జడ్పిటిసి శిరసం సత్యవేణి, ఎంపిపి కుంజం మురళి, పెద్దబ్బు, గంగవరం మండలం జడ్పిటిసి ఎంపిపి, మండల కన్వీనర్లు, సొసైటీ ప్రెసిడెంట్, సర్పంచులు, వార్డు మెంబర్లు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. యువగళం ప్రభంజనంలో వైసిపి ప్రభుత్వం కొట్టుకుపోతుంది

## కోడిపందాలు ఆడితే బైండోవర్ కేసులు

జి.మాడుగుల, జనవరి 4 ప్రభాతవార్త

జి.మాడుగుల స్టేషన్ పరిధిలో గల గతంలో సంక్రాంతి పండుగ సమయంలో గత సంవత్సరంలో కోడిపందాలు పేకాట చిత్తుల ఆట ఆడిన వారిపై బైండోవర్ కేసులు పెట్టడం జరిగిందని వాల్లని జి.మాడుగుల ఎస్సై, సిఐ దగ్గర పెట్టి ఈ సంవత్సరం సంక్రాంతి పండుగ సమయంలో ఇటువంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకూడదని చెప్పడం జరిగిందని ఈ సంవత్సరం పేకాట చిత్తులాట కోడి పందాలు ఆడకూడదని ఆడినట్టయితే తక్షణం కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందని ఎవ్వరికైనా సిఐకి ఎమ్మార్వో కేసులు పెట్టమని చెప్పడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ విద్యలో సాంకేతిక విప్లవం

### విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి



జి.మాడుగుల, జనవరి 4 ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యలో సాంకేతిక విప్లవం మొదలైందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల్లోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు, టీచర్లకు భాగ్యలక్ష్మి బుధవారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్కారు బడుల్లో సమూల మార్పులను తీసుకొచ్చిందని చెప్పారు. విద్యార్థులకు ఆరున్నర ప్రపంచంతో పోటీపడే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించాలని ప్రభుత్వ సంకల్పించిందని సాంకేతిక విద్యాభివృద్ధి కోసం బైజూస్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుని 24 గంటలు ఉపాధ్యాయులకు విద్యార్థులకు అనుసంధానం చేసే వ్యవస్థను తీసుకువచ్చిందని అన్నారు.

## జర్రెల బాలుర పాఠశాలలో ట్యాబ్‌ల పంపిణి



గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో జర్రెల బాలుర పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మ కంగా ప్రవేశపెట్టిన ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమ్మరి సింహాచలం తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విద్యా విధానం మెరుగుపరచాలని సంకల్పంతో ట్యాబ్‌లు పంపిణీ హర్షించదగ్గ విషయమని అన్నారు. సాంకేతికంగా ఆన్లైన్ తరగతులు అభ్యసించడానికి ట్యాబ్‌లు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఉపాధ్యాయులు పద్మనాభం, కృష్ణారావు, ప్రసాద్, శేఖర్, విజయ్ కుమార్, చిన్నబ్బాయి, తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డికొండ రహదారి పనులను ప్రారంభించిన ఎంపిపి బోయిన కుమారి



గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలం దామనపల్లి పంచాయితీ దొడ్డికొండ-2 గ్రామంలో రహదారి పనులను గూడెంకొత్తవీధి ఎంపిపి బోయిన కుమారి, దామనపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ వైసిపి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించడం జరిగింది. రహదారి కల సాకారం కావడంతో దొడ్డికొండ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ రహదారి నిర్మాణం కొరకు అనేక పత్రికల్లో ప్రచురించడంతో పత్రిక కథనాలకు, పాడేరులో స్పందనలో స్థానిక సర్పంచ్ కుందేలు రామ కృష్ణ పాత్రికేయుడు చంటిబాబు అనేక మార్లు ఫిర్యాదులు చేయటంతో కలెక్టర్ ఆదేశాల మేరకు రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందని గ్రామ రహదారి మంజూరుకు సహకరించిన ప్రజా ప్రతినిధులకు పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జ్యోతి బాబు రహదారి పనులను పరిశీలించారు.

## వైసిపి ప్రజావ్యతిరేక విధానాలవల్ల టిడిపిలో భారీ చేరికలు

### వైసిపికి చెందిన 200 కుటుంబాలు1000 మంది టిడిపిలో చేరిక -వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి



జి.మాడుగుల, జనవరి 4 ప్రభాతవార్త

వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలు నచ్చక అనేకమంది వైసిపి పార్టీకి చెందిన కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నారని మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి అన్నారు. బుధవారం కుబిడిసింగి పంచాయితీ చింతలగుంది, పెద్దలోచలి పంచాయితీ చిన్న సంఘం పిన్నలోచలిలో మండల అధ్యక్షులు వంతల కొండలరావు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. పెద్దలోచలి పంచాయితీ చిన్న సంఘం, బోర్రతాడి, పిన్నలో చలి, సిందుగుల, రమణ బంధ చాకిరేవు గ్రామాలకు చెందిన సుమారుగా 200 కుటుంబాలు 1000 మంది వైసీపీ కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని నియోజకవర్గ అబ్జర్వర్ రాజమండ్రి నారాయణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి పార్టీ కండువాలు వేసి పార్టీలో ఆహ్వానించారు. అబ్జర్వర్ నారాయణ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఈ రాష్ట్రంలో సీఎంగా కొనసాగే హక్కు లేదని మన ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్తుని అంధకారంలోకి నెట్టిన వైసిపి ప్రభుత్వం అన్నారు.

## ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు చేపట్టిన పోలీసులు

### -అతి వేగంతో ప్రయాణించి ప్రమాదాలకు గురై కుటుంబాలకు సోకాన్ని మిగల్చవద్దు: సిఐ అశోక్ కుమార్

గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పి సతీష్ కుమార్ ఆదేశాల మేరకు చింతపల్లి ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ ఆధ్వర్యం లో గూడెంకొత్తవీధి మండల పరిధిలో గత 5 సం.గా జరిగిన రోడ్డు ప్రమాదాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగిన రామగెడ్డ మలుపు, ముల్లుమెట్ట జంక్షన్, రింతాడ హైస్కూల్ ప్రదేశాలను ప్రమాదాల కేంద్రాలుగా గుర్తించి, అక్కడ రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు గూడెంకొత్తవీధి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, గూడెంకొత్తవీధి సబ్ ఇన్‌స్పెక్టర్ అప్పలసూరి వారి సిబ్బందితో డ్రమ్ములకు పెయింట్ వేసి, రేడియం స్టిక్కర్లు పెట్టి రామగెడ్డ మలుపు, ముల్లుమెట్ట జంక్షన్, రింతాడ హై స్కూల్ ప్రదేశాలలో వాటిని పెట్టించారు. సిఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ నెమ్మదిగా ప్రయాణించాలని అన్నారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అశోక్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ అపలసూరి, హెడ్ కాని స్టేబుల్స్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగుతున్న ఆర్టీసీ బస్సులు- ప్రయాణికులకు తప్పని తిప్పలు

### కండిషన్లో ఉన్న బస్సులను ఘాట్‌రోడ్డులో పునరుద్ధరించలంటున్నా నాయకులు

గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో పెదవలస రంపుల ఘాటి రోడ్డు మీదుగా కృష్ణదేవిపేట చేరవలసిన ఆర్టీసీ బస్సులో ప్రయాణం నరకయాతనగా మారింది. వారానికి మూడు నాలుగు సార్లు బస్సు సాంకేతిక లోపంతో మార్గమధ్యలో ఆగిపోవుతుండడంతో తిప్పలు తప్పడం లేదని ప్రయాణికులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ఆ బస్సులో ప్రయాణించే ఉద్యోగులు, వ్యాపారస్తుల పరిస్థితి సమయానికి చేరుకోలేక ఇబ్బందులకు ఎదురవుతున్నారు. ఈ విషయమై పెదవలస సర్పంచ్ వంశీకృష్ణ, వయసెంపి సప్పగడ్డ ఆనంద్, పిఏసిఎస్ చైర్‌పర్సన్ వసుపరి ప్రశాంత్, స్పందిస్తూ కండిషన్లో ఉన్నటువంటి బస్సులను ఘాట్ రోడ్డులో పునరుద్ధరించి ప్రయాణికుల సమస్యలను పరిగణంలోకి తీసుకొని పరిష్కార చర్యలు చేపట్టాలని నర్సీపట్నం డిఎంను కోరారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్



గూడెంకొత్తవీధి జనవరి 4 ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి మండలంలో అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వంచుల, కొట్నాపల్లి అంగన్వాడి కేంద్రాలను సందర్శించి మెనూ వివరా లపై ఆరా తీశారు. ప్రీస్కూల్ పిల్లలకు క్యాలెండర్ ప్రకారం, అంశాల వారీగా, ప్రణాళికల వారీగా బోధించాలని తెలియజేశారు. ప్రీస్కూల్ యాక్టివిటీ పుస్తకాలను పిల్లలచే రాయించాలని తెలిపారు. గర్భవతులకు శ్రీమంతం నిర్వహించి వెయ్యి రోజుల సంరక్షణ గూర్చి పౌష్టికాహారం గూర్చి వివరించారు. అనంతరం కేజీబీవీ పాఠశాల విద్యార్థులతో చిన్నపాటి సమావేశం నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహార ప్రాధాన్యత విలువలను గూర్చి వివరించారు. సిడిపిఓ లక్ష్మీదేవి, సూపర్‌వైజర్లు, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## బోర్‌వెల్ నిర్మాణానికి ప్రారంభోత్సవం : సర్పంచ్



చింతపల్లి జనవరి 4ప్రభాతవార్త

త్రాగునీటి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బలపం పంచాయితీ సర్పంచ్ కొర్రా రమేష్ నాయుడు అన్నారు. పంచాయితీ పరిధిలోని వేలంజువ్వి గ్రామంలో గ్రామీణ నీటిపారుదల శాఖ జేఈఈ స్వర్ణలత ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్‌లో భాగంగా నూతన బోర్‌వెల్ పనులను ఎంపీటీసీ సభ్యురాలు బచ్చలి మచ్చమ్మతో కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలజీవన్ మిషన్ కార్యక్రమం త్రాగునీటి సమస్య పరిష్కారానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. పంచాయితీ కార్యదర్శి చిన్నం నాయుడు, వార్డ్ సభ్యుడు చిట్టిబాబు, ముప్పల జానకమ్మ, వాలంటీర్ పాంగి చిట్టిబాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే గ్రామసభ ముఖ్య ఉద్దేశం

### సర్పంచ్ పుష్పలత, ఎంపీపీ అనూష దేవి



చింతపల్లి జనవరి 4 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారమే గ్రామ సభ యొక్క ముఖ్య ఉద్దేశ మని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయంలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామసభకు స్థానిక ఎంపీపీ కోరాబు అనూషదేవి జడ్పిటిసి సభ్యుడు పోతురాజు బాలయ్య ముఖ్య అతిథులుగా విచ్చేశారు. గ్రామసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంతో పాటు, అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి గ్రామంలో సిమెంటు రహదారుల ఏర్పాటు, త్రాగునీటి కల్పన తదితర ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. అదే క్రమంలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి కృషి చేయడం జరిగిందని వివరించారు. స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు దాసరి ధారలక్ష్మి (పద్మ), పంచాయితీ కార్యదర్శి కే శ్రీనివాస్, పంచాయితీ వార్డు సభ్యులు, వాలంటీర్ల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వేముల పూడి పరమేశ్వరరావు, పంచాయితీ సిబ్బంది, గ్రామప్రజలు పాల్గొన్నారు.

## జెసి చొరవతో మరో మూడు రోజులు ఉచిత బియ్యం

పాడేరు, జనవరి4,ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా సంయుక్త కలెక్టర్ జె శివ శ్రీనివాసు చొరవతో మరో మూడు రోజుల పాటు ప్రధాన మంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన (పిఎమ్ జికెఎవై) పథకం కింద డిసెంబర్, 2022 నెలలో సరఫరా చేయాల్సిన ఉచిత బియ్యం పంపిణీ మరో మూడు రోజులు సరఫరా చేయటానికి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డిసెంబర్ నెలలో అనివార్య కారణాల వల్ల బియ్యం విడిపించుకోలేని పిఎమ్ జికెఎవై లబ్ధిదారులు ఉచిత బియ్యం విడిపించుకోవాలని జెసి కోరారు. గత నెలలో సాంకేతిక కారణాల రీత్యా పిఎమ్ జికెఎవై బియ్యం పూర్తి స్థాయిలో సరఫరా కాలేనందున, డిసెంబర్ 31తో గడువు ముగిసినందున మరో మూడు రోజులు పిఎమ్ జికెఎవై ఉచిత బియ్యం పంపిణీకి అనుమతి కోరుతూ జెసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. ప్రభుత్వం స్పందించి ఈ మేరకు ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు పిఎమ్ జికెఎవై ఉచిత బియ్యం పంపిణీకి అనుమతించిందని జెసి వివరించారు.

## నేడు ఎలక్టోరల్ అబ్జర్వర్ బాబు పర్యటన

పాడేరు, జనవరి 4,ప్రభాతవార్త

ఈ నెల 5వ తేదీ (గురువారం) శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎలక్టోరల్ అబ్జర్వర్ అహ్మద్ బాబు అల్లూరి జిల్లాలో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తేదీ ఉదయం 7గంటలకు విశాఖపట్నంలో బయలుదేరి 10గం.కు పాడేరు చేరుకొని 10.30 గం.కు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల జాబితాకు సంబంధించి ఇఆర్‌ఒ, ఎఇఆర్‌ఒలతో సమీక్ష నిర్వహిస్తారని, సమీక్ష అనంతరం 12గం.కు బయలుదేరి వి.మాడుగుల మీదుగా విశాఖపట్నం చేరుకొని అక్కడి నుంచి విమానంలో విజయవాడ వెళ్తారని కలెక్టర్ వివరించారు. ఈ సమీక్షా సమావేశానికి ఇఆర్‌ఒలు, ఎఇఆర్‌ఒలు అవసరమైన నివేదికలతో హాజరు కావాలని కలెక్టర్ కోరారు.

## ఏపీ సీఎం కప్ ఖోఖో టోర్నమెంట్

పాడేరు, జనవరి 4,ప్రభాతవార్త

రాష్ట్రపర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖామాత్యుల ఆదేశాలమేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రీడాప్రాధికారసంస్థ, విజయవాడ వారు ఏపీ సీఎం కప్ రాష్ట్ర స్థాయిపోటీలు నిర్వహించాలని ప్రతిపాదించడం జరిగినదని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ముఖ్య శిక్షకులు ఎ.జగన్మోహన్‌రావు తెలిపారు. అందులో భాగంగా జిల్లా క్రీడాప్రాధికారసంస్థ, విశాఖపట్నంవారు, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించి ఏపీ సీఎం కప్ జిల్లా స్థాయి పురుషులు, మహిళలు ఖోఖో టోర్నమెంటులను ఈ నెల ఐదవ తేదీన అనకాపల్లి తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ గ్రౌండ్స్ నందు మధ్యాహ్నం 2గం.ల నుండి నిర్వహించడం జరుగుతుందన్నారు. విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలకు సంబంధించిన ఆసక్తి గల క్రీడాకారులు (పురుషులు, మహిళలు) ఏపీ సీఎం కప్ జిల్లా స్థాయి టోర్నమెంటులో పాల్గొనేందుకు సంబంధిత ఇన్‌చార్జి ఖోఖో అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్‌ను సంప్రదించవచ్చని, సంబంధిత ఆధార్ కార్డు జిరాక్స్, మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోస్ పత్రాలతో నేరుగా హాజరు కావచ్చని తెలిపారు.

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విద్యార్థులో అవగాహన

పాడేరు, జనవరి4,ప్రభాతవార్త

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అల్లూరి సీతారామరాజు జిల్లా శాఖ చైర్మన్ సూచనల మేరకు లోచలిపుట్టు లోని శ్రీ మోదమాంబ హైస్కూల్ పాడేరు లో విద్యార్థులకు రెడ్ క్రాస్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెడ్ క్రాస్ ఆవిర్భావం, రెడ్ క్రాస్ యొక్క వ్యవస్థాపకుడు సర్ జీన్ హెండ్రి డ్యూనంట్ గురించి, రెడ్ క్రాస్ ప్రిన్సిపల్స్, రక్తదానం గురించి, మోదమాంబ విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు జూనియర్ రెడ్ క్రాస్‌లో భాగంగా జె.ఆకారంలో కూర్చోవడం విశేషం. ప్రిన్సిపాల్ జీ.మణి వైస్ ప్రిన్సిపాల్ చందు, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు, కోఆర్డినేటర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## పెన్షన్ ఇచ్చి ఆదుకోరూ...



ఎస్.రాయవరం,జనవరి 4, ప్రభాతవార్త

మండలంలోని ధర్మవరం అగ్రహారం గ్రామానికి చెందిన కూండ్రపు బంగారమ్మకి గత కొన్ని సంవత్సరాల నుండి పెన్షన్ వస్తుంది. అయితే గత 16 నెలలు నుండి పెన్షన్ నిలుపుదల చేశారు. దీనిపై సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు విషయం తెలుసుకుని బుధవారం ఉదయం ధర్మ వరం అగ్రహారం గ్రామ సచివాలయం వద్ద నిరసన వ్యక్తం చేస్తు ఎందువలన పెన్షన్ నిలుపుదల చేశారని గ్రామ సచివాలయం అధికారులను అడుగగా సరైన సమాధానం చెప్పలేదు. దీని కారణంగా స్పందనలో జిల్లా కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని కలెక్టర్ డిఆర్‌డిఎ అధికారులు ద్వారా ఈ పెన్షన్ తొలగింపుపై విచారణ జరిపించగా ఈమెకు సంబంధించి హౌస్ హోల్డ్‌లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఉందని వారు సీఎఫ్ఎంఎస్ ద్వారా జీతం తీసుకొనడటం వలన ఈమెకు పింఛను నిలుపుదల చేసి ఎండార్స్ మెంట్ ఇచ్చారని తెలిపారు. ఈవిషయంపై బంగారమ్మ మాట్లాడుతూ మా ఇంట్లో ఎవరూ లేరని నేను ఒకదానినే ఉన్నానని నాకు ఇంతకుముందు కొన్ని సంవత్సరాలుగా పెన్షన్ వచ్చేదని ఇప్పుడు ఏవేవో కారణాలు చెప్పి పెన్షన్ నిలుపుదల చేశారని, నాకు ఎవరూ దిక్కు మొక్కు లేరని తెలిపారు. పైగా ఇప్పుడు ఆరోగ్యం కూడా బాగోలేదు మందులు కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేక పోషించే దిక్కు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నానని తెలిపారు. వెంటనే అధికారులు స్పందించి మానవతా ధృక్పధంతో నా కష్టాన్ని అర్థం చేసుకుని నిలుపుదల చేసిన పింఛను ఇప్పించి నన్ను ఆదుకోవాలని కోరారు. అల్లు సంజీవ్, గొర్ల కాసులమ్మ, ఇసరపు దేవుడమ్మ, దూది చెల్లయ్యమ్మ, కొర్రాలక్ష్మి, వైబోయిన కన్నయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆడారి తులసీరావ్ మరణం.. పాడి రైతులకు తీరని లోటు.. ఘనంగా నివాళులు

నక్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త

విశాఖ డైరీ భారతదేశ నలుమూలలకు విస్తృంపజేసిన పాల రైతుల పెద్దదిక్కు ఆడారి తులసిరావు ఆకస్మిక మరణం పాడి రైతులకు తీరని లోటని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్ల బాబు రావు ప్రగాఢ సంతాపంలో తెలిపారు. తులసీరావ్ లాంటి రాజకీయ చతుర్యుడు విశాఖ రాజకీయాల్లో మర్చిపోలేని వ్యక్తిని అటువంటి వ్యక్తి మరణం దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. ఆయనతోపాటు విశాఖ డైరీ డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ పలు రాజకీయ పార్టీలు చెందిన నాయకులు బొల్లం బాబ్జి, కురందాసు నూకరాజు, కొప్పిశెట్టి వెంకటేష్, వెదుళ్ళ పాపారావు, కొప్పిశెట్టి కొండబాబు, సీరం నరసింహమూర్తి, వైబోయిన వెంకట రమణ, వీసం నానాజీ, వెలగా ఈశ్వరరావు, కల్లేపల్లి బాబ్జి రాజు లాలం కాసీనాయుడు, పోలిశెట్టి పెద్ద ఈశ్వరరావు వెలగ శ్రీను, దేవర సత్యనారాయణ, అద్దేపల్లి నూక నాయుడు, ఎల్లేటి సత్యనారాయణ, ఎలమంచిలి తాతబాబులతోపాటు ఆర్యవైశ్య సంఘం నాయకులు కక్కిరాల అప్పారావులతోపాటు పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

## అర్బన్ కాలనీలో కోటితో కాలువలు, రోడ్లు నిర్మాణం

మాడుగుల జనవరి 4 ప్రభాతవార్త

మాడుగుల హైస్కూల్ వద్దు గల అర్బన్ కాలనీలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు సహకారంతో కోటి ఆరు లక్షల రూపాయలతో కాలువలు రహదారులు నిర్మించినట్టు ఎంపీపీ వి రామధర్మజ చెప్పారు. బుధవారం అర్బన్ కాలనీలో కాలువ పనులకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఈ కాలనీ నిర్లక్ష్యానికి గురవుతూ వస్తుందని అయితే ఈ విషయం ఉపముఖ్యమంత్రి దృష్టి గడప గడప కార్యక్రమంలో కూడా స్వయంగా పరిశీలించిన ఆయన వెంటనే నిధులు మంజూరు చేశారని చెప్పారు. ఈ కాలనీ వాసుల కష్టాలు త్వరలో గట్టెక్కుతాయని చెప్పారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరావు, సహకార సంఘ అధ్యక్షుడు పి వెంకట్రావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు బి శ్రీని వాసరావు, ఎంపీటీసీ కే మహేశ్వరి, వార్డ్ మెంబర్ జి అచ్యుతం, ఆర్‌బి కే చైర్మన్ కే శ్రీధర్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎం అశోక్, వైసిపి నాయకులు కే మోదకొండ వై హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బ్రెయిలీ దినోత్సవ వేడుకలు



ఆనందపురం జనవరి 4 ప్రభాతవార్త

ఆనందపురం మండలం, ఆనందపురం ప్రాథమిక పాఠశాలలో మండల దివ్యాంగ విద్యార్థులు అంతర్జాతీయ బ్రెయిలీ దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సహిత విద్యా ఉపాధ్యాయుడు కె.శ్రీని వాస్‌రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బ్రెయిలీ యొక్క జీవిత చరిత్ర, బ్రెయిలీ భాష ప్రాముఖ్యతను గురించి పిల్లలకు తెలియజేశారు. దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించుచున్నది. దివ్యాంగ విద్యార్థులు అందరూ పాఠశాలలో చేరి విద్యను అభ్యసించి ఆత్మస్థైర్యంతో ఉన్నత స్థాయిని చేరుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపా ధ్యాయులు, ఐఆర్టీలు కే.శ్రీనివాసరావు నాగమణి దివ్యాంగ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు కొత్త పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణీ

పద్మనాభం, జనవరి 4 ప్రభాతవార్త

మండలంలోని బుధవారం పాండ్రంగి అల్లూరి సీతారామరాజు సభ వేదిక వద్ద మండలంలో కొత్త పెన్షన్ దారులు 257 మందికి స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాసరావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమం కోసం జగనన్న ఏమైనా చేస్తారని ఇచ్చిన మాట ప్రకారమే అవ్వ తాతలకు ప్రతి ఏడాది రూ.250 పెంచుతూ ఈ సంవత్సరం రూ.2750కు పెరిగిందని వచ్చే సంవత్సరం రూ.250 పెంపుతో మూడు వేలకు చేరుతుందని ఎంత ఎక్కువ మందికి పెన్షన్లు ఇవ్వడం కానీ ఇంత ఎక్కువ పెన్షన్ ఇవ్వటం కానీ బహుశా భారతదేశ చరిత్రలో ఇదే మొదటిని దేశంలో ఎవరు ఇవ్వనంతగా సంక్షేమ పాలన మన సీఎం జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని అన్నారు. మండలంలో సుమారు 7500 మంది పైగా పింఛన్దారులు ఉన్నారని ప్రతినెల సుమారు రెండు కోట్ల రూపాయలు పెంచిన రూపంలో అవ్వ తాతలకు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. జడ్పిటిసి గిరిబాబు ఎంపీపీ రాంబాబు వైఎస్సార్ సిపి మండల అధ్యక్షుడు లక్ష్మణరావు ప్రధాన కార్యదర్శి అమజూరి అప్పారావు స్థానిక సర్పంచ్ పల్లి ఝాన్సీ మహేష్ ఎంపీటీసీ పిన్నింటి నారాయణమ్మ మండలంలోని వివిధ పంచాయితీల నుంచి వచ్చిన ఎంపీటీసీలు, సర్పంచులు మండల అధికారులు వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు చించివేతపై పద్మనాభం సీఐకు తెలుగుదేశం పార్టీ ఫిర్యాదు

పద్మనాభం జనవరి 4 ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం మండలంలో బి.తాళ్లవలస పంచాయతీలో, చిన్నాపురం జంక్షన్లో నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన మండల రాష్ట్ర జాతీయ నాయకుల ఫోటోలతో కూడిన తెలుగుదేశం పార్టీ ఫ్లెక్సీలను జనవరి ఒకటి అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో ఈ రెండు గ్రామాలలో పెట్టిన తెలుగుదేశం పార్టీ నాయకుల ఫ్లెక్సీలను చించి వేయుట జరిగినదని పద్మనాభం పోలీస్ స్టేషన్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కోరాడ రమణ ఫిర్యాదు చేశారు. తాళ్లవలస వలస వైసీపీ కార్యకర్తలకు నాయకులకు ఫేక్ ఫ్లెక్సీలు చించివేతలో ప్రమేయం ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై విచారణ జరిపి తక్షణమే వారిని అరెస్టు చేయాలని పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చే సందర్భంగా పద్మనాభం పోలీస్ స్టేషనుకు మాజీ జెడ్పిటిసి కేదాము మాజీ ఎంపీపీ కె లీలావతి మాజీ ఎంపీటీసీ ఆవాల గంగరాజు మాజీ సర్పంచ్ పాండ్రంగి అప్పలనాయుడు పద్మనాభం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కే.ఎర్నాయుడు వివిధ గ్రామాల నుండి తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు వచ్చారు.

## తగరపువలస అంబేద్కర్ కూడలిలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల నిరసన

భీమునిపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుప్పం పర్యటన అడ్డుకొని కార్యకర్తలు నాయకులపై లాఠీచార్జి చేసి అర్ధరాత్రి బ్రిటిష్ జీవోను తీసుకువచ్చి అక్రమ కేసులు బలయించి తన సొంత నియోజకవర్గమైన కుప్పం పర్యటన అడ్డుకోవడాన్ని నిరసిస్తూ భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పిలుపు మేరకు భీమిలి నియోజకవర్గం పరిధి తగరపువలస అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి జీవో ప్రతులను కాల్చి నిరసన తెలియజేశారు. రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, భీమిలి రూరల్ పార్టీ అధ్యక్షులు విశాఖ పార్లమెంట్ రైతు ప్రధాన కార్యదర్శి డిఏఎన్ రాజు, జీవీఎంసీ 1వ వార్డ్ ప్రెసిడెంట్ తమ్మిన సూరిబాబు, రాష్ట్ర పద్మశాలి సభ్యులు వానపల్లి సత్య, జిల్లా పార్లమెంట్ సెక్రటరీ పిట్ట సురేష్, జిల్లా యూత్ సెక్రటరీ పిల్లా రాజేష్,సరగడ నరసింగరావు, జిల్లా నాయకులు చిలక నరసింగరావు, మద్దిల గురుమూర్తి, నరవ రామారావు, గిడుతూరి శ్రీను, పందిరి నాని, బంక ప్రసాద, యువత సదానంద, తాటిపూడి అప్పలరాజు, సుబ్బారావు, రెండవ వార్డ్, ప్రెసిడెంట్ నీలకంఠం, వైస్ ప్రెసిడెంట్ జగన్నాథ గణేష్, జోగ సన్యాసిరావు, యూత్ అధ్యక్షులు ఊళ్ళ దుర్గ, మహిళ నాయకురాలు మోటూరి కనకరత్నం, మూడో వార్డు ఉపాధ్యక్షులు పెంటపల్లి యోగేశ్వరరావు, మారోజు సంజీవ్‌కుమార్, కంచర్ల కామేష్, కొక్కిరి అప్పన్న, యువత నాయకులు పాసి త్రినాధ్, సిద్దార్థ వర్మ, వెల్లంకి ఎంపీటీసీ అప్పలనాయుడు పాల్గొన్నారు.

## నేడు సిఎం రాక



11లో

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు





11లో

నా కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు

## మాడుగులలో వైసీపీ మాత్రమే గెలుస్తోంది

డిప్యూటీ సిఎం ముత్యాలనాయుడు



విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

మాడుగుల నియోజకవర్గం చీడికాడ మండలంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ల విధి వాధానాలపై సమీక్షా సమావేశంలో డిప్యూటీ సిఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా సొంత గ్రామాల్లో సేవా చేసే భాగ్యం కల్పించిన సిఎం జగన్ ఆలోచన విధానం ఆచరణీయమన్నారు. ఎంపిటిసిలు, సర్పంచ్‌లకు కూడా దక్కలేని ప్రజలతో ముఖాముఖి అవినాభావ సంబంధం వాలంటీర్స్‌కు మాత్రమే దక్కిందని అన్నారు. గత ప్రభుత్వంలో మాదిరి పథకాలు పార్టీ జెండా మోసేవారికి ఇచ్చే విధానాన్ని వాలంటీర్ల విధానం ద్వారా స్వస్తి పలికామన్నారు. ఏ ఒక్కరికి సంక్షేమం ఆగిందనే మాట వినపడకుండా నిష్పక్షపాతంగా సేవలందిస్తున్నామనా న్నరు. అనివార్య సాంకేతిక కారణాల వల్ల ఆగిన పథకాలను కూడా గడప గడపకు వెళ్లి పరిష్కరిస్తున్నామని అన్నారు. గడప గడపకు వెళ్లి మౌళిక సదుపాయాలు మరింత మెరుగు పరుస్తున్నామని, ప్రతి గ్రామానికి వెళ్లి సిసి రోడ్డు, డ్రైనేజ్ వ్యవస్థ ఇలా అన్ని సమస్యలను గుర్తించి గ్రామంలో అత్యవసర పనుల నిమిత్తం హుటాహుటిన 20 లక్షలు మంజూరు చేస్తున్నామని చెప్పారు. గ్రామాల్లోకి వెళ్లి ప్రతి అవ్వకు, తాతకు ఒక సేవకుడిలా పరిచయం అవుతూ గ్రామంలో పారిశుధ్యం పనులను, పురాతన కాలం నుంచి ఉన్న విదు య్‌త్ సమస్యలను గ్రహించి గడప గడపలో పరిష్కరిస్తున్నానని తెలిపారు. గడపగడపలో జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఎన్నడూ లేని విధంగా సంక్షేమం పొందుతున్నామి సగర్వంగా ప్రజలు చెప్పుకుంటున్నారని తెలిపారు. తెదేపా ప్రభుత్వంలో ఎక్కడికక్కడ లంచాలు, ఒక పథకం పొందాలంటే కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేదని, నీకెంత నాకెంత అనే ధోరణి కలిగిన తెదేపాలో సొంత నాయకులే ఇదేం ఖర్మ మాకు అని దిగులు పడుతున్నారని చెప్పారు. ప్రజలకు జవాబుదారీగా మిగతా11లో

# విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు కన్నుమూత



విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు బుధవారం కన్ను మూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచారు. తులసీరావు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. 1939 ఫిబ్రవరి 1న విశాఖ జిల్లా యలమంచిలిలో వెంకటరామయ్య, సీతయ్యమ్మ దంపతులకు జన్మించారు. టెన్త్ వరకే చదివారు. వ్యవసాయంతో బాల్యంలోనే మమేకమయ్యారు. పశుపోషణంటే మక్కువ పెంచుకున్నారు. దేశానికి అన్నం పెట్టే రైతుబతుకే గొప్పదని మనసావాచా నమ్మారు. అందుకే ఆయనను రాజకీయాల్లోకి రమ్మనమని ప్రజలే స్వాగతించారు. కృషికార్ లోకా పార్టీ, స్వతంత్ర్య పార్టీ, జనత, టీడీపీల్లో కీలకమైన పాత్ర పోషించారు. పాతికేళ్ల వయస్సు వచ్చే సరికి ఊరిజనం తలలో నాలుక అయ్యారు. 1962లో కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ డైరక్టర్‌గా ఎన్నికయ్యారు. మరో రెండేళ్లకు జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో నెగ్గి యలమంచిలి గ్రామ పంచాయితీ బోర్డు అధ్యక్షుడయ్యారు. ఇరవైయేళ్ల పాటు సర్పంచ్‌గా కొనసాగారు. 1985 కాలంలో అప్పటి తెలుగుదేశం నాయకుల ప్రోద్భలంతో జిల్లా శాఖ అధ్యక్షుడిగా ఆ కార్యక్రమాల్లో బిజీగా ఉండేవారయన. అప్పుడే విశాఖ డెయిరీకి ఎన్నికలొచ్చాయి. మారిన పరిస్థితుల దృష్ట్యా వెంకటరమణ స్థానంలో డెయిరీ అధ్యక్షుడిగా పాలనాపగ్గాలు చేపట్టవలసి వచ్చింది. డెయిరీ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన నాటి నుంచి నేటి వరకూ ఆయన చైర్మన్‌గా ఎవ్వడూ పనిచేయలేదు. ఒక కార్మికునిగా పాటుపడ్డారు. ఒక పాలరైతుగానే ఆలోచించారు. అందుకే విశాఖ డెయిరీ నేడింతగా ప్రగతి సాధించింది. పాల దిగుబడి పెరగడం నుంచి, డెయిరీ పాల ఉత్పత్తుల శ్రేణిని విస్తృతం చేసే వరకూ ఆయ పడ్డ కష్టం అంతా ఇంతా కాదు. రైతు కష్టం మరో రైతుకే తెలుసు. అందుకే రైతుబిడ్డ తులసీరావు వారికోసం ఆసుపత్రి కట్టించారు. విశాఖ డెయిరీకి పాల ఉత్పత్తి చేసే ప్రతి రైతుకు ఉచిత వైద్య సౌకర్యాన్ని అందించారు. రైతుతో పాటు వారి కుటుంబ సభ్యులకు ఈ పథకాన్ని వర్తింపు చేశారు. ప్రస్థానంలో ఎన్నో అవార్డులు వరించి వచ్చాయి. ఎన్నో జాతీయ స్థాయి అవార్డులను సాధించింది. 2003లో ఎనర్జీ అండ్ ఫ్యూయల్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖ డెయిరీకి జాతీయ అవార్డును ప్రకటించింది. అదే ఏడాది వాల్తేరు రోటరీ క్లబ్ కార్పొరేట్ సిటిజన్ అవార్డును అందజేసింది. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ 2005లో బెంగళూరులో నిర్వహించిన 34వ జాతీయ సదస్సులో విశాఖ డెయిరీకి ప్రశంసాపత్రాన్ని అందజేసింది. 2007లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు విశాఖ డెయిరీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ను కాలుష్య రహితంగా నిర్వహిస్తున్నందుకు కాంప్లీమెంట్ అవార్డును మిగతా11లో





## శ్రీనివాస మోహన్ కార్స్ నూతన వ్యాపార ప్రారంభోత్సవం

వార్త 9లో

ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన

## మంత్రి అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి



11లో



కప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడంపై టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆగ్రహం వార్త 11లో

## జీవిఎంసీ జోనల్ కమిషనర్ల బదిలీ

ఉత్తర్వులు జారీ చేసిన జీవిఎంసీ కమిషనర్ రాజాబాబు వార్త 11లో

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజక వర్గం శాసనసభ్యులు





వార్త 11లో

## ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

ఏ రాష్ట్ర ముఖ్యమంత్రి చేయని విధంగా జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగంపై ప్రత్యేక దృష్టి సారించారని స్కిల్ ట్రైనింగ్ అండ్ జాబ్ ఫెయిర్ ప్రభుత్వ సలహాదారు గాది శ్రీధర్‌రెడ్డి అన్నారు. విశాఖపట్టణంలో ఎపి స్కిల్ ట్రైనింగ్ డిపార్ట్‌మెంట్ ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్కిల్ హబ్‌లలో శిక్షణ పూర్తి చేసుకున్న యువతి యువకులకు బుధవారం వివిధ మల్టీ నేషనల్ కంపెనీల నియామక, కోర్సు కంప్లిషన్ పత్రాలు అందజేత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్నో భర్తీ చేశారో అదే విధంగా ప్రైవేటు ఉద్యోగాలు సైతం యువత పొందేందుకు 175 నియోజకవర్గాల్లో స్కిల్ సెంటర్స్ ఏర్పాటు చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 స్కిల్ నైపుణ్య కళాశాలలు







ఏర్పాటు చేస్తే విశాకలో 3 కళాశాలలు ఉండడం విశేషమన్నారు. యువత తన కాళ్లపై నిలబడేందుకు జీవనోపాధిని కల్పించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తనలోని నైపుణ్యాలను మెరుగుపర్చుకుని ఉద్యోగాల్లో స్థిరపడి తోటి వారికి స్కిల్ సెంటర్స్, స్కిల్ హబ్స్ ఉపయోగాలను ముఖ్యమంత్రి వినూత్న ఆలోచనలను తెలియపర్చాలని శ్రీధర్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేట్ సంస్థల్లో కూడా యువకులు రాణించాలని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్కిల్ సెంటర్స్, హబ్ ఏర్పాటుచేసి ఆయా రంగాల్లో శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. అనంతరం ఎపిఎస్ఎస్‌డిసి, సీడాప్ ఎండి అండ్ సిఇఓ ఎస్.సత్యన్నారాయణ మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధిని పెంపొందించుకుని యువతీ యువకులు ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న స్కిల్ కేంద్రాలను సద్వినియోగం చేసుకుని ఎంతో మంది ఆయా రంగాల్లో స్థిరపడాలని గుర్తు చేశారు. ఎపిఎస్ఎస్‌డిసి ఈడీ మిగతా11లో



## జగనన్న డోర్ డెలివరీ నిత్యావసర సరుకుల పంపిణీ అట్టర్ ప్లాప్

- ఇంటింటికీ రాని రేషన్ సరుకులు - రోడ్లమీద ఇబ్బందిపడుతున్న ప్రజలు

-నిత్యావసర సరుకుల వ్యాన్లు వీధులకే పరిమితం - పట్టించుకోని ప్రభుత్వాధికారులు

పాయకరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త

పెన్షన్ మాదిరిగానే ఇంటింటికీ బియ్యం ఇవ్వాలనే జగన్ ప్రభుత్వ ఆశయం అధికారుల పర్యవేక్షణా లోపభూయిష్టాల కారణంగా బెడిసికొట్టింది. ఇంటివద్దకే నిత్యావసరసరుకుల పంపిణీపథకంఅట్టర్‌ప్లాప్ అయ్యింది. బియ్యం వ్యాన్లు ఇంటింటికీ వచ్చి బియ్యం ఇవ్వకుండా ఏదో ఒకవీధిలో వ్యాన్‌పెట్టి బియ్యం తీసుకోమంటున్నారు. వచ్చే బియ్యం వ్యాను ఏటైంకి వస్తుందో ఎవరికీ తెలియడం లేదు. నెలలో ఏదో ఒక రోజున టైమ్ పాడులేకుండా వాళ్ళకు నచ్చిన సమయంలో వ్యాన్ హారన్ కొట్టుకుంటూ వస్తుంది. ఆవ్యాన్ ఏదో ఒకవీదిలో పెట్టేస్తున్నారు.దీంతో ఆవ్యాన్ వచ్చే సమయానికి ఇంటిదగ్గర ఉన్న వాళ్ళు వ్యాన్ దగ్గరకు వెళ్ళి బియ్యం తీసుకుంటున్నారు. వ్యాన్‌వచ్చే ఆసమయానికి మగవాళ్ళు ఎవరూ దాదాపుగా ఇంటివద్దఉండటంలేదు. దీంతో ఆడవాళ్ళే వీదిల్లోనికి వెళ్ళి లైన్లో నించుని బియ్యం తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కొంతమంది ఆడవాళ్ళు వీదుల్లోనుంచి బియ్యం తీసుకోలేక ఇబ్బందిపడుతున్నారు. అదేవిధంగా ఆడవాళ్ళు అంత దూరంనుండి బియ్యం ఇంటికి తీసుకువచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కొన్ని రేషన్‌వ్యాన్లు ఇళ్ళకే పరిమితం అవుతున్నాయి. అప్పుడప్పుడునెలకో రెండునెలలకు ఒకసారి చుట్టంచూపుగా వస్తున్నాయి. మండలంలో కొన్ని బియ్యం వ్యాన్లకు ఇంటిదగ్గర కూర్చోపెట్టి అధికారులు నెలకు ఒక్కొక్క వ్యాన్‌కు రూ18వేలు మిగతా11లో





## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వాలంటీర్లు ప్రజల్లోకి తీసుకుకెళ్లాలి

నర్సీపట్నం నియోజక వర్గ పార్టీ పరిశీలకులు మళ్ల విజయ్ ప్రసాద్ వార్త 11లో

## యువతలో ఉత్తేజాన్ని నింపేందుకే యువశక్తి

### సభను విజయవంతం చేసేందుకు పిలుపు

పాయకరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త



రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిని అద్దంపట్టేలా యువతభావాజాలంతో ఈనెల12వతేదీన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరగనున్న బహిరంగసభద్వారా యువతఎదుర్కొంటున్న సమస్యలపైయువశక్తి కార్యక్రమం ద్వారా వారి ఘళం వినిపించనున్నట్లు జనసేనపార్టీ రాష్ట్రప్రధానకార్యదర్శియువశక్తికోఆర్డినేషన్‌కమిటీ కన్వీనర్ పెదపూడి విజయకుమార్, ఆపార్టీ రాష్ట్రకార్యదర్శి యువశక్తియూత్‌కోఆర్డినేషన్ కమిటీ జాయింట్ కన్వీనర్ బోడపాటిశివదత్ సంయుక్తంగా తెలియచేసారు. బుధవారం పాయకరావుపేట జనసేనపార్టీ కార్యాలయం వద్ద ప్రత్యేకసమావేశం జరిగింది. ఈసందర్భంగా వీరు మాట్లాడుతూ యువతను ప్రస్తుత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. వారిఅభివృద్ధిపై సమగ్రదృష్టిసారించలేదన్నారు. నమ్మేవిధంగా ఎన్నికలముందు ఇచ్చిన హామీలు భూటకాలుగా మిగిలాయన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇస్థామని నమ్మబలికారన్నారు. కాంట్రాక్టుఉద్యోగులకు అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు మొండిచెయ్యిచూపించారన్నారు. పేటనియోజకవర్గంలో పార్టీఅధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆదేశాలమేరకు పిఎసి చైర్మన్ నాదెండ్లమనోహార్ ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో యువశక్తి కార్యక్రమం జరగనుందన్నారు. జనవరి 12వతేదీనశ్రీకాకుళంజిల్లారణస్థలంలో జరగనున్న యువశక్తికార్యక్రమాన్ని సీనియర్ నాయకులు గెడ్డంబుజ్జి నేతృత్వంలో పేటనియోజకవర్గంలో గల 4మండలాలకు చెందిన పార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు విజయవంతంచేయాలని పిలుపుఇచ్చారు. 10వేల బైక్‌స్టిక్కర్లు గోడపోస్టర్‌లు జనసేననాయకులు గెడ్డంబుజ్జి ఆధ్వర్యంలో పెద్దఎత్తున చేపట్టనున్న ప్రచారకార్యక్రమంలో భాగంగా గతరోజు ఆయన చేతులమీదుగా ఆవిష్కరించడం జరిగిందన్నారు. పవన్ విడుదలచేసిన పోస్టర్‌లను 5వేలకుపైగా పెక్సీలు నియోజకవర్గంలోపెద్దపెద్దహోర్డింగ్‌లు ఏర్పాటుచేసస్తున్నట్లు చెప్పారు. ఉత్తరాంధ్రలో యువత వెనక్కు నెట్టబడిందన్నారు. అత్యధిక యువతతో ఉన్న మనదేశంలో రాష్ట్రంలో యువత నిరుద్యోగంతో మగ్గిపోతున్నారన్నారు. యువతపట్ల ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చలేదన్నారు. యువత భాదను ఆవేశాన్ని భావాజాలం ప్రజలకు ఏవిధంగా తెలియపరచాలని స్వామివివేకానందజయంతిని పురస్కరించుకుని యువతకు వేదికగా మాట్లాడే అవకాశం ఇస్తున్నట్లు చెప్పారు. ఇది రాజకీయం కాదన్నారు. ప్రతినియోజకవర్గంనుంచి పెద్దఎత్తున యువత విచ్చేసి వారి భావాజాలంతో పరిష్కారానికి నోచుకోలేని సమస్యలుపట్ల సభలో వ్యక్తంచేయాలని కోరారు. మనయువత మనభవిత,, చలో రణస్థలం అంటూ అంతా నినాదాలు చేసారు. పల్లెదుర్గారావు, శివలంకనాగమల్లి, నాగేశ్వరరావు, ఆకేటిగోవిందరావు (న్యాయంపూడి)రత్నాజీ, నాలుగుమండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పాల్తేరులో కొత్తపెన్షన్ల పంపిణీ

పాయకరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త



పాల్తేరుగ్రామంలో కొత్తపెన్సన్‌దారులకు గ్రామసర్పంచ్ గోసలకృష్ణ బుధవారం గ్రామంలో పెన్సన్‌సొమ్ములను లబ్దిదారులకు పంపిణీచేసారు. ప్రభుత్వం కొత్తగా మండలంలో 386మందికి పెన్సన్‌లనుమంజూరుచేసింది. ఇందులో భాగంగా పాల్తేరుగ్రామానికి 33పెన్సన్‌లు కొత్తగా మంజూరయ్యాయి. పెంచిన పెన్సన్ రూ2వేల750 కొత్త, పాత అందరికీ అందచేసారు. వృద్దులకు రూ2వేల750వికలాంగులకు రూ3వేలు అందచేసారు. ఈసందర్భంగా సర్పంచ్ గోసలకృష్ణ మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా మనరాష్ట్రంలో అధికమొత్తంలో ఒక్కొక్కరికీ రూ2వేల750 మాత్రమే కాకుండా అత్యధికసంఖ్యలో పెన్సన్‌లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిదే అన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ దేవరపుశివరాజు. ఎంపీటీసీలు మాకినేని చిట్టిబాబు, ఇసరపుసత్యనారాయణ, వెల్ఫేర్‌అసిస్టెంటు వినయ్‌కుమార్, సచివాలయసిబ్బంది, అనిశెట్టిశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను తల్లిదండ్రులు ప్రోత్సహించే విధంగా వుండాలి

### ఎంఈవో శ్రీనివాసరావు

చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త



చోడవరం భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ జన్మదిన సందర్భంగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంఈవో ఎన్.శ్రీనివాసరావు, చోడవరం బాలికల హెచ్ఎస్ హెచ్ఎం బి.రవికల, ఎంపీపీఎస్ హెచ్ఎం లక్ష్మి, చేతులు మీదుగా లూయిస్ బ్రెయిలీ హెలెన్ కెల్లర్ విగ్రహాలకు పూల మాలలతో నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఎంఈవో మాట్లాడుతూ వీరిలో విభిన్న భక్తులు దాగి వుంటాయి. వాటిని వెలికి తీసి ప్రోత్సహించవలసిన బాధ్యత తల్లితండ్రులపైన వుంది. కావున తల్లి దండ్రులు అందరూ తమ పిల్లలకు ప్రోత్సహించాలని తెలియజేశారు. అలాగే దివ్యాంగు పిల్లలు అంటే వారిలో విభిన్న ప్రతిభ దాగి వుంటుంది. ఆ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో సీఆర్‌పీ కేవీఎంనాయుడు, రవిశంకర్, భవిత కేంద్రం సహిత ఉపాధ్యాయులు కే.దేముడునాయుడు, పీ.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు

చోడవరం, జనవరి 4, ప్రభాతవార్త



సీఎం జగన్ పాలనలో పేదల గడప వద్దకే సంక్షేమ ఫలాలు అందుతున్నాయని ఏపీ రాష్ట్ర ప్రభుత్వ విప్ మరియు అనకాపల్లి జిల్లా వైసీపీ అధ్యక్షుడు చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. చోడవరం మండలం జుత్తాడ గ్రామంలో గడపగడపనకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ల పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పాలన అందిస్తూ పేదింటి పెద్దకొడుకుగా నిలిచారన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా అవినీతి లేనివిధంగా పథకాలను అందిస్తున్నారని ఈ పథకాలను మరింత సమర్థవంతంగా పటిష్టంగా అమలు చేసేందుకు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రజల నుంచి వచ్చిన సలహాలు సూచనల కోసం జగనన్న నన్ను మీ దగ్గరికి పంపారని ధర్మశ్రీ ప్రజలకు వివరించారు. అర్హత వుండి సాంకేతిక ఇతరత్రా కారణాల వల్ల సంక్షేమ పథకాలు రానివారికి వచ్చేలా పర్యవేక్షించాలని శాఖాధికారులను ఈ సందర్భంగా ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ పేదల అభ్యున్నతే జగన్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. నిరుపేదలకు సంక్షేమ పథకాలు అర్హులైన వారి ఇంటికే సంక్షేమ ఫలాలను జగన్ ప్రభుత్వం అందిస్తోందన్నారు. ఈ పథకాలతో పేదల ముఖాలలో చిరునవ్వులు చిందుతున్నాయన్నారు. భవిష్యత్ లో మళ్ళీ కూడా సీఎం జగన్‌ను ఆశీర్వదించాలని ధర్మశ్రీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులతోపాటు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు.

## గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ప్రారంభం

అరకులోయ, జనవరి 4, ప్రభాతవార్త:



అరకులోయ మండలంలో గిరిజన మహిళా సంఘం విశాఖ కు చెందిన రోటరీ క్లబ్ సహకారం తో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ప్రారంభించింది. దీనిలో భాగంగా బుధవారం మండలంలోని బొండాం పంచాయతీ పరిధిలోని వచ్చే రంగిని వలస గ్రామంలో గిరిజన మహిళా సంఘం, ఐద్వా రాష్ట్ర నాయకురాలు వి వి జయ ఆధ్వర్యంలో శిక్షణ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వి వి జయ మాట్లాడుతూ విశాఖ రోటరీ క్లబ్ సహకారంతో గిరిజన మహిళల సంక్షేమం కోరుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రతి మహిళా స్వతంత్రంగా తన కాళ్ళ మీద తను నిలబడాలన్న ఉద్దేశ్యంతో ఈ శిక్షణ ను ప్రారంభించినట్లు తెలియజేసారు. మహిళలకు చదువు తో పాటు అనేక అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమన్నారు. రోటరీ క్లబ్ సహకారంతో 10 కుట్టుమిషన్ ను శిక్షణ కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా అరకు గిరిజన సంఘం కార్యాలయంలో కూడా ఈ నెల 10 వ తేదీ నుండి ఉచిత కుట్టు మిషన్ శిక్షణ ను ఆరంభించనున్నామని, రెండు కేంద్రాల్లో ఈ శిక్షణ జరుగుతుందన్నారు. ఈ శిక్షణ కోసం 50 మంది మహిళలు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు తెలిపారు. వీరికి ఉచితంగా రెండు నెలలు పాటు శిక్షణ ఇస్తామని, అనంతరం వారికి సర్టిఫికెట్లను కూడా ఇవ్వనున్నట్లు జయ తెలిపారు. కాగా ఈ శిక్షణ లో జి నాగమ్మ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సమావేశానికి సంఘం నాయకురాలు కె శోభ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కళ, సుశీల, రాధ, లక్ష్మి, గిరిజన సంఘం నాయకులు నానిబాబు తదితరులు పాల్గొన్నారు.

## వారపు సంతల్లో తినుబండారాలపై దుమ్ము, ధూళి పట్టకుండా జాగ్రత్తలు తీసుకోండి

### హెచ్ఆర్ఏసిపి నాయకులు - కె కృష్ణకుమారి, పి ధర్మ

అరకులోయ, జనవరి 4, ప్రభాతవార్త





అల్లూరి జిల్లాలో జరిగే వారపు సంతల్లో వ్యాపారులు విక్రయాలు జరిపే తినుబండారాలు పై దుమ్ము, ధూళి పట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మానవ హక్కుల వేదిక నిరోధక సంఘం రాష్ట్ర కమిటీ నాయకురాలు కె కృష్ణకుమారి, అల్లూరి జిల్లా అధ్యక్షుడు పి ధర్మ అన్నారు. బుధవారం విలేకరులతో వారు మాట్లాడుతూ వారపు సంతల్లో వ్యాపారులు జరిపే వ్యాపారాలు తినుబండారాలు పై ఎటువంటి రక్షణ చర్యలు లేకుండానే అమ్మకాలు కొనసాగిస్తున్నారని మండి పడ్డారు. దీని వలన గిరిజనుల ఆరోగ్యం దెబ్బ తినే ప్రమాదం ఉందన్నారు. కేవలం లాభార్జనే లక్ష్యంగా మైదాన ప్రాంతం నుండి వస్తున్న వ్యాపారస్తులు తమ వ్యాపారాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. తినుబండారాలు పై దుమ్ము, ధూళి పడుతున్నప్పటికీ ఎటువంటి జాగ్రత్త చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. ఇది ఇలానే కొనసాగితే వారపు సంతకు వచ్చే అమాయక గిరిజనుల ఆరోగ్యం కు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. సంబంధిత శాఖ అధికారులు వారపు సంతల్లో తనిఖీలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు. అలాగే నిల్వ ఉంచిన సరుకులు విక్రయాలు జరుపరాదని, అలా జరిపితే వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని హెచ్ఆర్ఏసిపి సంబంధిత అధికారులకు పిర్యాదు చేస్తున్నామని తెలిపారు. గిరిజనుల ఆరోగ్యమే తమ లక్ష్యమని స్పష్టం చేసారు. సంక్రాంతి పండగ సమీపిస్తుండటంతో వారపు సంతలు రద్దీగా ఉంటాయని, దీనిని దృష్టిలో పెట్టుకుని వ్యాపారస్తులు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు.

## చంద్రబాబు రోడ్‌షో అడ్డుకున్నందుకు పేట టిడిపి నాయకుల నిరసన

పాయకరావుపేట, జనవరి 4 ప్రభాతవార్త



అధికారప్రభుత్వం పోలీసులను అడ్డంపెట్టుకుని టిడిపిజాతీయఅధ్యక్షులు చంద్రబాబునాయుడ్ని కుప్పం సభకు వెళ్ళనీయకుండా రోడ్‌షో అడ్డుకుందన్న వైఖరిపై పాయకరావుపే టిడిపినాయకులు బుధవారం తమ నిరసన తెలియచేసారు. పాయకరావుపేట మెయిన్‌రోడ్‌వద్దనుండి తరలివెళ్ళి అంభేధ్కర్ విగ్రహానికివినతిపత్రం అందచేసారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణపార్టీఅధ్యక్షులు పెదిరెడ్డిశ్రీను, సూరాసుబ్రహ్మణ్యం, పల్లావిలియంకేరి, లెక్కలగోవిందు, చింతకాయలరాంబాబు, జూరెడ్డిప్రసాద్, చిరుకూరిపేర్రాజు. గుల్లానాగ రాజు,వేములపూడిఅప్పారావు, మలిపెద్దివెంకటరమణ, బోడపాటిశ్రీను, రాజాన ఆది, కట్టాశ్రీను, గంపలరాజు, మంజులూరిదుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

## అన్నదానంలో నూతన బ్రాయిలర్ ప్రారంభం

సింహచలం ప్రభాతవార్త



శ్రీవరహాలక్ష్మినృసింహస్వామివారి దేవస్థానంలో పలు అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఆలయ ఈవో వి.త్రినాద్‌రావు పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు కోరారు. బుధవారం ఆలయ బేడా మండపంలో ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు ,దినేష్‌రాజు, శ్రీదేవి వర్మ ,ప్రత్యేక ఆహ్వానితుడు చందు యాదవ్ తదితరలు ఈవో త్రినాధ్‌రావు తో ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలు పై చర్చించారు. సింహచలం దేవస్థానం కు భక్తులు వచ్చే ప్రధాన మార్గాలతో తక్షణమే స్వాగత ద్వారాలు ఏర్పాటు చేయాలని శ్రీనుబాబు కోరారు. ప్రస్తుతం దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులు జాతీయ రహదారిలో కోంత ఇబ్బందులు కు గురవుతున్నారని, ఈ స్వాగత ద్వారాలు ఏర్పాటు చేసినట్లయితే వారు నేరుగా దేవస్థానానికి చేరుకోవడానికి అవకాశం కలుగుతుందని ఈవోకు వివరించారు. శ్రీనివాస్‌నగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న కల్యాణ మండపము తక్షణమే భక్తులకి అందుబాటులోకి తీసుకురావాలని సభ్యులు ఈవోను కోరారు. కొండ దిగువన శ్రీదేవి కాంప్లెక్స్ పైన భక్తులకు రెండు రెండు సత్రాలు వెంటనే అందుబాటులో తేవాలని సూచించారు. అక్కడ అవసరమైన సదుపాయాలు కల్పించాలని వీరు తెలియజేశారు. మెట్లు మార్గం పనులను వేగవంతం చేయలని సంక్రాంతికి స్వామి కోండ దిగువున ఉద్యానవనానికి రానున్న తరుణంలో తక్షణమే ఆ పనులు పూర్తి చేయాల్సి ఉందని దినేష్‌రాజ్ కోరారు. సింహచలం దేవస్థానంలో పలువురు సీనియర్ అసస్టెంట్లు సూపరిండెంట్లు గా పదోన్నతులు కల్పిచాలని కోరారు. సింహగిరిపై అన్నదానం భవనంలో నూతన బ్రాయిలర్ ను ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల. శ్రీనుబాబు, దినేష్‌రాజు, శ్రీదేవివర్మ, ప్రత్యేక ఆహ్వానితులు చందు యాదవ్ తదితరలు సంయుక్తంగా ప్రారంభించారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసరాజు, అన్నదానం సూపరెండెంట్ పాలూరు. నర్సింగరావు తదితరలు పాల్గోన్నారు.

## అదాని కంపెనీకి డిస్ట్రిభూషన్ లైసెన్సు విధానాన్ని రద్దు చేయాలి

### పాడేరులో మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగుల సమ్మెకు మద్దతుగా ధర్నా

పాడేరు,జనవరి4,ప్రభాతవార్త



మహారాష్ట్ర ప్రభుత్వం ఆదానికి కంపెనీకి ఇస్తున్న పారళ్ల డిస్ట్రిబుషన్ లైసెన్సు విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఎపి జెఎసి ఇచ్చిన పిలువు మేరకు 72 గంటల టోకెన్ సమ్మెలో భాగంగా పాడేరు డివిజన్ కార్యాలయం వద్ద బుధవారం భోజన విరామం సమయంలో మహారాష్ట్ర విద్యుత్ ఉద్యోగ సంఘాలు చేస్తున్న సమ్మెకు సంఘీభావంగా ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ జెఎసి నాయకులు డిఈఎవిఎన్ఎం అప్పారావు,జెఎఇ రామకృష్ణ,ఎఈటి పి.సింహాచలం,లైన్‌మేన్ జి.శ్రీనివాసరావు,సిహెచ్ కొండలరావు,ఎండి సహజహన్,సిబ్బంది,మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ గుర్తింపునకు పిహెచ్‌సిని తనిఖీ చేసిన కేంద్ర వైద్యనిపుణుల బృందం

రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రిని బుధవారం జాతీయ ఆరోగ్య భద్రతా ప్రమాణాల పరిశీలన బృందం తనిఖీలు చేసారు. జాతీయస్థాయిలో గుర్తింపు ఇవ్వడానికి అన్ని వైద్యసేవలుపై త్రిపుర నుండి వచ్చిన వైద్యనిపుణులు డా.అలక్‌దాస్, పశ్చిమ బెంగాల్ నుండి వచ్చిన డా. రంజిత్‌కుమార్‌లు సంయుక్తంగా పిహెచ్‌సిలో ఓపి సేవలు, ల్యాబ్, జనరల్ వార్డు, టాయిలెట్లు, బెర్త్‌వెయింటింగ్ హాలు, ఫీడర్‌అంబులెన్స్‌తో బాటు ప్రతీ దానికి క్షుణ్ణంగా చూసారు. బెర్త్‌వెయింటింగ్ హాలులో వైద్యసేవలు పొందుతున్న గర్భిణీలు, బాలింతలకు అందుతున్న సేవలు, బోజనాలు, మందులు అడిగి తెలుసుకున్నారు. ప్రసవాంతరం తల్లి బిడ్డను ఇంటికి తల్లిబిడ్డ వాహనంలో తరలిస్తున్నారా అని అడగటం జరిగింది. ఆసుపత్రి శుభ్రతను చూసారు. రెండు రోజులు పాటు ఈతనిఖీలను పిహెచ్‌సిలో మాత్రమే చేస్తారని అల్లూరి జిల్లా క్వాలిటీ కన్సల్టెంట్ డా.రాకేష్ అన్నారు. వారు పరిశీలించిన అంశాలను డిల్లీలో గల ఎన్.హెచ్.ఎస్.ఆర్.సికి నివేదికను ఇస్తారన్నారు. దానికి బట్టి పిహెచ్‌సికి ఎన్ క్వాస్ సర్టిఫికెట్ వస్తే ప్రతీ ఏడాది పిహెచ్‌సికి రూ.1 లక్ష వస్తుందని డా.రాకేష్ వెల్లడించారు. ఈకార్యక్రమంలో డా.రాకేష్, రాజమండ్రి డా.నవీన, పిహెచ్‌సి వైద్యులు డా.శ్రీదుర్గ, గా.లిఖిత, సిహెచ్‌ఓ పద్మావతి, హెల్త్‌సూపర్‌వైజర్ సుధాకర్, యంపిహెచ్ఇఓ నాగవాసు, హెల్త్‌ఎడ్యుకేటర్ సుధాకర్, అప్పలరాజు, ఇంద్రజ, తమ్మారావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## పంట నష్టం వస్తుందని పురుగుల మందు తాగిన గిరిజన రైతు మృతి

రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త



పంటనష్టం వస్తుందని పురుగులు మందు త్రాగిన గిరిజన రైతు వైద్యసేవలు పొందుతూ మృతి చెందటం జరిగింది. రాజవొమ్మంగి ఎస్ఐ తొర్లపాటి గోపి నరేంద్రప్రసాద్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం కొండపల్లి గ్రామానికి చెందిన కుంజం నాగేశ్వరరావు (48)సం. ఈఏడాది వరి, పొగాకు పంటలను వేసాడన్నారు. ఈపంటనష్టం వస్తుందని ఈనెల 2తేదీన ఉదయం ఆరు గంటలకు పొలం గడ్డి మందు త్రాగడంతో రాజవొమ్మంగి పిహెచ్‌సి కి తీసుకుని వచ్చారు. ప్రాథమిక చికిత్స చేసి రంపచోడవరం, రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యసేవలు పొందుతూ 4తేదీ ఉదయం తొమ్మిది గంటలకు చనిపోవడంతో అక్కడ పోలీసులకు మృతుని భార్య వెంకటలక్ష్మి ఇచ్చిన పిర్యాదుపై సెక్షన్ 174 క్రింద కేసు నమోదు చేసామన్నారు. మృతుని ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు.

## ఉత్తరాంధ్ర చర్చావేదిక పాడేరు కన్వీనర్ డా.ఎస్ఎస్ వాణి ఘనంగా మాజీ మంత్రి కొణతాలరామకృష్ణ జన్మదిన వేడుకలు

### ఆరు గిరిజనగ్రామాల్లో పేద గిరిజన మహిళలకు చీరలు పంపిణీ

పాడేరు,జనవరి4,ప్రభాతవార్త



మాజీ మంత్రి,ఉత్తరాంధ్ర చర్చావేధిక కన్వీనర్ కొణతాల రామకృష్ణ జన్మదినోత్సవ వేడుకలు ఉత్తరాంధ్ర చర్చావేధిక పాడేరు నియోజకవర్గం కన్వీనర్ డాక్టర్ ఎస్ఎస్ వాణి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ జన్మదినోత్సవ సందర్భంగా పాడేరు మండలం మినుము లూరు. బంధ పొలం,కరకపుట్టు,సంగోడి,కోడిగుడ్లు,బొర్ర గొంది గ్రామాల్లో గిరిజనుల సమక్ష్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా కొణతాలరామకృష్ణ జన్మదినోత్సవం కేకును గిరిజన ప్రజల సమక్ష ంలో డాక్టర్ ఎస్ఎస్ వాణి కేకు కట్ చేసి అక్కడ ఉన్న వారికి తినిపించి అందరికీ పంచిపెట్టారు. అలాగే స్వీట్లను గ్రామాల్లో పంపిణీ చేసారు. అలాగే పైన పేర్కొన్న గిరిజన గ్రామాల్లో ఉన్న పేద గిరిజనులకు చీరలను డా.వాణి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ చర్చావేధిక కన్వీనర్ అడపా నరసింహమూర్తి,అల్లూరి జిల్లా కన్వీనర్ లంకెల విశ్వేశ్వరరావు,తుండాపడ నరసింహామూర్తి,మల్లేష్ ,కొణతాల అభిమానులు,ఆయా గ్రామాల గిరిజనులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ దృష్టికి ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు సమస్యలు

పాడేరు,జనవరి 4,ప్రభాతవార్త



అల్లూరిసీతారామరాజు జిల్లాలో గవర్నమెంట్ ,జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంలు మరియు స్కూల్ అసిస్టెంట్లు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత ్వం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ ను విజయవాడలో రాష్ట్ర ఎస్టీ కమీషన్ చైర్మన్ డాక్టర్ కుంభా రవిబాబు ఆధ్వర్యంలో ఎస్‌టియు ఎపి ఎఎస్ఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి గిడ్డి వరలక్ష్మి,గవర్నమెంట్ టీచర్స్ అసోషియేషన్ ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు మోరీ జాన్‌చగిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు,ఎస్‌టియు జిల్లా కోశాధికారి మాసాడి సోమినాయుడు,ఎస్టీ కమీషన్ మెంబర్ లిల్లీసురేష్‌కలిసారు. ఈ సందర్భంగా ప్రభుత ్వం ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌తో వారు మాట్లాడుతూఅల్లూరి జిల్లాలో 5వ షెడ్యూల్డ్‌పాంతంలో గల ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం మరియు స్కూల్ అసిస్టెంట్లు పోస్టులను నాన్ షెడ్యూల్డ్ ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెంబర్ 187(తేదీ 10,12,2022) షిఫ్ట్ చేయబడిన పోస్టులను 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో కొనసాగించాలని ప్రవీణ్ ప్రకాష్ ను కోరినట్టు వారు తెలిపారు. జిఓ నెంబర్ 117 ప్రకారం ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం,స్కూల్ అసిసె ్టంట్ పోస్టులు షిఫ్ట్ చేయడం వలన ఈ ప్రాంతంలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందలు ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. అలాగే షెడ్యూల్డ్ ప్రాంతంలో 3 కిలో మీటర్లు పై బడి దూరం ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలల్లో విద్యార్థులు ఉన్నప్పటికీ స్కూల్ అసిసె ్టంట్లు పోస్టు తీసివేస్తున్నారని ఆయన దృష్టికి తీసుకువెళ్లినట్టు తెలిపారు. 5వ షెడ్యూల్డ్ ప్రాంతంలో గల ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం,స్కూల్ అసిస్టెంట్ పోస్టులను షెడ్యూల్డ్ ప్రాంతంలోనే కొనసాగించి షెడ్యూల్డ్ ప్రాంత విద్యాభివృద్ధికి తోర్పడాలని కోరినట్టు ఎస్‌టియు ఎపి ఎఎస్ఆర్ జిల్లా ప్రధానకార్యదర్శి గిడ్డి వరలక్ష్మి,గవర్నమెంట్ టీచర్స్ అసోషియేషన్ ఎఎస్ఆర్ జిల్లా అధ్యక్షులు మోరీ జాన్‌చగిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కుడుముల కాంతారావు,ఎస్‌టియు జిల్లా కోశాధికారి మాసాడి సోమినాయుడు,ఎస్టీ కమీషన్ మెంబర్ లిల్లీసురేష్ పేర్కొన్నారు. అలాగేఅల్లూరి జిల్లా పాడేరు ఏజెన్సీ పరిధిలో ఒక పిజి హెచ్‌ఎం,130 మంది ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంచ84 స్కూల్ అసిస్టెంట్లు పోస్టులను మైదాన ప్రాంతాలకు షిఫ్ట్ చేయకుండా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్‌కు కోరినట్టు యూనియన్ నాయకులు పేర్కొన్నారు.

## నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక తీవ్ర ఇబ్బందులు

### నిరుద్యోగ యువతను మోసం చేసిన వైసిపి ప్రభుత్వం: జిసిసి మాజీ చైర్మన్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఎంవివి ప్రసాద్ -బంగారుమెట్ట గ్రామంలో టిడిపి ఇదేంఖర్మ రాష్టానికి కార్యక్రమం

పాడేరు,జనవరి4,ప్రభాతవార్త:



వైసిపి ప్రభుత్వంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు,ఉద్యోగాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని ప్రతీ ఏడాది జాబ్ క్యాలెండర్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి ఎన్నికల్లో మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరుద్యోగులను,అన్ని వర్గాల ప్రజలను మోసం చేసారని తెలుగుదేశ: పార్టీ రాష్ట్ర కార్యదర్శి,మాజీ జిసిసి చైర్మన్ ఎంవివి ప్రసాద్ విమర్శించారు. బుధవారం పాడేరు మండలం వనుగుపల్లి పంచాయితీ బంగారుమెట్ట గ్రామంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,తెలుగుదేశం పార్టీ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అధ్యక్షతన ఇదేంఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా బంగారుమెట్ట గ్రామంలో ప్రతీ ఇంటికీ వెళ్లి వైసిపి ప్రజా వ్యతిరేక విధానాలను అవగాహన కల్పిస్తూ ఇదేంఖర్మ రాష్ట్రా_నికి సంబందించిన కరపత్రాలను దేశం పార్టీ నాయకులు అందజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగాహాజరైన టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వైఎస్ జగన్ తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసారని ప్రసాద్ ఆరోపించారు. వైసిపి ప్రభుత్వంలో అభివృద్ధి జాడే లేదన్నారు. రాష్ట్రంలో గుంతలు పడి అధ్వాన్నంగా ఉన్న రహదారులను సైతం మరమ్మత్తులను చేపట్టలేని పరిస్థితుల్లో ప్రభుత్వం ఉందన్నారు. విద్యార్థులు ఉన్నత విద్యల్లో ఉత్తీర్ణులై ఉద్యోగాలు రాక నిరుద్యోగులుగా మారి ఆర్ధికంగా ఇబ్బందలు పడుతున్నారని రాష్ట్ర కార్యదర్శి ఎంవివి ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు మాట్లాడుతూ వైసిపికి బుద్ది చెప్పడానికి రాష్ట్ర ప్రజలంతా ఎప్పుడు ఎన్నికలు వస్తాయో అంటూ ఎదురు చూస్తున్నారని నాగరాజు అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటి పడి విధ్వంసాలు,దాడులు,అక్రమ నిర్భందాలు చేస్తూ ప్రజల ఆగ్రహానికి ప్రభుత్వం గురౌతుందన్నారు. రాష్ట్రంలో ఎప్పుడు ఎని ఏనకలు పెట్టినా తెలుగుదేశం ప్రభంజనంలో వైసిపి కొట్టుకుపోతుందని బొర్రా నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రూరల్ జిల్లా అధికార ప్రతినిధి,సీనియర్ నాయకులు కొట్టగుల్లి సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్ర ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని సుబ్బారావు అన్నారు. పంచాయితీలకు వచ్చిననిధులు సైతం ప్రక్కదారి పట్టించి పంచాయితీల అభివృద్ధి లేకుండా పంచాయితీలను నిర్వీర్యం చేసారని వైసిపి ప్రభుత్వంపై కొట్టగుల్లి సుబ్బారావు తీవ్ర స్థాయిలో ద్వజమెత్తారు. మహిళలకు భద్రత లేకుండా ఉందని ,విద్యార్థుల ఫీజులు,నిత్యవసర సరుకుల ధరలు పెంచి సామాన్య ప్రజలకు ఆర్థిక ఇబ్బందులు తీసుకువచ్చారని రూరల్ జిల్లా అధికార ప్రతినిధి కొట్టగుల్లి సుబ్బారావు అన్నారు. ప్రజలు రానున్న ఎన్నికల్లో బుద్ది చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్రంలో రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమే నంటూ సుబ్బారావు జోష్యం చెప్పారు. మాజీ జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చినతర్వాత మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. ఎక్కడ చూసినా మహిళలపై అత్యాచారాలు,దాడులు జరుగుతున్నాయని ఆమె ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో వైసిపికి బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్ధంకావాలని కాంతమ్మ పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుమహిళా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్రా విజయరాణి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు బాకూరు బాలరాజు,ఉల్లిరామరావు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కిముడు నారాయణ నాయుడు,గెమ్మిలి బాలన్న,బొడ్డేటి వరలక్ష్మి,మర్ల మణి,బట్టినేని చిన్నయ్య,మాసాడమచ్చే,కొండబాబు,రేగం కాంతమ్మ,దూసూరి వరహాలమ్మ గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు నగర క్రీడాకారులు

గాజువాక, జనవరి 4, ప్రభాతవార్త.



గాజువాక చినగంట్యాడ అమరావతి పార్కులో న్యూ ఏపీ కిక్ బాక్సింగ్ సంఘం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపిక కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా కిక్ బాక్సింగ్ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కరణంరెడ్డి నర్సింగరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూఢిల్లీలో ఫిబ్రవరి నెల 11నుండి 13వ తేదీ వరకు తల్కటోరా ఇండోర్‌స్టేడియంలో జరగబోయే జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు విశాఖపట్నం నుండి 70మంది క్రీడాకారులు ఎంపికయ్యారని వారందరికీ అభినందనలు తెలుపుతూ ప్రతి రోజు కోచ్లు ద్వారా సాధన చేసి పోటీలలో గెలుపొందాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గంటా నూకరాజు, అమరావతి పార్కు సెక్రటరీ రమేష్, కిక్ బాక్సింగ్ సంఘం వైస్ ప్రెసిడెంట్ డి.ప్రేమ్‌కుమార్, సెక్రటరీ సతీష్, సీహెచ్ హరినాథ్‌రెడ్డి, కర్రసాము శ్రీనివాస్, యర్రయ్య, జీసీఎస్ వర్మ, క్లబ్ ఆర్గనైజర్స్ మాస్టర్ సన్నీ, వెంకీ, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమంలో టీడీపీ నాయకుల నిరసన

గాజువాక, జనవరి4, ప్రభాతవార్త.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రారంభించిన ఇదేమి కర్మ మన రాష్టానికి కార్యక్రమంలో భాగంగా కుప్పంలో రోడ్ షోలను పోలీసులు అడ్డుకొని వైసీపీ ప్రభుత్వం అర్ధంపర్ధం లేని జీఓలను తీసుకువచ్చి చంద్రబాబు రోడ్‌షోలకు వస్తున్న అశేష ప్రజాధరణను చూసి ఓర్వలేక ఏం చెయ్యాలో దిక్కుతోచక పోలీసులతో అడ్డుకొని రాష్ట్రములో అరాచకాన్ని సృష్టిస్తున్నారని ఈ రాక్షస పాలన పోవాలని చంద్రబాబు పాలన రావాలని మద్దతుగా పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబూదేశాలతో పారిశ్రామిక ప్రాంతం 7వార్డుల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన తెలిపారు. కార్యక్రమంలో కాకి పోలిరెడ్డి, నీలాపు జోగి, మజ్జి సోమేష్, మజ్జి మాలినాయుడు, శ్రీలక్ష్మి, చంద్రశేఖర్, డొప్ప సన్యాసిరావు, నక్క లక్ష్మణ్‌రావు, రామ్మోహన్‌నాయుడు, రాజమణి, దుర్గారావు, కామరాజు, కైలస్‌శ్రీను, కార్యకర్తలు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి వైసీపీ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు.

## రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన

గాజువాక, జనవరి4, ప్రభాతవార్త.



నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణ కొరకు విశాకపట్నం సిటీ పోలీస్ వినూత్న ప్రయత్నం చేస్తున్నారు. దీనిలో భాగంగా ప్రజలలో రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించుటకు దృశ్య శ్రావణ సాధనాలను ఉపయోగిస్తున్నారు. బుధవారం గాజువాక పోలీస్ స్టేషన్ పరిధి పాత గాజువాక కూడలి 400బస్టాప్ పరిసర ప్రాంతంలో గాజువాక ట్రాఫిక్ సీఐ ఆర్.సత్యనారాయణరెడ్డి, ఎస్సై అప్పలనాయుడు ఆధ్వర్యంలో దృశ్య శ్రవణ పరికరం అమర్చబడిన సుప్ర వాహనం సహాయంతో ఇది వరకు మన నగరంలో సంభవించిన రోడ్డు ప్రమాదాలుకు సంభందించిన సీసీ కెమెరాలలో రికార్డు అయిన వీడియో క్లిప్స్‌ను ప్రదర్శించి, రోడ్డు ప్రమాదాలలో వాహనదారు చేసే తప్పిదాలు, వాటిని మనం ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవడం వలన అరికట్టగలము వంటి విషయాలను వివరించారు.

## నూతన పింఛన్ల లబ్ధిదారులకు త్వరితగతిన నగదు పంపిణీ చేయాలి: నాగిరెడ్డి





గాజువాక, జనవరి4, ప్రభాతవార్త.

ఇటీవల ముఖ్యమంత్రి అధికార యంత్రాంగాన్ని క్షేత్రస్థాయి పరిశీలన జరిపించిన పిదప మంజూరు చేయించిన నూతన ఫించను లబ్దిదారులకు నేటి నుండి నగదు పంపిణీ చేయాలని ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. టీఎన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన గ్రామ రధసారధులు, వాలంటీర్లు, సచివాలయం సిబ్బందితో నియోజకవర్గ పరిశీలకులు బొడ్డేటి ప్రసాద్ సమక్షంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముందుగా కొత్త ఫించనదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఫించన్ మంజూరు ప త్రం, నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వారం రోజుల్లో ప్రతీ సచివాలయం కన్వీనర్, గ్రామ రధసారధులు పర్యవేక్షణలో లబ్దిదారుని ఇంటికి వెళ్లి ఫించను అందజేయాలని సూచించారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, భూపతిరాజు సుజాత, బొడ్డు నరసింహపాత్రుడు, రాజాన రామారావు, గుడివాడ అనూష, ఇమ్రాన్, వార్డు ఇంచార్జిలు దామా సుబ్బారావు, ధర్మాల శ్రీనివాస్, డీసీఎంఎస్ చైర్మన్ పల్లా చినతల్లి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలకు మెడికల్ కిట్లు పంపిణీ

రాజవొమ్మంగి, జనవరి 4, ప్రభాతవార్త



రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద యంపిపి గోము వెంకటలక్ష్మి అధ్యక్షతన బుధవారం రాజవొమ్మంగి ఐసిడియస్ ప్రాజెక్టు అధికారిణి మణెమ్మనఅధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లుకి మెడికల్ కిట్లు పంపిణీ జరిగింది. అంగన్‌వాడీ వర్కర్లుకి కిట్లను సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, యంపిడిఓ బాపన్నదొర పంపిణీ చేసారు. అంగన్వడీ కేంద్రాలు వచ్చే చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు ప్రథమ చికిత్సకు 11 రకాల మందుల కిట్టు ఉపయోగపడుతుందని సిడిపిఓ అన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, జెడ్‌పిటిసి వడుగుల జ్యోతి, వైస్‌యంపిపిలు సప్పా సత్యచంద్రరాణి, జుర్రా రాజేశ్వరి, యంపిటిసిలు ఆవుగడ్డ నిర్మలాదేవి, కనిగిరి గంగదుర్గ, సుంద్రు లోవలక్ష్మి, కోసూరి చిన్నాలమ్మ, మీనవల్లి సుబ్బారావు, కానెం అచ్చియ్యమ్మ, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, గొల్లపూడి రమణి, లక్ష్మీదుర్గ, తొంటా ఆదిరాజు, సవిరాల చంద్రుడు, మిరియాల గణిలక్ష్మి, కించు వెంకటలక్ష్మి, పెద్దిరాజు, జుర్రా జాన్‌బాబు, సూపర్‌వైజర్లు అరుణలత, అన్నపూర్ణ, నాగజయలక్ష్మి, అమ్మాజీ, అమ్మిరాజు, అంగన్‌వాడీ వర్కర్లు పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గ శాసనసభ్యులు

విశాఖపట్నం, జనవరి 4 (ప్రభాతవార్త)



సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావు మొదటిరోజు మామిడిలోవ పంచాయతీ గల పెద్దదబ్బందలో గడపగడపకు 296 ఇళ్లు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలన కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అర్హత ఉన్నత ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్తకంఠంతో చెప్పడం జరిగింది. కాలనీలో, గ్రామంలో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులను అడిగి అడుగగా పెద్ద దబ్బంది సచివాలయం పరిధిలో గల ఎస్సీ కాలనీ, బీసీ కాలనీ, పెద్ద దబ్బందిలో రెండవరోజు అవంతి శ్రీనివాసరావు దృష్టిలో దీర్ఘకాలిక సమస్యలు పెట్టారు. దబ్బంద వివిధరకాల రెవెన్యూ భూములను అంతర్గత జోన్‌లో పెట్టడం వలన రైతులు చాలా ఇబ్బందులు పడుతూ మా అవసరం నిమిత్తం



క్రయవిక్రయాలు చేసుకోవడానికి ఎలాంటి అవకాశం లేదు. దీనిని గ్రీన్ జోన్‌నుంచి తొలగించాలని ముక్తకంఠంతో చెప్పడం జరిగింది. ఎస్సీ, బీసీ కాలనీల్లో ఇంటింటి కొళాయిలు నిర్మాణం చేపట్టాలని, ఎస్సీ, బీసీ కాలనీలో గల సామాజిక భవనం నుంచి ప్రాథమిక పాఠశాల వరకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని, ఎస్సీ కాలనీ ప్రభుత్వం ఇచ్చిన 30 కాలనీ ఇళ్ల స్థలాలు ఉన్నాయని, అవి పనికిరాని పరిస్థితిలో ఉన్నాయని, బాగు చేసుకునే నిమిత్తం హౌసింగ్ స్కీం ఇప్పించాలని, అప్పికొండ ఎంకన్న తోట నుంచి ఆర్‌ఎంబి రోడ్డు వరకు కల్వర్టు నిర్మాణం చేపట్టాలని, సమస్యలు పరిష్కారం కు సంపూర్ణ హామీ ఇచ్చిన అవంతికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, ఆయా పదవుల్లో ఉన్నవారు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆఫీసులు పాల్గొన్నారు.

## సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పద్మజ దంపతులు

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్, పద్మజ దంపతులు బుధవారం సింహాచలంలో శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ సిబ్బంది సాంప్రదాయంగా వంశీని స్వాగతం పలికారు. అంతరాలయంలో అర్చకులు అష్టోత్తర శతనామావళి పూజ నిర్వహించి, తీర్థప్రసాదములు అందజేశారు. కప్ప స్తంభం ఆలింగనం అనంతరం గోదాదేవి సన్నిధిలో హారతి తీసుకున్నారు. వివరిగా మండపంలో ఆశీనులైన వంశీకృష్ణ దంపతులకు





నాదస్వర వాయిద్యాలతో, వేద పండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వాదం చేశారు. వంశీ మాట్లాడుతూ దేవుని కరుణ కటాక్ష, కృపలతో స్వామి వారి దయతో అందరూ సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. ట్రస్ట్ బోర్డు మెంబర్లు శ్రీదేవి, దినేష్‌రెడ్డి, చందు యాదవ్, ఆలయ సిబ్బంది ఆనంద్‌కుమార్, కనకరాజు, నాయుడుతో పాటు వైసిపి నాయకులు విష్ణుమూర్తి, చొక్కర శేఖర్, శ్రీధర్ పాల్గొన్నారు.







విశాఖ పార్లమెంట్ ఇన్‌చార్జ్ మత్తుకుమిల్లి శ్రీభరత్‌కు నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్న టిడిపి నాయకులు (ప్రభాతవార్త, విశాఖపట్నం)

## అర్హతే ప్రమాణికంగా సంక్షేమ పథకాలు అమలు

### -కొత్త వైఎస్సార్ పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 14, 24, 25, 26, 42, 43, 44,45,46,55 వార్డులకు సంబంధించి అర్హులైన 629 మందికి కొత్త వైఎస్సార్ పింఛన్లు పంపిణీ కార్యక్రమం అక్కయ్యపాలెం, సాది ఖానా కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ



సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు పాల్గొని ఆయన చేతుల మీదుగా అర్హులకు పింఛను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో అర్హులైన వారందరికీ పారదర్శకంగా, ఎవరి ప్రమేయం లేకుండా, కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మేనిఫేస్టోలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని, గతంలో పింఛన్ మంజూరు కావాలంటే పింఛన్ తీసుకుంటున్న వారిలో ఎవరో ఒకరు చనిపోతే గాని కొత్త వారికి ఇచ్చేవారు కాదని నేడు అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్ అందిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నిజాయితీగా అహర్నిశలు



కష్టపడుతున్న మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి అండగా మీరు అందరూ నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, జీవిఎంసి జోనల్ కమిషనర్లు ఆర్‌జివి కృష్ణ, విజయలక్ష్మి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనుక్, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపల్లి గోవింద్, కార్పోరేటర్లు సేనాపతి అప్పారావు, కె.అనిల్‌కుమార్ రాజు, సాడి పద్మావతి, ఆళ్ల లీలావతి శ్రీనివాస్, పి.ఉషశ్రీ, కె.వి.ఎన్.శశికళ, ఎపిడిలు పద్మావతి, దుర్గాప్రసాద్, వార్డు అధ్యక్షులు పీలా వెంకటలక్ష్మి, జివి.రమణి, పైడి రమణ, కె.పి.రత్నాకర్, సీనియర్ నాయకులు, రాష్ట్ర డైరెక్టర్లు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, సచివాలయం కన్వీనర్లు, కార్యకర్తలు, సిటలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు కొత్త పెన్షన్లు పంపిణీ

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి ఆధ్వర్యంలో టిఎన్ఆర్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన కొత్త పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర అదనపు కార్యదర్శి మరియు 86వ వార్డు ఇన్‌చార్జ్ దామా సుబ్బారావు చేతుల మీదుగా లబ్ధిదారులకు నగదు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గాజువాక ఇన్‌చార్జ్ తిప్పల దేవన్‌రెడ్డి, జోనల్ కమిషనర్, వార్డు అధ్యక్షులు మెడికల్ బాబు, సచివాలయ సిబ్బంది, వార్డు కన్వీనర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

## టేబుల్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



దేవరపల్లి మండలం తారువలోని డిప్యూటీ సిఎం క్యాంపు కార్యాలయంలో ఎపి పంచాయతీరాజ్ డిప్లొమా ఇంజనీర్ల అసోసియేషన్ స్టేట్ సభ్యులు పంచాయతీరాజ్ శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడుని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం 2023 డైరీ, టేబుల్ క్యాలెండర్‌ను ఉపముఖ్యమంత్రి



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కె.రవీంద్ర, ప్రధాన కార్యదర్శి బి.రత్నప్రసాద్, ఆర్గనైజేషన్ సెక్రటరీ అన్యం రాంబాబు, సెక్రటరీ ఎస్.మురళీకృష్ణ, విశాఖ జిల్లా అధ్యక్షులు డిఎస్‌కె ప్రసాద్,కార్యదర్శి పిఆర్ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది ప్రజల్లో మమేకం కావాలి : కె.కె.రాజు

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



వార్డు, సచివాలయ సిబ్బంది ప్రజల్లో మమేకం కావాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. ఈ మేరకు బుధవారం 49వ వార్డు పరిధి ఎ.ఎస్.ఆర్.నగర్ తదితర మురికివాడలలో కార్పోరేటర్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ అల్లు శంకరరావుతో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా కె.కె.రాజు బుధవారం పర్యటించారు. ఈ మేరకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలుపై నేరుగా స్థానిక ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సచివాలయ పరితీరుపై ఆరా తీసిన ఆయన



సచివాలయ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అంతకు ముందు ఈ కార్యక్రమంలో పాల్గొన్న కె.కె.రాజు ఎఎస్ఆర్ నగర్ వద్దనున్న దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కె.కె.రాజు మాట్లాడుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాల విషయంలో ప్రజలకు అవినీతి రహిత పాలన ప్రజలకు చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేద ప్రజలకు చేయూతనిచ్చే విధంగా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ఆయా పథకాల అమలు తీరుపై



నిరంతర పర్యవేక్షణ ఉండాలనే ఉద్దేశ్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి రూపకల్పన చేశారని గుర్తు చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు ఆర్థిక భరోసా కల్పించే విధంగా పెన్షన్ పెంపుకు శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, ఉపాధి, ప్రతి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. ముఖ్యంగా ప్రతి పేద, మధ్యతరగతి పిల్లలకు విద్య చేరువ కావాలనే లక్ష్యంతో వారి తల్లిదండ్రులకు అమ్మఒడి పథకం ద్వారా ఆర్థిక సాయం అందించడంతో పాటుగా ప్రభుత్వ పాఠశాలలో సాంకేతిక విద్యను విద్యార్థులకు అందించాలనే ఉద్దేశ్యంతో 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా సచివాలయాల ద్వారా ప్రజలకు అందుతున్న సేవలకు సంబంధించి నేరుగా పర్యవేక్షించే విధంగా సచివాలయ కన్వీనర్‌ను నియమించినట్లు వెల్లడించారు. ప్రజల శ్రేయస్సుకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ ఫలాలు, సేవలు ప్రతి గడపకు చేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఎన్.రవికుమార్, ఐ.రవికుమార్,రాయుడు, శ్రీను, నూకరాజు, ఢిల్లీరావు, ఆదిరెడ్డి, శ్రీను, కమలకుమారి, చంద్రశేఖర్, పావని, రామకృష్ణ, ప్రశాంత్, రాజేష్, నాగరాజు, శ్రీరాములు, బి.శంకర్, మున్నా, బి.నాయుడు, సీనియర్ నాయకులు, చిరంజీవి, రామరెడ్డి, షేక్ బాబ్జీ, గురువోజీ, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస మోహన్ కార్స్ నూతన వ్యాపార ప్రారంభోత్సవం

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

విశాఖపట్నం మద్దిలపాలెం వద్ద శ్రీనివాస మోహన్ కార్స్ నూతన వ్యాపార ప్రారంభోత్సవం తెట్ల శ్రీనివాస్‌రెడ్డి, మోహన్, రాఘవులు అధినేతలుగా మొదలు పెట్టిన వ్యాపారం ప్రారంభోత్సవంకు ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ మారిటైం బోర్డు చైర్మన్ శ్రీ కాయల వెంకటరెడ్డి, మేనేజింగ్ పార్టనర్ కెవిఆర్ ఎస్టేట్స్ కాయల సూరారెడ్డి పాల్గొన్నారు. తొలుత వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి రిబ్బన్ కటింగ్ చేయడం జరిగింది. వెంకటరెడ్డిగారు మాట్లాడుతూ వ్యాపారానికి మొదటి అడుగు నమ్మకం, నమ్మకంగా కష్టపడి పని చేసే ఏదైనా సాధించవచ్చు అని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో కర్రి మురళీకృష్ణరెడ్డి, సాడి కేషన్‌రెడ్డి, సాడి శివరెడ్డి,సత్తి వీరరాఘవరెడ్డి, పివి సూరిరెడ్డి, పడాల దేవరెడ్డి, గురునాథ్ రెడ్డి, పులగం శ్రీనివాస్, మాత శ్రీనివాస్, మణికంఠరెడ్డి, పి.వి.హరి, మల్లిడి వెంకట కృష్ణరెడ్డి, జి.శివకుమార్, పలువురు డీలర్లు పాల్గొన్నారు

## నవ్యాంధ్ర న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కొయ్య హరిహరరెడ్డి

### సంఘం నూతన సంవత్సర-2023 క్యాలెండర్ ఆవిష్కరణ

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



నవ్యాంధ్ర న్యాయవాదుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా విశాఖపట్నంకు చెందిన ప్రముఖ న్యాయవాది కొయ్య హరిహరరెడ్డి ఎన్నికయ్యారు. విశాఖ జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీహాల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన అధ్యక్షతన న్యాయవాదుల-2023 నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులందరికి ఈ నూతన సంవత్సరం అన్ని మేలులు చేకూర్చాలని, అందరికి శాంతి, సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని కొయ్య హరిహరరెడ్డి ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడిగా ఎన్నికైన కొయ్య ప్రసాదరెడ్డి ఏడాదికాలంగా ఈ పదవిలో కొనసాగుతారు. ఉత్తరాంధ్ర పలాస నియోజకవర్గం పట్టభద్ర లొదభద్ర గ్రామానికి చెందిన కొయ్యప్రసాదరెడ్డి న్యాయవాదిగా బార్ అసోసియేషన్‌లో కొనసాగుతూ సమైక్యాంధ్ర ఉద్యమ కాలంలో రాష్ట్ర న్యాయవాదులందరిని ఒక తాటిపైకి తెచ్చి ఉద్యమాన్ని బలంగా నిర్వహించడంలో ఆయన కీలకపాత్ర పోషించారు. హైకోర్టు బెంచ్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామన్నారు. ఈ విషయమై ఇప్పటికే రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి వినతిపత్రం సమరి ్పంచినట్లు తెలిపారు. రాష్ట్రంలోని న్యాయవాదులకు ఇళ్ళస్థలాలు, జీవితబీమా, పెన్షన్ వంటి సంక్షేమ కార్యక్రమాలు చేపడతామని రాష్ట్ర అధ్యక్షుడు కొయ్య హరిహరరెడ్డి తెలిపారు.

## సంగీత హృదయాలను మీటిన గాయని సివి రాజేశ్వరి మధురగానం

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



నారీ-భేరీ సారధ్యంలో ఎవి కృష్ణారావు ఆశీస్సులతో నిర్వహించిన గాయనీ 'సి.వి.రాజేశ్వరి నోట-భానుమతి పాట శీర్షికన అలనాడు గాయనీ భానుమతి ఆలపించిన సినీ గీతాలను సినవి రాజేశ్వరి సహచర గాయకులు ఫణిభూషన్, సత్యానంద్, తనాగేశ్వరరావులతో మధురంగా ఆలపించారు. డాబాగార్డెన్స్‌లో గల అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాయనీ సి.వి.రాజేశ్వరి ఆలపించిన మధురగీతాలతో ప్రేక్షకులు సంగీతలోకంలో విహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఉపకులపతి జిఎస్ఎన్ రాజు, గౌరవఅతిధిగా లీడర్‌దినపత్రిక అధినేత వివి.రమణమూర్తి, ఎయు రిజిస్ట్రార్ వి.కృష్ణమోహన్ ,ప్రత్యేక ఆహ్వానితులుగా కొణతాలరాజు, ప్రముఖ ఆధ్యాత్మికవేత్తఎం.వి.రాజశేఖర్,చెన్నా తిరుమలరావు,మెలోడి సత్యనారాయణ,సన్‌మూర్తి,అభినవ ఘంటసాల డిసిటిఒ ఎ.వి.నాగేశ్వరరావువ్యాఖ్యాత భీశెట్టి వెంకటేశ్వరరావు,గాయనీమణులు భాగ్యలక్ష్మి, శైలజామీరజ్, నగరానికి చెందిన పలువురు ప్రముఖులు, అధిక సంఖ్యలో సంగీత ప్రియులు పాల్గొన్నారు.

## హెటిరో కంపెనీకి 55 మంది గీతం విద్యార్థుల ఎంపిక

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగంలో ఎమ్మెస్సీ ఆర్గానిక్, ఎనలిటికల్ ఆఖరి సంవత్సరం విద్యార్థులను బి.ఫార్మశీ విద్యార్థులను ప్రముఖ ఔషధ పరిశ్రమ హెటిరో డ్రగ్స్ ప్రైవేట లిమిటెడ్ ఎంపిక చేసుకుందని గీతం కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ ఎస్.వంశీకిరన్ తెలిపారు బుధవారం నిర్వహించిన ప్రాంగణ నియామకాలలో పెద్దఎత్తున 50 మంది ఎమ్మెస్సీ విద్యార్థులు, 5గురు బి.ఫార్మశీ విద్యార్థులు హెటిరో సంస్థలో క్వాలిటీ ఎనలిస్ట్, క్వాలిటీ కంట్రోలర్ ఉద్యోగాలకు ఎంపిక కావడం విశేషం అని పేర్కొన్నారు. విద్యార్థులకునమూనా ఇంటర్వ్యూలు, నిరంతర శిక్షణ ప్రాంగణ నియామకాలలో ఎంపిక కావడానికి ఉపయోగపడిందని కెరీర్ ఫుల్‌ఫిల్‌మెంట్ సీనియర్ మేనేజర్ ప్రభమహంతి తెలిపారు. కాగా విద్యార్థులను గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్‌ప్రొఫెసర్ ఎం.బాలకుమార్, గీతం స్కూల్ ఆఫ్ ఆఫ్ ఫార్మశీ డీన్‌డాక్టర్ రామారావు, సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ బి.శ్రీనివాసరావు అభినందించారు.

## విశాఖ డెయిరీకి ఆడారి లాభాలదారి..!

### ఆడారి తులసీరావు - విశాఖ డెయిరీ

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త




ఈ రెండు పేర్లనూ విడిగా వినలేం.. చూడలేం.. విశాఖ డెయిరీతో దశాబ్దాల తరబడి అనుబంధం పెనవేసుకుపోయిన జీవితం ఆడారి తులసీరావుది.. ఆయన ఆ మహాసంస్థకు 1986 నుంచి చైర్మన్‌గా ఉన్నారు. పేరుకే చైర్మన్ అయినా ఆయన అక్కడ అన్నీ.. ఆయనే పాడి రైతు ఆయనే అక్కడ పని చేసే కార్మికుడు.. ఉద్యోగి.. ఆ సంస్థ ఆయన సర్వస్వం.. ఆయనే విశాఖ డెయిరీకి మూలస్తంభం..! ఆడారి తులసీరావు నేతృత్వంలో విశాఖ డెయిరీ సాగించిన ప్రయాణం సువర్ణాధ్యాయం. 1986లో తులసీరావు చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టే నాటికి విశాఖ డెయిరీ సహకార రంగంలో నడుస్తున్న ఓ చిన్న సంస్థ.. అప్పటికి దాని పాల సేకరణ సామర్థ్యం ఏడు వేల లీటర్లు.. తులసీరావు స్ఫూర్తిదాయక నాయకత్వంలో ఆ సంస్థ అయిదు లక్షల లీటర్ల సేకరణ లక్ష్యాన్ని అధిగమించి ఒక మహాసంస్థగా అవతరించింది. ఇది అంత సులభంగా సాధ్యపడిన విజయం కాదు. దీని వెనుక తులసీరావు అవిశ్రాంత కృషి ఉంది. కట్టుదిట్టమైన చర్యలతో.. నిరంతర ప్రణాళికలతో ఆయన చేసిన కృషి అద్భుతాలను సృష్టించింది. అలాగే 1986 నాటికి పదకొండు కోట్ల రూపాయలుగా ఉన్న వార్షిక టర్నోవర్ పదిహేను వందల కోట్లకు చేరింది. ఈ అభివృద్ధితో విశాఖ డెయిరీ ఖ్యాతి ఉత్తరాంధ్రను దాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తానికి విస్తరించింది. పాలసేకరణ..సరఫరా వంటి సహజ కార్యకలాపాలను మించి తులసీరావు నేతృత్వంలో విశాఖ డెయిరీ తన కార్యకలాపాలను మరింతగా విస్తరించింది. పెరుగు.. వెన్న.. నెయ్యి.. రోజ్ మిల్క్.. లస్సీ.. కోవా.. ఇలా పాల ఉత్పత్తులకు సంబందించి ఎన్నో రకాల కొత్త ప్రొడక్ట్స్‌ను తయారు చేసి డెయిరీ లాభాలను ఇబ్బడి ముబ్బడిగా పెంచడంలో చైర్మన్ తులసీరావు కృషి అనన్యసామాన్యం. ఉత్పత్తి సామర్థ్యం పెంపు తదితర అంశాలలో నైపుణ్య అభివృద్ధి కోసం ఆయన విదేశాల నుంచి యంత్రసామగ్రిని తెప్పించారు. ఈ రంగంలో అభివృద్ధి కోసం ఆయన అలుపెరగకుండా అధ్యయనాలు చేస్తూనే ఉండేవారు. పాడి రైతులు.. పాల సరఫరాదారులు.. ఉద్యోగుల అభ్యున్నతి కోసం తులసీరావు నేతృత్వంలో విశాఖ డెయిరీ ఎన్నో కార్యక్రమాలను చేపట్టింది. పాల ఉత్పత్తిదారులు.. ఉద్యోగుల విద్య,.ఆరోగ్య సంక్షేమ ట్రస్టును ఏర్పాటు చేసి ఉత్పత్తిదారులు.. ఉద్యోగుల పిల్లల విద్య.. ఆరోగ్య అవసరాలను ఎప్పటికప్పుడు పరిరక్షిస్తూ.. పర్యవేక్షిస్తూ వచ్చారు. ఈ చర్యకు ఉత్పత్తిదారులు.. ఉద్యోగుల జీవితాల్లో వెలుగు నింపివారు సంస్థ అభ్యున్నతి కోసం మరింతగా శ్రమించేలా బాటలు వేసింది. అత్యాధునిక వైద్య సేవలు అందేలా విశాఖలో కృషి ఆస్పత్రి స్థాపించారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో గృహ వసతి కూడా సమకూరింది. అక్కడితో ఆగకుండా ఇతర రంగాలకు కూడా సేవలను విస్తరిస్తూ రిజర్వాయర్లు.. నీటి టాంకులు.. బోర్ వెల్స్ ఏర్పాటు చేయడమే గాక కేజిహెచ్ అభివృద్ధికి నిధులు సమకూర్చి అక్కడ తమ ఉత్పత్తిదారులు.. ఉద్యోగుల కుటుంబాలకు అత్యవసర చికిత్సలు అందేలా ఏర్పాట్లు చేశారు. సబ్బవరం ప్రాథమిక కేంద్రంలో కూడా ఇదే రకమైన సదుపాయాలు చేశారు. ఇలాంటి నిరంతర.. నిర్విరామ కృషితో విశాఖ డెయిరీ ఒక మహాసంస్థగా ఆవిర్భవించడానికి ఆడారి తులసీరావు చేసిన కృషి నిరుపమానం.. స్ఫూర్తిదాయకం..!

## భయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



విశాఖ టీడీపీ కార్యాలయంలో బుధవారం విలేకర్ల సమావేశంలో టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యురాలు వంగలపూడి అనిత మాట్లాడుతూ భయానికి బ్రాండ్ అంబాసిడర్‌గా జగన్ ఉన్నారని, పిరికి తనానికి పాస్‌ఫోటో తీసుకుంటే వైఎస్ జగన్ అనిపిస్తుందని, జనాల్లోకి వెళ్లాలంటే భయ పడుతున్నారని, పరదాల మాటున జగన్ సభలు నిర్వహిస్తున్నారని, సిఎం సభల్లో నల్లరంగు, పసుపురంగు, బట్టలు కనపడకూడదు అంటున్నారని, ఎందుకు ఇంత భయం, చివరికి బెదిరించి జనసమీకరణ చేస్తున్నారని అన్నారు. చివరికి రాజమండ్రి సభకు డ్వాక్రా మహిళలకు మరుగుదొడ్డి సమస్య వస్తే డ్రైపర్ వేసుకునిమీటింగ్‌కు రావాల్సిందేనని హుకుం జారీ చేస్తున్నారని, ఇది అవమానకరమన్నారు. కందుకూరు సంఘటన దురదృష్టకరమన్నారు. కానీ గుంటూరులో మాత్రం వైసిపి కుట్ర కనిపిస్తుందని అన్నారు. అందుకే ఈ సంఘటన మీద సిబిఐ విచారణ జరిపించాలని అన్నారు. జీఓ ఇచ్చిన మరుచటి రోజే రాజమండ్రిలో ఇరుకు సందులో సిఎం జగన్ రోడ్‌షో చేయచ్చా అని ప్రశ్నించారు. సిఎంకు సలహాదారులు పనికిమాలిన సలహాలు ఇస్తున్నారని అన్నారు. జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి ఐదుగురు చనిపోతే మద్యం నిషేదించారా అన్నారు. కచ్చులూరులో బోటు ప్రమాదంలో మృతి చెందారని పర్యాటక ప్రయాణాలు ఆపేశారా, మరి ఎందుకు సభలకు ఆంక్షలు పెడుతున్నారు. సిఎం జగన్ భయపడుతున్నారు అనడానికి కుప్పంలో పోలీస్ చర్యలే నిదర్శనమన్నారు. ఈ రాష్ట్రంలో సిఎం జగన్ సభలు జరపడానికి, టిడీపీ నేతలు అరెస్ట్‌కు పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంతలక్ష్మి, రాష్ట్ర మహిళా అధికార ప్రతినిధి ఈతలపాక సుజాత, కార్యదర్శి నక్కపద్మ తదితరులు పాల్గొన్నారు.

## గీతం దంత కళాశాలల ఉద్యోగి పదవీ విరమణ

జగదాంబ, జనవరి 4, ప్రభాతవార్త



గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో విశాఖ నగరంలోని పలు ప్రాంతాలలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాలకు సంచార దంత వైద్య శాలకు రథసారధిగా 36 సంవత్సరాలుగా సేవలు అందించిన గుత్తుల శాంతారామ్ బుధవారం పదవీ విరమణ చేసారు. ప్రజా వైద్య శిబిరాలు విజయవంతంగా నిర్వహించడంలో జి.శాంతారమ్ వైద్య బృందాలకు ఎంతో సహాయకరంగా నిలిచారని బుధవారం నిర్వహించిన వీడ్కోలు సభలో దంత వైద్యకళాశాల వైద్యులు డాక్టర్ రవిశంకర్, డాక్టర్ ప్రభాకర్, ఎం.వి.పి రామారావు, దంత వైద్యకళాశాల సిబ్బంది అభినందించారు. జి.శాంతారామ్ దంపతులను గీతం వైద్య కళాశాల వైద్యులు, సిబ్బంది తదితరులు ఘనంగా సన్మానించారు.

## 'బూడి'పై లేనిపోని వ్యాఖ్యలు చేస్తే ఊరుకోం..!

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త



ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడుపై టీడీపీ మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలపై వైసీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని గాదిరాయి గ్రామంలో వైసిపి నాయకులు పర్రె రామునాయుడు ఇంటి వద్ద ఎంపిపి పెదబాబు, మండలపరిషత్ ఉపాధ్యక్షులు తాళపురెడ్డి వెంకట రాజారాం, జెడ్పీటిసి కిముడు రమణమ్మ విలేకర్లతో మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గాన్ని ఉపముఖ్యమంత్రి ఎంతో అభివృద్ధి చేస్తుంటే రామానాయుడుకు కనబడలేదా అని ప్రశ్నించారు. రోడ్లు బాగోలేవని, పింఛన్లు రేషన్‌కార్డులు, అందడం లేదని, ఇళ్ల నిర్మాణాలు జరగలేదనడం కింతలి నుంచి ఘాట్‌రోడ్ జంక్షన్ వరకు జరిపిన పాదయాత్రలో రామానాయుడు అనడం హాస్యాస్పదమన్నారు. మండలంలో రూ.37 కోట్లతో 14 బిటి రోడ్లు, రూ.46 కోట్ల 14 లక్షలతో జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి ఇంటికి కుళాయిలు, రూ.6 కోట్ల 89 లక్షల ఎన్ఆర్‌జిఎస్ నిధులతో గిరిజన ప్రాంతాలలో తారు రోడ్లు, రూ.34 కోట్లతో ప్రభుత్వ భవనాలు నిర్మించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఘాట్‌రోడ్డు జంక్షన్ నుంచి కింతలి వరకు రూ.48 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపామన్నారు. ఇన్‌చార్జి పదవి కోల్పోవడంతో ఇంతగా అభివృద్ధి జరుగుతున్నా లేదంటూ రామానాయుడు వ్యాఖ్యానిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. విశాఖ నుంచి నియోజకవర్గానికి చుట్టపుచూపుగా వస్తున్న రామానాయుడు అలుపెరగని సేవ చేస్తున్న బూడి మత్యాలనాయుడును విమర్శిస్తే ఊరుకోబోమన్నారు.

## శిక్షణతో ఉపాధికి నిచ్చెన

### -నిరుద్యోగ నిర్మూలనే జగనన్న ప్రత్యేకత : నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

శిక్షణతోనే ఉపాధికి నిచ్చెన వేయవచ్చుని అదే జగనన్న నిరుద్యోగ నిర్మూలన ప్రత్యేకతని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె పాత జైల్‌రోడ్డు, ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో శిక్షణ పొందిన 40 మందికి ఉద్యోగ కల్పనా కార్యక్రమంలో ఎపి ఎస్ఎస్‌డిసి ఎండి, సిఇఓ ఎస్.సత్య న్నారాయణతో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ శిక్షణతోనే ఉపాధికి నిచ్చెన వేయవచ్చుని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర నిరుద్యోగ సమస్య లేకుండా ప్రతి ఒక్కరికి ఉద్యోగ కల్పనతో పాటు స్వయం ఉపాధి కల్పించేందుకు స్కిల్ హబ్ పేరిట ప్రతి నియోజకవర్గంలో స్కిల్ హబ్ సెంటర్‌ను ప్రారంభించడమే కాకుండా పార్లమెంట్లకు ఒక స్కిల్ కాలేజీని, రాష్ట్రంలో రెండు స్కిల్ యూనివర్శిటీలను స్థాపించి ఎంతో మంది యువతి యువకులకు శిక్షణ ఇచ్చి వారి ఉన్నతికి కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్ఎస్‌డిసి అడ్వైజర్ శ్రీధర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉమెన్స్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

That **Anil Kumar Sharma, S/o.Suraj Sharma,** resident of Door No.115/56, Behind Vipin House, North Mada Street, Vadapalani, Chennai-26, availed housing loan in December, 2012 from **LIC Housing Finance Limited, Visakhapatnam Branch in Loan Account No.711500000717** by creating of equitable mortgage of site an extent of 200 sq.yds., or 167.22 sq.mts., Plot No.216, Vuda Approved Layout named as **"Lakshmi Manohara Gardens",** L.P.No.14/2011, Covered by S.no.12/3A of Jaggarajupeta Village, Gajuwaka, Visakhapatnam which was purchased from Sri. **Vattikuti Gandhi Radhakrishna, rep. by GPA M/s. STBL Projects Limited** and by deposit of **Original Sale Deed Doct. No.49/2012, dated 09-01-2012** registered in Sub-Registrar Office, Gajuwaka, Visakhapatnam in **LIC Housing Finance Limited, Visakhapatnam Branch.**

The said borrower closed the loan in **June, 2022** when our office took steps for return of the deposited original sale deed to the borrower in transportation of the documents from stock holding to the Back Office at Visakhapatnam, the **Original Sale Deed doct. No. 49/2012, dated 09-01-2012** was lost during transit and our office intimated the same to the borrower on **05-12-2022** and they have given their consent to proceed further in issuing of Lost of Document Certificate along with certified copy of the document and paper publication.

It is to inform to the general public if any body found the lost document i.e., Original Sale Deed which was lost in transit, please return the same within seven days from the date of this public notice, after waiting seven days our office will proceed in issuance of lost of document certificate.

**Date : 04.01.2023 LIC Housing Finance Limited,**
**Place : Visakhapatnam Visakhapatnam Branch**

## రోడ్ల నాణ్యతలో లోపం ఉంటే ఉపేక్షించేది లేదు : జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త**

రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం ఉంటే ఉపేక్షించేది లేదని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ఇంజనీరింగ్ అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్లను సూచించారు. బుధవారం ఆయన విఐపి రోడ్డు, సర్క్యూట్ హౌస్, వాల్తేరు క్లబ్ రోడ్డును థర్డ్ పార్టీ కంట్రోల్ బోర్డ్ నిపుణులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్ల నిర్మాణంలో నాణ్యత లోపం ఉంటే ఉపేక్షించేది లేదని, నాణ్యతలో రాజీ లేకుండా పని చేయాలని అధికారులను ఆదేశించారు. రోడ్ల పరిశీలనలో భాగంగా తారు నాణ్యత, రోడ్డు మందం ఏ విధంగా కొలుస్తారో అడిగి తెలుసుకున్నారు. నిర్మించిన రోడ్డు శాంపిళ్లను ఎంత పరిమాణంలో తీస్తారో, ఏ ల్యాబ్‌కు పంపిస్తారు, రిపోర్ట్ ఎన్ని రోజుల్లో వస్తుందో క్వాలిటీ కంట్రోల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రోడ్ల ఎత్తు పల్లాలను ఏ విధంగా కొలమానం చేస్తారో ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతే కాకుండా థర్డ్ పార్టీ కంట్రోల్ బోర్డ్ నియమ నిబంధనల ప్రకారం క్వాలిటీ సర్టిఫికేట్‌ను జారీ చేయవలెనని తెలిపారు. తార్ రోడ్ యొక్క మందం 40 మీటర్లు ఉందా లేదా అని తవ్వి స్వయంగా పరిశీలించి, రోడ్డు నిర్మాణంలో నాణ్యత, నిర్ణయించిన రోడ్డు కొలతలలో తేడా ఉన్నా పరిమాణాన్ని బట్టి సంబంధిత కాంట్రాక్టర్ బిల్లు నుండి తగ్గించడం జరుగుతుందని, అటువంటివారిని బ్లేక్ లిస్టులో పెట్టబడుతుందని తెలిపారు. అనంతరం మూడవ జోన్ పోలమాంబ గుడి ఎదురుగా ఇఎన్‌టి హాస్పిటల్ రోడ్లో నూతనంగా నిర్మిస్తున్న అర్బన్ ప్రాథమిక హెల్త్ సెంటర్‌ను పరిశీలించి ఇటుక, కాంక్రీట్ నాణ్యత, స్టీల్ రాడ్ యొక్క గేజ్ మొదలైనవి పరిశీలించారు. కాంక్రీట్ క్వాలిటీ కలిపే విధానాన్ని స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. ఈ పర్యటనలో ప్రధాన ఇంజనీరు రవికృష్ణ రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు శ్యాంసన్ రాజు, రామ్మోహన్ రావు, గోవిందరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు రమణ, శ్రీనివాస్, ఉప కార్యనిర్వహక ఇంజనీర్ సత్యనారాయణ, అసిస్టెంట్ ఇంజనీరు శ్రీనివాస్, క్వాలిటీ కంట్రోల్ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు బీసీ జాగృతి సాధికారిత సదస్సు



**మాధవధార, జనవరి 4 ప్రభాతవార్త**

ఏపి బీసీ వెల్ఫేర్ జెఏసి ఆధ్వర్యంలో బీసీల జాగృతి -సాధికారిత అంశంపై గురువారం నగరంలోని బీచ్‌రోడ్‌లోని ఓ హెూటల్లో సదస్సు నిర్వహిస్తున్నట్టు సంగం రాష్ట్ర కార్యదర్శి డా.హనుమంతు లక్ష్మణరావు పేర్కొన్నారు. జెఏసి రాష్ట్ర అధ్యక్షులు అంగిరేకుల అదిశేషు సభాధ్యక్షత వహిస్తారన్నారు. దీనికి ముఖ్యఅతిధిగా వాణిజ్య పన్నుల విభాగం విశ్రాంత ఉప కమిషనర్ టి.శివశంకర్ పాల్గొంటారన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా సురక్ష ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ డా.బొడ్డేపల్లి రఘు పాల్గొని ప్రసంగిస్తారన్నారు. బీసీల సర్వతో ముఖాభివృద్ధికి భవిష్యత్ కార్యచరణ ప్రణాళికపై చర్చిస్తామన్నారు. బీసీల వెనుకబాటుకు గల కారణాలు, వాటిని అధిగమించేందుకు సూచనలు మేధావులు పేర్కొంటారన్నారు. పి.వెంకటరావు, పద్మశ్రీ కె.సూర్యారావు, ఆచార్య ఎం.ముత్యాలనాయుడు, బి.ఆనందయ్యా పాల్గొంటారని సంగం కార్యదర్శి డా.హనుమంతు లక్ష్మణరావు తెలిపారు.

## ముగిసిన జనసేన క్రీడా పోటీలు



**చోడవరం, జనవరి 4 ప్రభాతవార్త**

జనసేన పార్టీ యువశక్తి కార్యక్రమంలో భాగంగా 3,4 జనవరి చోడవరం పట్టణంలో చోడవరం నియోజకవర్గం ఇన్‌చార్జ్ పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో చోడవరం, మాడుగుల నియోజకవర్గాల వాలీబాల్ పోటీలు జరిగాయి. 30 టీములు పోటీ పడగా మొదటి స్థానంలో పిఎస్ పేట రెండవ స్థానంలో గుమ్మల పాడు మూడవ స్థానంలో గుల్లిపల్లి నిలిచాయి. విజేతలకు నగదు బహుమతులుగా రూ.8000, 5000, 3000, వంతున పివిఎస్ఎన్ రాజు అందించారు. ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన సహాయ సహకారాలు అందిస్తానని తెలియచేశారు. పార్టీ నాయకులు గూనూరు ములునాయుడు, మైచర్ల నాయుడు, డిఎస్ నాయుడు, అల్లం రామ అప్పారావు, తుమ్మపాల రమేష్, నాగులాపల్లి శ్రీను, దేవరపల్లి శంకర్, బొబ్బిలి నాయుడు, సుంకర చరణ్, కోరుకొండ అచ్చిబాబు, బంటు రాము నాయుడు, మాడుగుల నాయకులు గంట్ల వరాహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ యువనేత శీతంశెట్టి సీతారామ వెంకట రత్తిరెడ్డి



**దేవీపట్నం జనవరి 4 ప్రభాతవార్త**

చంద్రబాబు నాయుడు సభలకు వస్తున్న జన సందోహాన్ని చూసి జగన్ రెడ్డి బెదిరిపోతూ అడ్డుకునేందుకు జీవోలు తీసుకురావడం సిగ్గుచేటని రంపచోడవరం నియోజకవర్గం టిడిపి యువ నేత శీతంశెట్టి వెంకటరత్తి రెడ్డి ఎద్దేవా చేశారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు సభలకు లక్షలాదిమంది ప్రజలు ప్రభంజనంలా తరలివస్తుంటే ఓర్వలేని వైసిపి ప్రేరిత తోపులాటలు తొక్కిసలాటలు చేయించి తప్పుడు సంకేతాలను సృష్టిస్తుందని ఆరోపించారు. కందుకూరు గుంటూరులలో చంద్రబాబు నాయుడు సభలో జరిగిన అపశ్రుతులకు కేవలం పోలీసులు ప్రభుత్వ వైఫల్యమైన అన్నారు. ఒకవైపు ప్రజలు లక్షలాదిగా తరలివస్తుంటే రక్షణ కల్పించాల్సిన పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఇందుకు కారణం అన్నారు. నేడు చంద్ర బాబుకు వస్తున్న ఆదరణతో తాడేపల్లి పీఠం కదులుతుందన్నారు. జగన్మోహన్ రెడ్డి సభలకు వాలంటరీ ద్వారా ప్రజలను తోలుతుంటే వారు గోడలు దూకి వెళ్లిపోతే దృష్టికి వచ్చిందని అన్నారు. చంద్రబాబు సభలు రోడ్ షోలతో పాటు జనవరి 26న జరిగే యువనేత లోకేష్‌బాబు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్రలో భాగమే జీవో అని అన్నారు. 1861 ఆక్ట్ జీవోను వెంటనే రద్దుచేసి ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను కొనసాగిస్తూ చంద్రబాబు నాయుడు రోడ్ షోలకు సభలకు పోలీసులు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జరుగుతున్న స్వామి వారి వాహన సేవలు

**నక్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త**



అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాస అధ్యయన ఉత్సవాలలో భాగంగా ఉదయం రాత్రి వాహన సేవలో ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయం ఆలయంలో నిత్య కార్యక్రమంలో పూర్తి చేసిన తర్వాత ధనుర్మాస ఉత్సవములలో భాగంగా స్వామివారి ఉత్సవ మూర్తులను పెద్ద పల్లకీలోనూ, గోదాదేవి అమ్మవారి ఉత్సవ మూర్తులను పల్లకిలోనూ అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోదాదేవి అమ్మవారి సన్నిధిలో అమ్మవారి ధనుర్మాస వ్రత మహోత్సవంలో భాగంగా తిరుప్పావైలోని ముప్పత్తు మూవర్ అమరర్కు, 20వ పాశురంతో ప్రత్యేక నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహించారు. స్వామివారి అధ్యయన ఉత్సవంలో భాగంగా మూడో రోజు ఉదయం రాత్రి అధ్యాపక స్వామి సంకల్ప పల్లి రామ గోపాల కృష్ణమాచార్యులు వారాయండే సేవా కాలం చేస్తుండగా ఆలయ అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు పీసపాటి వెంకట శేషాచార్యులు భాగవతం గోపాల ఆచార్యులు నందూరి వెంకట రాజగోపాల్ ఆచార్యులు ఆధ్వర్యంలో హంస వాహనంపై స్వామి వారి తిరువీధి సేవా కార్యక్రమం జరిగింది. ఆలయంలో స్వామివారికి నీరాజన మంత్రపుష్పములు తీర్థ గోష్టి ప్రసాద్ వినియోగం జరిగింది. దేవస్థానం సిబ్బంది సందీప్ మహేష్ టీటీడీ విజిలెన్స్ చెందిన రమణ గ్రామానికి చెందిన ప్రముఖ పండితులు గొట్టుముక్కుల గాయత్రి దేవి రేజేటి శింగరా చార్యులు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## పేదల మేలు కోరే వ్యక్తి జగనన్న



**ఎస్.రాయవరం, జనవరి 4, ప్రభాతవార్త**



రాష్ట్రంలోని పేదలు బడుగు బలహీన వర్గాల మేలు కోరే ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి జగనన్న అని పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబూరావు అన్నారు. బుధవారం లింగరాజుపాలెం పంచాయితీ పరిధిలోని గోకులపాడు గ్రామంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు స్థానిక మహిళలు హారతులు పట్టి స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ నవరత్నాలు పథకం ద్వారా ప్రతి ఒక్క పేదవారికి అర్హులకు ప్రభుత్వ పథకాలు వర్తింపచేస్తున్నామని ఆయన తెలిపారు. గ్రామంలో గల సమస్యలపై స్థానికులు వివరించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తిమ్మాపురం సర్పంచ్ కర్రి సత్యనారాయణ, పార్టీ సీనియర్ నాయకులు నూకి నాయుడు, పెద ఈశ్వరరావు, మండగొడుల రమణ, సింహాద్రి, శ్రీను, బాబ్జి, గణేష్, అధికారులు, సచివాలయ, వాలంటీర్ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ అందించడమే జగనన్న లక్ష్యం



**రంపచోడవరం, జనవరి 4 ప్రభాతవార్త**

ఏజెన్సీలోని అన్ని గ్రామాలలో అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందని రంపచోడవరం శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో రంపచోడవరం మండలం, మారేడుమిల్లి మండలాలకు సంబంధించిన జగనన్న కొత్త పింఛన్లు రూ.2500 నుండి రూ.2,750 పెంచిన పింఛన్లు పంపిణీ కార్యక్రమానికి రంపచోడవరం శాసనసభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. రంపచోడవరం శాసనసభ్యులు నాగులపల్లి ధనలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నవరత్నాలు పథకంలో భాగంగా జగనన్న పింఛన్ కానుక అర్హులైన వారందరికీ మంజూరు చేయడం జరిగిందని ఆమె అన్నారు. మారేడుమిల్లి మండలం రంపచోడవరం మండలాలకు చెందిన పింఛన్‌దారులకు శాసన సభ్యురాలు నాగులపల్లి ధనలక్ష్మి, రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సల్ ఎంపీపీలు జడ్పిటిసిలు సర్పంచుల చేతులు మీదుగా వివిధ రకాలైన పింఛనులకు సంబంధించిన డబ్బులు అందజేశారు. కర్రి పాపారాయుడు, ఎంపీపీలు బంధం శ్రీదేవి, సార్ల లలిత, కే ఆనంద్, జడ్పిటిసిలు పండ్ల వెంకటలక్ష్మి, గొర్లె బాలాజీ బాబు, వైస్ ఎంపీపీలు కొమ్మిశెట్టి బాలకృష్ణ, పండ కుమారి, లక్కోండ రవికుమార్, తుంబుడు లతా, ఎంపీడీవోలు ఎం.వి.ఆర్ కుమార్‌బాబు, వైవి రమణమూర్తి. రంపచోడవరం తహశీల్దార్ పి వెంకటేశ్వరరావు, రంపచోడవరం సర్పంచ్ మంగ బొజ్జయ్య, రెండు మండలాలకు సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు కో ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జి.మాడుగులకు నెలకు సామాజిక పెన్షన్ రూపంలో ఇచ్చే సొమ్ము రూ.1.83 కోట్లు

### మొత్తం పెన్షన్లు 6,603 -వీటిలో కొత్తగా మంజూరు అయినవి 310



**జి.మాడుగుల, జనవరి 4 ప్రభాతవార్త**

వైఎస్సార్ పెన్షన్ కానుక కింద ఒక్క జి.మాడుగుల మండలానికి నెలకు కోటి 83 లక్షల రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తుందని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. జి.మాడుగుల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం పెన్షన్ వారోత్సవ కార్యక్రమంలో భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని నూతన పెన్షన్ దారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం నేడు పెన్షన్ పెంపును అమలు చేశారని చెప్పారు.

## జీఓ.1ను ఉపసహరించుకోవాలి : సీపీఎం



**ముంచంగిపుట్టు, జనవరి 4 ప్రభాతవార్త**

పి.భీమరాజు (మండల కార్యదర్శి) మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన బావ ప్రకటన స్వేచ్ఛను హరించే విధంగా జీఓ.1 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయడంపై ముంచంగిపుట్టు సిపిఎం పార్టీ మండల కమిటీ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి జీఓ నెం.1 తీసుకువచ్చిందని పోలీసులకు సర్వాధికారులు కట్టబెట్టడం ప్రజాస్వామ్యం వ్యవస్థకు ప్రమాదమని పోరాడి సాధించుకున్న పౌర హక్కులను అణచి వేస్తుందని సిపిఎం పార్టీ ఆరోపించారు. హక్కుల కోసం ఆందోళనలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం పోలీసులు యంత్రాంగం అణచి వేస్తుందని ముందస్తు అరెస్టులు చేస్తుందని నిరసనలు తెలియజేసే హక్కు ప్రభుత్వం నిషేధిస్తుం దని అన్నారు. జీఓనెం.1ను రద్దు చేయాలని లేకుంటే పార్టీలు, ప్రజాసంఘాలు కార్మిక సంఘా లు, పౌర హక్కు సంఘాలతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాంఅని ప్రభుత్వానికి హెచ్చరిక చేస్తున్నామన్నారు. వైస్ ఎంపీపీ సత్యనారాయణ, లక్ష్మీపురం సర్పంచ్ కే.త్రినాథ్, గిరిజన సంఘం మండల కార్యదర్శి ఎం.ఎం శ్రీను, సిఐటియు సీనియర్ నాయకులు ఎస్.గాసిరం దొర పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తాను : జోన్-2 జోనల్ కమిషనర్



**పీఎం పాలెం, జనవరి 4 ప్రభాతవార్త**

మధురవాడ ఇటీవల అంతర్గత బదిలీలలో భాగంగా జీవీఎంసీ జోనల్ కమిషనర్లు బదిలీలు అయ్యారు. అందులో భాగంగా అనకాపల్లి జోన్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.కనకమాలక్ష్మి జోన్-2 కమిషనర్‌గా బదిలీ అయ్యారు. బుధవారం జోన్-2 కమిషనర్‌గా కె.కనకమహాలక్ష్మి బుధవారం సాయంత్రం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్ప గుచ్ఛాన్ని అందచేసి జోన్-2 సిబ్బంది స్వాగతం పలికారు. కనక మహాలక్ష్మి మాట్లాడుతూ జోన్-2లో ఉన్న సమస్యలను, అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. జోన్-2 అసిస్టెంట్ కమిషనర్ పి.రమేష్, సుపటిండెంట్ అప్పలరాజు, వాటర్ వర్క్స్ డి.ఈ శ్రీహరి, ఆర్.ఐలు ఎం.రాజు, బి.రమేష్, బి.ప్రదీప్, ఏ.పి.డి గంగాధర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పార్చ్మెంట్ కాఫీలు దళారులకు విక్రయించి మోసపోకండి

### కాఫీ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ గిరిజనులకు సూచన



**చింతపల్లి జనవరి 4 ప్రభాతవార్త**

గిరిజనులు పండిస్తున్న కాఫీ పార్చ్మెంట్, కాఫీ గుల్ల, పండ్లను దళారులకు తక్కువ ధరలకు అమ్మకాలు చేపట్టి దళారుల చేత గిరిజనులు మోసపోవద్దని పాడేరు కాఫీ అసిస్టెంట్ డైరెక్టర్ అశోక్ అన్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశాల మేరకు బుధవారం చింతపల్లి వారపు సంతలో దళారులు కొనుగోలు చేస్తున్న వ్యాపార సముదాయాల చెంతకు సందర్శించి కాఫీ వ్యాపారస్తులకు హెచ్చ రించారు. అనంతరం వారపు సంతకు తరలివచ్చిన గిరిజనులను ఉద్దేశించి ఆయన మాట్లాడు తూ గిరిజనులు పండిస్తున్న కాఫీ పండ్లను పాడేరు ఐటిడిఏ సహకారంతో గిరిజన సహకార సంస్థ, ఏకో పల్పింగ్ కాఫీ సంస్థల ద్వారా ప్రతి గ్రామంలో కొనుగోలు చేపట్టడం జరుగుతుందని ఇప్పటికే మండలంలోని అన్నవరం, లోతుగడ్డ జంక్షన్, చింతపల్లి, రేపు లంబసింగి వారపు సంత లతో పాటు లోతుగడ్డ, తాజంగి, చిత్రలగొప్పు ముఖ్య కూడలిలో కాఫీ కొనుగోలుపై కాఫీ లైజన్ వర్కర్స్, ఫీల్డ్ కన్సల్టెంట్స్ విస్తృతంగా ప్రసారం నిర్వహిస్తున్నామన్నారు. కాఫీ ఏఈఓ జి.అప్పల నాయుడు, మండలానికి చెందిన కాఫీ లైసెన్ వర్కర్స్, ఫీల్డ్ కన్సల్టెంట్స్ పాల్గొన్నారు.

## నిర్బంధాల మధ్య పాడేరు ఐటీడీఏలో మహాధర్న విజయవంతం

### ప్రజా సంఘాల ఐక్యవేదిక నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు : కన్వీనర్ కూడా రాధాకృష్ణ



**పాడేరు, జనవరి4,ప్రభాతవార్త**

నిర్బంధాల మధ్య మహాధర్నా పాడేరు ఐటీడీఏలో విజయవంతం జరిగిందని, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ, కో-కన్వీనర్ ప్రభుదాసు పేర్కొన్నారు. బుధవారం తలపెట్టిన చలో ఐటిడిఏ, మహాధర్న భగ్నం చేయడానికి అనేక కుయుక్తులు పన్నారని, తెల్లారి ఐదు గంటల నుండి పోలీసులు ప్రతి ఆశ్రమ హాస్టల్స్ కాలేజీల వద్ద పోలీసులు పహారా కాస్తూ గిరిజన విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేసినా మహాధర్న విజయవంతంగా జరిగిందన్నారు. బుధవారంకు 17 రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నప్పటికీ కనీసం ప్రభుత్వం గాని అధికారులు గానీ గిరిజన ప్రాంతంలో ఉన్న ఎమ్మెల్యేలు, ఎంపీలుగాని స్పందించకపోవడం చాలా దుర్మార్గమని వారన్నారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ గత 17 రోజులుగా పాడేరు ఐటీడీఏ ఆవరణంలో దీక్షలు కొనసాగుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం స్పందించకపోవడంతో మహా ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని, మహాధర్నకు ఎన్ని కుయుక్తులు పన్నినా ఉద్యమాన్ని ఆపలేకపోయారని సురేంద్ర అన్నారు. పాడేరు ఐటిడిఏ పీవో రోణంకి సరెండర్ చేసేంతవరకు ఉద్యమం ఆపేది లేదని వారు హెచ్చరించారు. పాడేరు ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణను రక్షించడం కోసం, అమాయక గిరిజన ఉద్యోగులను బలి చేయడం సరికాదని వారి సస్పెండ్ తక్షణమే ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పాలిక లక్కు, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఫణీంద్ర, రాజశేఖర్, ఏఐటియూసీ నాయకుల అమర్, జీవన్ కృష్ణ, హిళా సంఘం నేతలు కంబిడి లతకూమరి, కెజియారాణి, స్వరూప, రవణమ్మ, ప్రజా సంఘాల వేదిక నాయకులు చిన్నరావు, వరల్ బాబు, టి చిరంజీవి, పి ప్రకాష్, బత్తిరి నరేష్, జాన్ వెస్లీ గిరిజన సంఘం నాయకులు రాందాస్ పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యధిక సామాజిక పెన్షన్ ఇస్తున్నది జగనన్నే

### పింఛన్ వారోత్సవాల కార్యక్రమంలో ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మి



**పాడేరు, జనవరి4,ప్రభాతవార్త**

దేశంలోనే అత్యధిక మొత్తంలో పెన్షన్ సొమ్ములను అందిస్తున్న ఏకైక వ్యక్తి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పెన్షన్ వారోత్సవాల కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యులు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంతకుముందు ఎన్నడూ చూడని విధంగా రూ.2,750 నుంచి పదివేల రూపాయలు వరకు సామాజిక పెన్షన్ అందిస్తున్న రాష్ట్రం ఏదైనా ఉందని అంటే అది కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి పునరుద్ఘాటించారు. ఎంపీపీ రత్నం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచులు ఎంపిటీసీలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో.ను తక్షణమే ఉపసంహరించు కోవాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అప్పలనర్స డిమాండ్



**పాడేరు, జనవరి4,ప్రభాతవార్త**

రాష్ట్రంలో రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి.వో.ను తక్షణమే ఉపసంహరించుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) జిల్లా కమిటీ కార్యదర్శి పి.అప్పలనర్స డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఈ జి.వో. తీసుకొచ్చిందని సిపిఐ(ఎం) అభిప్రాయపడుతున్నదని పోలీసులకు సర్వాధికారాలు కట్టబెట్టడం ప్రజాస్వామ్య వ్యవస్థకే ప్రమాదమని పోరాడి సాధించుకున్న పౌరహక్కుల్ని ఏ పేరుతో అణచివేసినా సిపిఐ(ఎం) వ్యతిరేకిస్తుందన్నారు. కందుకూరు, గుంటూరు ఘటనలను ఆసరా చేసుకొని రాష్ట్ర, మున్సిపల్, పంచాయితీ రోడ్‌లలో సభలు, ర్యాలీలు, రోడ్‌షోలు నిషేధించడం అప్రజాస్వామికమని రాష్ట్ర ప్రభుత్వం రోడ్‌షోలు, ర్యాలీలు నియంత్రించే జి.వో.ను ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం) డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రజాతంత్రవాదులు, అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌరహక్కుల సంఘాలు, న్యాయకోవిదులు దీన్ని వ్యతిరేకిస్తూ ముందుకు రావాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి అప్పలనర్స పిలుపు నిచ్చారు.

## పాడి రైతుల ఆశా జ్యోతిని కోల్పోయాం: డైరెక్టర్ రెడ్డి రామకృష్ణ



**నక్కపల్లి, జనవరి 4 ప్రభాతవార్త**

ఆంధ్రా కురియన్, రాజకీయ పార్టీలకతీతంగా రైతులతో పాటు ఉత్తరాంధ్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు మృతి విశాఖ డెయిరీకి, పాడిరైతులకు, తీరని లోటు, ఆయన పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని తన ప్రగాఢ సంతాపంలో తెలిపారు. ఈ మేరకు బుధవారం రాత్రి తుని యూనిట్ చినదొడ్డిగళ్ళు బీసీసీ నందు డైరెక్టర్ రెడ్డిరామకృష్ణ ఆధ్వర్యంలో మండలంలోని మాజీ ఎంపీపీ బొల్లం సూర్య చలపతి రావు(బాబ్జి), నక్కపల్లి మండల వైస్ ఎంపిపి వెలగా ఈశ్వరరావు, ఎంపిటిసిలు బచ్చల రాజు, తోట సత్తిబాబు, వెల్లంకి కాసుబాబు, న్యాయంపూడి సర్పంచ్ రెడ్డి వర హాలు, రాజమండ్రి యూనిట్ మేనేజర్ వీర్రాజు, తుని యూనిట్ మేనేజరు శ్రీను, తుని యూనిట్ డెయిరీ సిబ్బంది, పాడి రైతులు, అధ్యక్షులు సంస్థల సిబ్బంది అందరూ వారిపవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుని పార్థిస్తూ వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు.

## కన్వీనర్లు వాలంటీర్లు సమన్వయంతో పనిచేయాలి

### ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరాలి -విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు : ఉపముఖ్యమంత్రి బూడి



**మాడుగుల జనవరి 4 ప్రభాతవార్త**

వాలంటీర్లు పార్టీ కన్వీనర్లు సమన్వయంతో పనిచేసే ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటికి చేరవేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మూడు ముత్యాలనాయుడు ముఖ్యంగా ఎవ రికి ఇవ్వలేని గౌరవం అధికారం ముఖ్యమంత్రి జగనన్న వాలంటీర్లకు అప్పగించారని ఈ నేప థ్యంలో విధి నిర్వహణలో జాగ్రత్తగా ఉంటూ పని చేయాలని చెప్పారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తప్పవని వాలంటీర్లను బుధవారం, మాడుగుల, చీడికాడల్లో వేర్వేరుగా నిర్వహించిన వాలంటీర్ల విధి విధానాలపై సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు సుదీర్ఘ ప్రసంగం చేశారు. వాలంటరీ వ్యవస్థ ద్వారా సొంత గ్రామాల్లో సేవా చేసే భాగ్యం కల్పించిన సీయం జగన్ అలోచన విధానం ఆచరణీయమన్నారు. వార్డు కన్వీనర్లు ప్రభు త్వ పథకాలు లబ్దిదారులకు వివరించాలని ద్వారా పార్టీ ప్రభుత్వ ప్రతిష్ట పెంచాలని సూచించారు. నియోజకవర్గ సమన్వయ కర్త ఉరుకొటి అప్పారావు కూడా మాట్లాడారు. మాడుగుల ఎంపిపి వి.రామధర్మజ, జడ్పిటిసి కే రమణమ్మ, మండల ఉపాధ్యక్షులు కే శ్రీనివాసు, మండల అధ్యక్షుడు టివి రాజారాం, ఎండిఓ మీనాకుమారి, ఓఎస్‌డి ఎం. పోలినాయుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ కొండలరావు, మాడుగుల పట్టణ వైసిపి అధ్య క్షుడు బి.శ్రీనివాసరావు, తదితరులతోపాటు మాడుగుల మండలం చెందిన ఎంపిటీసీలు, సర్పం చులు సహకార సంఘ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు నాయకులు వాలంటీర్లు కన్వీనర్లు పాల్గొ న్నారు. ఉప ముఖ్యమంత్రిని శాలువతో సత్కరించారు. చీడికాడలో జెడ్పీటీసీ జానకి, ఎంపిపి జయమ్మ, ఎంపిడిఓ, మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, నాయకులు వాలంటీర్లు, కన్వీనర్‌లు పాల్గొన్నారు.

## వేచలంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి



**మాడుగుల జనవరి 4 ప్రభాతవార్త**

దేవరాపల్లి మండలం వేచలం గ్రామంలో టిడిపి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు మాట్లాడుతూ చంద్రబాబుకు ప్రజల నుంచి పెరుగు తున్న మద్దతుకు భయపడి వైకాపా ప్రభుత్వం చీకటి జీవోలతో పర్యటనలను అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ దుర్మార్గాలని ప్రజలందరూ గుర్తించాలని అన్నారు. తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ఆదరణ వైకాపా ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తుందని అన్నారు. ఇన్‌చార్జి పివిజి కుమార్, మండల తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్సార్ పెన్షన్ కానుక



**భీమునిపట్నం, జనవరి 4, ప్రభాతవార్త**

జననేత ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల్లో భాగంగా మాట తప్పని మడమ తిప్పన వ్యక్తిగా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాస రావు ఆదేశాలు మేరకు భీమిలీ జోన్ జీవీఎంసీ 2వ స్థానిక బొగ్గు రోడ్ సచివాలయంలో కొత్తగా మంజూరైన వికలాంగుడు పెన్షన్ రూ.3000 అందజేస్తున్న సీనియర్ నాయకులు, సచివాలయం కన్వీనర్ బింగి హరి కిరణ్ రెడ్డి చేతులు మీదగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అడ్మిన్ కిషోర్, వెల్ఫేర్ సెక్రెటరీ కళ్యాణ్, వి.ఆర్.ఓ. రాము పాల్గొన్నారు.



## శ్రీభరత్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కోరాడ

**భీమునిపట్నం, జనవరి 4, ప్రభాతవార్త**

శ్రీభరత్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు. బుధవారం గీతం విద్యాసంస్థల అధినేత విశాఖ పార్లమెంట్ అభ్యర్థి మత్కుమిల్లి శ్రీభరత్‌ని వారింట్లో మర్యాదపూర్వకంగా కలిసి దుస్సాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం ఇచ్చి నూత సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన భీమిలి నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు తదితరులు ఉన్నారు.

## ఎంపీ ఎంవి.వి సత్యనారాయణ చేతుల మీదుగా మద్దిలో నూతన పెన్షన్ల పంపిణీ



**పద్మనాభం జనవరి 4 ప్రభాతవార్త**

విశాఖపట్నం జిల్లా పద్మనాభ మండలం మద్ది గ్రామపంచాయతీలో జగనన్న పెన్షన్ల పంపిణి కార్యక్రమము విశాఖ ఎంపీ ఎంవివి సత్యనారాయణ చేతుల మీదుగా మద్ది గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎంపీ మాట్లాడుతూ జగనన్న ఇస్తున్న పెన్షన్ అవ్వ తాతలకి ఈ వయసులో ఎంతో ఉపయోగపడుతున్నదని ఇచ్చిన మాట ప్రకారం త్వరలో రూ.3000 అవుతుందని ఇటువంటి సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి తప్ప ఎవరూ చేయలేరని తెలిపారు. ఎంపీ చేతుల మీదుగా పెన్షన్లు అందుకున్న లబ్ధిదారులు ఎంతో హర్షద్వానాలు తెలిపారు. ఈ పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పద్మనాభం ఎంపీపీ కే రాంబాబు మద్ది గ్రామ సర్పంచ్ బి.సత్యనారాయణ కనకల నాయుడు బి ఎర్నాయుడు నాయుడు వైఎస్ఆర్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర పైడి నాయుడు ఎం అప్పలనాయుడు కనకల అప్పలరాజు, తాలాడ పద్దు వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ భీమిలి జోనల్ కమీషనర్‌గా రాము బాధ్యతలు స్వీకరణ

**భీమునిపట్నం, జనవరి 4, ప్రభాతవార్త**

జీవీఎంసీ భీమిలి జోనల్ కమీషనర్‌గా బుధవారం మధ్యాహ్నం బి.రాము బాధ్యతలు స్వీకరించారు. మధురవాడ జోనల్-2 నుండి బదిలీపై వచ్చారు. ఇక్కడ సంవత్సరం, 6 నెలలు నుండి పని చేస్తున్నా ఎస్.వెంకటరమణ అనకాపల్లి జోన్-2కు బదిలీపై వెళ్ళారు. బాధ్యతలు స్వీకరించిన కమీషనర్ రాము స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జీవీఎంసీ 4 వార్డులోని సమస్యలపై దృష్టి సారిస్తానన్నారు.





నూతనంగా మంజూరైన పింఛన్లను రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ చేసిన దృశ్యం. సర్పంచ్ నేతలు జయ రత్న కుమారి, ఉప సర్పంచ్ వీసం అచ్చిరాజు, కొల్లాటి దుర్గాప్రసాద్, నానాజీ, కర్రీ బాబ్జి, అల్లాడ కొండబాబు, దేవరపు వెంకట సత్తయ్య ఈవో పీవీపీ రాజశేఖర్‌లు ఉన్నారు (నక్కపల్లి ప్రభాతవార్త)

## ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వాలంటీర్లు ప్రజల్లోకి తీసుకుకెళ్లాలి

### నర్సీపట్నం నియోజకవర్గ పార్టీ పరిశీలకులు మళ్ల విజయ్ ప్రసాద్

అనకాపల్లి/నర్సీపట్నం జనవరి 4(ప్రభాతవార్త

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వాలంటీర్లు ప్రజల్లోకి తీసుకుకెళ్లాలని నర్సీపట్నం నియోజకవర్గ వైసిపి పార్టీ పరి శీలకులు మళ్ల విజయ్ ప్రసాద్ అన్నారు. బుధవారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తీసుకువచ్చిన ఈ కన్వీనర్ల వ్యవస్థ బలోపేతమై ప్రజలకు మరింత చెరువుగా పని చేయాలని సూచించారు. పార్టీని గ్రౌండ్లెవెల్లోకి తీసుకువెళ్లే బాధ్యత ఉందన్నారు. పార్టీ తరపున జరిగే కార్యక్రమాలను, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారాన్ని ప్రజలకు అందించే బాధ్యత కన్వీనర్లు, గృహసారథులపైనే ఉంటుందన్నారు. ప్రజలకు అందిస్తున్న సుపరిపాలన గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కన్వీనర్లు, గృహసారథులకు ఈ బాధ్యత అప్పగించారని తెలిపారు. గొలుగొండ, నాతవరం, మాకవరపాలెం, నర్సీపట్నం మండలాలకు చెందిన వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడంపై

## టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ ఆగ్రహం

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని చంద్రబాబు, లోకేష్‌లకు వస్తున్న ప్రజాదరణను జగన్ తట్టుకోలేకపోతున్నారన్నారు. ప్రతిపక్షాలకు పెట్టిన నిబంధనలు జగన్ సభలకు వర్తించవా? అని జగన్ ఎన్ని జీవోలు తెచ్చి ఏం చేసిన సరే టీడీపీ ప్రజా యాత్రలు ఆపే ప్రసక్తేలేదని చంద్రబాబుకి జనాదరణ ఇంకా పెరుగుతూనే ఉంటుందన్నారు. నువ్వు తల్లకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు కుప్పం పర్యటన ఆపలేవు అన్నారు. కుప్పం పర్యటనకు వస్తున్న తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును పోలీసులు అడ్డుకోవడంపై టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ మండి పడ్డారు. రోజు రోజుకు ప్రజల్లో ప్రభుత్వంపై పెరుగుతున్న వ్యతిరేకత చంద్రబాబుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి జగన్‌కు వెన్నులో వణుకు మొదలైందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని అధికార మదంతో వ్యవహరిస్తున్న తీరును ప్రపంచం గమనిస్తోందన్నారు. ప్రతిపక్షనేత చంద్రబాబు తన నియోజకవర్గంలో పర్యటించేందుకు పోలీసుల ఆంక్షలేంటని తీవ్రంగా ప్రశ్నించారు. బండారు, వెలగపూడి, పల్లా, గండి బాబ్జి, కోరాడ రాజబాబు, కోళ్ల లలిత కుమారి తదితరులు పాల్గొన్నారు. అర్ధరాత్రి జిఓపై టీడీపీ నిరసన కార్యక్రమం చేపట్టింది. కుప్పంలో చంద్రబాబు నాయుడు రోడ్ షోను ఆపేందుకు విశ్వ ప్రయత్నాలు చేసిన పోలీసులు, జగన్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## ఘనంగా చంగల్రావుపేట క్రైస్ట్ చర్చ్ 75వ వార్షికోత్సవం

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త



చంగల్రావుపేట,క్రైస్ట్ చర్చ్ 75వ వార్షికో త్సవం ఘనంగా జరిగింది. 1948 జనవరి 4వ తేదీన ఈ క్రైస్ట్ చర్చ్ చంగల్రావుపేట లో ఏర్పాటు చేశారు. 75 వసంతాల వార్షి కోత్సవం సందర్భంగా బుధవారం చర్చిలో అశేష క్రైస్తవ అభిమానులు సంఘాలు పాల్గొని ఈ ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ, డాక్టర్ ఎన్ జైపాల్ కల్వరి యవాంజెలి కల్ ఫెలోషిప్ చెన్నై వారు పాల్గొ న్నారు. ఈ



కార్యక్రమానికి సభాధ్యక్షులుగా రెవరెండ్ విజయ్ కుమార్ వ్యవహరించారు. ఈ సందర్భంగా విజయ్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాలలో ఈ సంఘం క్రైస్తవులకు ఎన్నో సహాయ సహకారాలు అందించి క్రైస్తవుల అభివృద్ధికి చక్కని తోడ్పాటునిచ్చిందని చెప్పి చెప్పారు. ఈ సభలో ముఖ్య ప్రసంగికులుగా ఎన్ జైపాల్ తమ సందేశాన్ని ఇచ్చారు. క్రైస్తవులందరూ ఐకమత్యంతో ఉన్నప్పుడే నిజమైన క్రీస్తు సందేశానికి మనం ఇతరులకు ఇచ్చినట్టు అవుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ గొప్ప గొప్ప ముగింపులన్నీ చిన్న చిన్న ఆరంభాలు గానే మొదలయ్యాయని చరిత్ర చెబుతుందని, ఆ విధంగా 75 సంవత్సరాల క్రితం ఏర్పడిన ఈ సంఘం ఈరోజు ఎంత ఘనమైన స్థితిలో ఉందంటే దానికి ముఖ్య కార కులు ఆరోజు ఈ చర్చిని ప్రారంభించిన 12 మంది వ్యవస్థాపకుల కృషియని చెప్పారు. అసాధ్యం అనుకున్న పనిని ఎవరో ఒకరు సాధిస్తారని ఆ సాధించిన వారే చరిత్రలో మిగిలిపోతారని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని క్రీస్తు బోధనలు చెబుతున్నాయని ఆ విధంగా మనం ఆచరించినట్లయితే అదే నిజమైన క్రైస్తవమని, అదే దేవుడు చెప్పిన మార్గమని ఆ విధానమే మనల్ని పరలోకానికి తీసుకు వెళుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముందు 75 సంవత్సరాల చరిత్రను తెలి యజేసే విధంగా ఒక సావనీరును జాన్ వెస్లీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం ఈ చర్చిలో సేవలందించిన పాస్టర్ లందరికీ సన్మాన కార్యక్రమం చేశారు. యువత మంచి క్రైస్తవ గీతాలను మండపాక సునీల్ ఐజక్ నేతృత్వంలో ఆలపించడం జరిగింది. సభ క్రైస్ట్ చర్చ్ సంఘ కాపరి రెవరెండ్ ప్రేమ్‌కుమార్ ముగింపు ప్రార్థనతో ముగించబడింది. 36వ వార్డు కార్పొరేటర్ మాసిపోగు మేరీ జోన్స్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సభలో సంఘ ప్రెసిడెంట్ రెవరెండ్ విజయ్ కుమార్ సెక్రెటరీ వెంకటేశ్వరరావు రెవరెండ్ ప్రసాద్‌రావు ట్రెజరర్ జాకబ్ జార్జి ఎం విద్యాసాగర్ కే యం బి జై కుమార్ మండపాక ప్రసాదరావు బాలకృష్ణమ్మ లలిత జార్జి అధిక సంఖ్యలో క్రైస్తవ కుటుంబాలు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

### ఐఎఫ్ఎంఎ ఆధ్వర్యంలో నిర్వహించిన విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్‌లో

## అవార్డులు అందజేసిన ఎస్‌వికె సినీ నిర్మాత, ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విశాఖ ఫిల్మ్ ఫెస్టివల్‌ను అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం రాం నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ, సినిమా నిర్మాత వంశీకృష్ణ యాదవ్ పాల్గొని, కాంతారా సినిమాకు ఉత్తమ సౌండ్ మిక్సింగ్ అవార్డ్‌ను సజయ్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ తెలుగులో ఉత్తమ చిత్రాలు, నటీనటులకు, ఆర్టిస్టులకు, గాయకులకు అవకాశం కల్పిస్తూ, అవార్డులను అందజేసిన నిర్వాహకులను అభినందించారు. విశాఖ ప్రకృతి అందాలకు నిలయమని, అనేక సినిమాలు విశాఖ పరిసరాలలో నిర్మించారని, విశాఖ సినిమా ఇండస్ట్రీ హబ్ కాబోతుందని అన్నారు. శాసనసభ సినిమా నిర్మాత శమ్ముకుకు ఉత్తమ నిర్మాత అవార్డ్‌ను అందజేశారు. కార్యక్రమం



నిర్వాహకులు రామచంద్ర రెడ్డి, జాలాది విజయ, పలు సినీ మాల నిర్మాతలు, ఆర్టిస్టులు, గాయకులు, సంగీత విద్వాంసులు, అభిమానులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : సర్పంచ్ దొరబాబు

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

పార్టీలకతీతంగా ప్రజలకు సేవ చేయటమే ప్రథమ కర్తవ్యమని లంకెలపాలెం సర్పంచ్ దొర బాబు అన్నారు. మండలంలోని చివర గ్రామం లంకెలపాలెంలో బుధవారం గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ దొరబాబు మాట్లాడుతూ గ్రామంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేటట్టు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయుటకు ప్రజలందరూ సహకరించాలన్నారు. గ్రామంలో ఇప్పటికే ప్రధానమంత్రి జలజీవన్ పథకంలో ఇంటింటికీ కొళాయిలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా గ్రామంలో తాగునీరు పారిశుద్ధ్యం మెరుగు పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించడం జరుగుతుందన్నారు. గ్రామంలో మిగిలిన చోట్ల సిమెంట్ రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్టు సర్పంచ్ దొరబాబు తెలిపారు. గ్రామసభలో నూతనంగా మంజూరైన పింఛన్లను మంజూరు అయిన వారికి అందజేశారు. ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన పనుల నివేదికలు ఇకపై చేపట్టబోయే కార్యక్రమాలను గ్రామ సభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ ఉప సర్పంచ్ కోరుపోలు లక్ష్మి, పంచాయితీ కార్యదర్శి ఎర్ర పాత్రుడు. సచివాలయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ సందు వార్డు మెంబర్లు, ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## ఆడారి తులసిరావు లేని లోటు తీర్చలేనిది

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

ఆడారి తులసిరావు మరణ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యానని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఉత్తరాంధ్ర రైతులకు పాడి ప్రధాన ఆదాయంగా మలిచి, ఆంధ్ర కురియన్‌గా పేరుగాంచిన ఆడారి తులసిరావు అస్తమయం రైతుల హృదయాలను కలిచి వేస్తుందన్నారు. ఓ సామాన్య కుటుంబంలో నుంచి వచ్చిన తులసిరావు సామాన్య రైతులకు క్షీర విప్లవాన్ని అందించిన తులసి రావు లేరన్న వార్త ఉత్తరాంధ్ర ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి అమర్నాథ్ అన్నారు. విశాఖ డైరీ ఛైర్మన్‌గా తులసిరావు చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. విశాఖ డైరీకి ఖ్యాతిని రాష్ట్ర నలుదిశలా వ్యాపింప చేసిన తులసిరావు మరణం రైతుల హృదయాల్లో తీరని శోకం మిగిల్చిందని అన్నారు. తులసిరావు మృతికి తీవ్ర సంతాపం తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని అమర్నాథ్ కోరారు.

## జీవీఎంసీ జోనల్ కమిషనర్లు బదిలీ

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

విశాఖ పాలక సంస్థ (జీవీఎంసీ) పరిధిలో పలువురు జోనల్ కమిషనర్లు బదిలీలయ్యాయి. ఈ మేరకు జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. పాలనా పరమైన అంశాల నేపథ్యంలో వీరిని జీవీఎంసీ పరిధిలోనే ఒక చోట నుంచి మరో చోటకు బదిలీ చేస్తున్నట్టు, అధికారులు తక్షణమే విధుల్లో చేరాలని కమిషనర్ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి. భీమిలి జోన్ -1 జెడ్సీగా పని చేస్తున్న ఎస్వీ రమణను జోన్-7 అనకాపల్లి కమిషనర్‌గా బదిలీ మధురవాడ జోన్-2 కమిషనర్ కె.రామును జోన్-1 కమిషనర్‌గా ట్రాన్స్‌ఫర్ చేయగా ఆశీలుమెట్ట జోన్-3 కమిషనర్ జె.విజయలక్ష్మిని అదే స్థానంలో కొనసాగిస్తూ కమిషనర్ ఉత్తార్వులు జారీ చేశారు. సూర్యాబాగ్ జోన్-4 జెడ్సీ కె.చక్రవర్తిని డిప్యూటీ ప్రాజెక్టు ఆఫీసర్‌గా బదిలీకాగా ప్రధాన కార్యాలయంలో పని చేస్తున్న పి.శివప్రసాద్ సూర్యాబాగ్ జెడ్సీగా నియమకమయ్యారు. జ్ఞానాపురం జోన్-5 కమిషనర్ ఆర్జీవీ కృష్ణను అదే స్థానంలో కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. గాజువాక జోన్-6 కమిషనర్ పి.సింహాచలాన్ని అదే ప్లేస్‌లో కొనసాగించగా అనకాపల్లి జోన్-7 కమిషనర్ కనకమహాలక్ష్మిని మధురవాడ జోన్-2 కార్యాలయ జెడ్సీగా బదిలి చేశారు. జోన్-8 జెడ్సీగా పని చేస్తున్న ఎం.మల్లయ్యనాయుడు అదే స్థానంలో కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మంత్రి అమర్‌నాథ్, ఎంపి సత్యవతి

విశాఖపట్నం, జనవరి 4, ప్రభాతవార్త

విజయవాడలోని తాడేపల్లిలో బుధవారం ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా రాష్ట్ర పరిశ్రమలు, పెట్టుబడుల శాఖ మాత్యులు గుడివాడ అమర్నాథ్‌తో కలిసి అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ, డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈనెల 28న విశాఖపట్నం పోర్టు సాగరమాల కన్వెన్షన్ సెంటర్‌లో జరగనున్న తమ కుమారుడు డాక్టర్ యశ్వంత్ వివాహానికి విచ్చేసి ఆశీర్వదించవలసినదిగా కోరుకుంటూ మొట్టమొదటి వివాహ ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అందజేశారు.

## అంబరాన్ని తాకిన వైజాగ్ ఫిల్మ్ ఫెస్టివల్

### 5 రాష్ట్రాల కళాకారులకు అవార్డుల ప్రధానం -సినిమా సక్సస్ రేటు పెంచాలన్న దామోదర్ ప్రసాద్

డాబాగార్డెన్స్, జనవరి 4 ప్రభాతవార్త



విశాఖ వేదికగా నిర్వహించిన వైజాగ్ ఫిల్మ్ ఫెస్టివల్ 2023 అవార్డుల ప్రధానోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. బుధవారం రాత్రి ఇక్కడ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ సౌజన్యంతో నిర్వహించిన ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో 5 రాష్ట్రాలకు చెందిన కళా కారులకు అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ సెక్రటరీ దామోదర్ ప్రసాద్ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోనే విశాఖ సినిమా షూటింగ్‌లకు ప్రధాన కేంద్రంగా మారిపోయిందన్నారు. ఇప్పుడు కొత్తగా విశాఖను మరిన్ని సినిమాల చిత్రీకరణకు ఉపయోగించుకోవచ్చునన్నారు. జాలాది చారిటబుల్ ట్రస్ట్ నేతృత్వంలో విశాఖ వేదికగా ఐదు రాష్ట్రాలకు చెందిన కళాకారులకు అవార్డులు ప్రధానం చేసుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. ప్రస్తుతం సినిమా రంగంలో సక్సస్ రేటు ఐదు శాతం మాత్రమే ఉందన్నారు. గతంలో ఇది ఎనిమిది శాతంగా ఉండేదన్నారు. వంద సినిమాలకు ఐదు సినిమాలు నూరు శాతం సక్సెస్‌ను సాధించడం జరుగుతుందన్నారు. గౌరవ అతిధిగా హాజరైన ఎమ్మెల్సీ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విశాఖలో ఫిల్మ్ ఫెస్టివల్ నిర్వహించడం, పలు రాష్ట్రాల నుంచి ముఖ్యకళాకారులు ఇక్కడకు రావడం అభినందనీయమన్నారు. విశాఖ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. కార్యక్రమంలో జాలాది విజయ మాట్లాడుతూ తాము సంకల్పించిన ఈ ఫెస్టివల్‌ను విజయవంతం చేసిన అందరికి ధన్యవాదాలు తెలిపారు. అన్ని రాష్ట్రాల నుంచి కళాకారులు రావడం ఇందుకు ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ తమకు అండగా నిలవడం గర్వకారణంగా ఉందన్నారు. తమ తండ్రి జాలాది ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. పాగల్, రాదే శ్యామ్‌తో పాటు తెలుగు, తమిళం, మళయాల, కన్నడ, కర్ణాటకతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన సినిమాలకు, టెక్నీషియన్లకు అవార్డులు అందజేశారు. స్నేహాంజలి సంస్థ భారీ ఎత్తున నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషం గా అలరించాయి. ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ ఫౌండర్ పులగం రామచంద్రారెడ్డి, కో ఫౌండర్ జాలాది విజయ, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబు, సినీ ప్రముఖులు సాయివెంకట్, నరసింగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ తామాడ శ్రీనివాస్, సెన్సార్ బోర్డు మెంబర్ దుర్గాప్రసాద్ ఐనాడ పాల్గొన్నారు.

## గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు

భీమునిపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం - ఆనందపురం మండలం - మామిడిలోవ పంచాయితీ ఎన్టిఆర్ పుర గ్రామంలో ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కారం చేసే గొప్ప అవకాశం ఈ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అని భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాస రావు తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు రివ్యూలో భాగంగా భీమిలి నియోజకవర్గం శాసన సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మొదటిరోజు మామిడిలోవ పంచాయితీలో గల ఎన్టిఆర్ పురంలో ఇళ్ళు గడప గడపకు 250 ఇళ్ళు తిరిగి జగనన్న 3 ఏళ్ల పరిపాలనా కాలంలో గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ ఫలాలు అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ కూడా అందాయని మహిళలు ముక్త కంఠంతో చెప్పడం జరిగిందని తెలిపారు. కోలనీ లలో గ్రామంలో ఇంకా సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్థానికులును అవంతి అడుగగా మామిడిలోవ సచివాలయం పరిధిలో ఎన్టిఆర్ పురంలో గల దిబ్బ మీదిపాలెం - కుమ్మరి పేట లో కుమ్మరిపేటలో సింప్లెక్స్ ట్యాంక్ (వాటర్ ట్యాంక్) మరమ్మతులు చేపట్టాలని, కోనేరుకి మెట్లు నిర్మాణం చేపట్టాలని ఎన్టిఆర్ పురంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం చేపట్టాలని దిబ్బమీది పాలెం శ్మశానంకి షెడ్డు నిర్మాణం చేపట్టాలని సిసి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కళ్యాణ మండపం నిర్మాణం చేపట్టాలని దిమ్మమీదపాలెం నుంచి కోరుకొండ కళ్ళాలు వరుకూ 10 విద్యుత్ స్తంభాలు లైట్స్ వేయాలని దిమ్మమీదపాలెంలో చిన్న పిల్లాడు పుట్టించునుంచి కార్డియో లీవర్ సమస్యతో పోరాడుతున్నాడని ట్రీట్మెంట్ కోసం చాలా హాస్పిటల్ తిప్పడం జరిగిందని ఈ వైద్యానికి ఖర్చు ఎక్కువ చేయాలని డాక్టర్లు చెప్పడంతో సమస్యను అవంతి శ్రీనివాసరావు దృష్టిలో పెట్టడంతో ఆరోగ్యశ్రీ సిఈఓతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. సమస్యల పరిష్కారంపై సంపూర్ణ హామీ ఇచ్చిన అవంతికి ప్రజలు ఆనందంతో ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం ముఖ్య నాయకులు ప్రజాప్రతినిధులు ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు సచివాలయం సిబ్బంది వాలంటీర్లు ఆర్పీలు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగాన్ని నిర్వీర్యం చేయొద్దు

### -తుమ్మపాల షుగర్స్ ఆధునీకరణ హామీని అమలు చేయాలి

### -ఉత్తరాంధ్ర చర్చావేదిక, మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

తుమ్మపాల వివి రమణ కోపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ ఆధునీకరణపై పాదయాత్రలో, ఎన్నికల్లో ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చి నాలుగేళ్లవుతున్నా అమలు చేయలేదని మేధావుల ఫోరం కన్వీనర్ చలసాని శ్రీనివాస్, కనిసెట్టి సురేష్‌బాబు, శ్రీరామదాసు గోవింద్, దూరం గోపి, కళావతి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఫ్యాక్టరీ ఆస్తుల పరిశీలనకు వెళ్లగా, పోలీసులు అడ్డుకోవడంతో మెయిన్‌గేటు వద్ద నిరసన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒకప్పుడు షుగర్ ఫ్యాక్టరీ అమ్మే పరిస్థితులు వచ్చినప్పుడు ఒక మహనీయుడు తన సొంత ఆస్తులతో పాటు, ఎక్కడికక్కడ రైతు సంఘాలను ఏర్పాటు చేసి, వారికున్న ఆస్తులతో పాటు, ఆదర్శవంతులు కొంత మంది రైతుల భార్యల మెడలో పుస్తెలతాడు సైతం తాకట్టు పెట్టి తుమ్మపాల వివిరమణ కోపరేటివ్ సెక్టార్‌లోనే షుగర్ ఫ్యాక్టరీని కొనసాగించాలని కృషి చేశారన్నారు. అటువంటిది ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం వారి ఆశయాలకు తూట్లు పొడిచి, రైతులకు కార్మికులకు తీవ్ర అన్యాయం చేసేందుకు చెరకు దిగుబడి లేదని తప్పుడు రిపోర్టులు ఇచ్చారని మండిపడ్డారు. గురువారెడ్డి కమిషన్ సిఫార్సుల మేకు రాష్ట్రంలోని ఆరు చక్కెర కర్మాగారాలు మూసేస్తున్నట్లు వైసీపీ ప్రభుత్వం చెప్పడం దుర్మార్గమన్నారు. ఐటీ పరిశ్రమల శాఖమంత్రిగా ఉన్న స్థానిక ఎమ్మెల్యే అమర్, కొత్త పరిశ్రమలు నెలకొల్పకపోగా తుమ్మపాల షుగర్స్ వంటి ఉన్న పరిశ్రమలనే నిర్వీర్యం చేస్తున్నారన్నారు. రూ.200 కోట్ల పైబడి ఉన్న షుగర్స్ ఆస్తులను టైటిల్ డీల్ ద్వారామార్పు చేయడం జరి కాదన్నారు. గత ప్రభుత్వం రూ.22 కోట్ల రూపాయలు తీసుకొచ్చి రైతుల పేమెంట్లు కార్మికుల జీతాలను ఇచ్చే ప్రయత్నం చేస్తే, 250 మంది ఎన్ఎంఆర్ కార్మికుల జీతాలు ఇవ్వకుండా ఆంధ్రా బ్యాంకులో ఉంచడమేంటని ప్రశ్నించారు. తక్షణమే దీనిపై చర్య చేపట్టకపోతే ఉద్యమ కార్యాచరణ చేపడతామన్నారు. పాదయాత్రలోనూ, తర్వాత తుమ్మపాల షుగర్స్‌ను ఆధునీకరిస్తామని హామీనిచ్చి అమలు చేయడం చేతకాని సిఎం జగన్,మంత్రి అమర్ చేతులెత్తేయడం సరి కాదన్నారు. సరికదా పవన్ కళ్యాణ్‌తో నిర్మాతగా సినిమా తీస్తానంటూ మంత్రి అమర్ మాట్లాడుతున్నాడంటే ఎంత భారీస్థాయిలో అక్రమ సంపాదన సంపాదించావో అర్ధమవుతుందని అన్నారు. ఒకప్పుడు సానుభూతి కోసం ఆస్తులు అమ్ముకుని ఇక్కడకు వచ్చానంటూ కాళ్ల వేళ్లా పట్టుకుని ఇప్పుడు అధికారంలోకి వచ్చాక, జుత్తు పట్టుకుని లాగడం ఏంటని ప్రశ్నించారు. కార్యక్రమంలో మల్లా శ్రీను, తాకాసి సత్యం దొర, గంగు పాము జగదీష్, కోన దుర్గ, దామోదరం, పవన్‌రాజు, కర్ణంనాయుడు, గొర్లి మోదినాయుడు, కార్మికులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో నూతన పెన్షన్లు పంపిణీ

ఆరిలోవ, జనవరి 4, ప్రభాతవార్త



జీవీయంసీ 12వ వార్డు పరిధిలోగల ఆరిలోవలో నూతనంగా మంజూరైన 61 పెన్షన్లు వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి చేతులు మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాధయాత్రలో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్ విడతల వారిగా 3000 వరకు పెంచుకుంటూ వృద్ధులకు చేయుతగా నిలబడిన నాయకుడు మన జగనన్న అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు కన్నెటి సుబ్బారెడ్డి, రాష్ట్ర సేవధళ్ ప్రధాన కార్యదర్శి సత్తి మందారెడ్డి, స్థానిక నాయకులు సుజాత, గోవిందమ్మ, మోహన్, సంతోష్, అర్జున్, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీఎం జగన్ రాక

విశాఖపట్నం, జనవరి 4 ప్రభాతవార్త

సీఎం జగన్మోహన్ రెడ్డి గురువారం 5 జనవరి ఉదయం 11.30గం.కు యలమంచిలి చేరుకుని విశాఖ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆనంద్ తండ్రి విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావుకి నివాళి అర్పిస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విచ్చేయుచున్నందున నాయకులకు, కార్యకర్తలకు సమాచారం తెలియజేయుచున్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పశ్చిమ నియోజక్వర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ తెలిపారు.

## విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు కన్నుమూత

7వపేజీ తరువాయి

అందజేసింది. పాలు, పాల ఉత్పత్తులను ఉత్పత్తి చేస్తున్న ఉత్_మ డెయిరీగా భారత ప్రభుత్వం నుంచి 2009 సెప్టెంబర్ 24న నేషనల్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ అవార్డును అందుకుంది. ఇండియన్ డెయిరీ అసోసియేషన్ 2010 లో బెంగళూరులో నిర్వహించిన 38వ జాతీయ సదస్సులో విశాఖ డెయిరీకి ప్రశంసాపత్రాన్ని అందజేసింది. డెయిరీ రంగంలో విశేష పురోగతి సాధిస్తున్న సంస్థగా విశాఖ డెయిరీకి ఇండియన్ ఎచీవర్స్ అవార్డును భారత ప్రభుత్వం ఇండియన్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ అండ్ రీసెర్చ్ అసోసియేషన్ సంయుక్తంగా అందజేశాయి. విశాఖ డెయిరీకి ఎన్ని అవార్డులు వచ్చినా ఏనాడూ వాటిని అందుకునేందుకు చైర్మన్ ఆడారి తులసీరావు వెళ్లలేదు. డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్లో, సంస్థ ప్రతినిధులనో పంపించేవారు తప్ప అవార్డులు తీసుకుంటూ తాను గొప్పవాడిని అని ఫొటోలకు ఫోజు ఇచ్చేందుకు ఇష్టపడేవారు కాదు. అవార్డుల కన్నా రైతు ప్రశంసలే తనకు మిన్నని ఆయన వినమ్రంగా చెప్పేవారు.

## నా కంఠంలో ఊపిరి ఉన్నంత వరకు మాడుగులలో వైసీపీ మాత్రమే గెలుస్తోంది

7వపేజీ తరువాయి



ఉండడం కోసమే ప్రభుత్వం ఆకాంక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఉరుకోటి అప్పారావు, జెడ్పీటిసి జానకి, ఎంపిపి జయమ్మ, ఎంపిడిఓ, మండల పార్టీ అధ్యక్షులు రాజబాబు, పలువురు నాయకులు, వాలంటీర్లు, కన్వీనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు ప్రైవేటు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం

7వపేజీ తరువాయి

ఎంకెవి శ్రీనివాసులు మాట్లాడుతూ రాష్ట్రంలో మరిన్ని స్కిల్ సెంటర్స్ నెలకొల్పేందుకు ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని చెప్పారు. విశాఖలో ఏడు స్కిల్ హబ్‌ల్లో సుమారు 210 మంది యువత నైపుణ్య శిక్షణ పొందుతున్నారని, వీరిలో 22 మంది పలు మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగాలు పొందారన్నారు. ప్రధానంగా విశాఖపట్నం ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాలలో 30 మంది కుట్టుమిషన్ ఆపరేటర్స్, గాజువాక ప్రభుత్వ ఐటిఐ స్టీల్ సిటీలో లైట్ మోటార్ వెహికల్ డ్రైవర్ శిక్షణలో 30 మంది, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రిక్ వెహికల్ మెంటెనెన్స్ టెక్నీషియన్స్ 30 మంది చొప్పున యువత శిక్షణ పొందారని వివరించారు. వీరందరినీ ఆయన అభినందించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి విశాఖ మేయర్ జి.వెంకటహరికుమారి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన నైపుణ్య శిక్షణ కేంద్రాలను యువత వినియోగించుకుని శిక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ సాయి చైతన్య, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్.శోభారాణి, జెడిఎం కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న డోర్‌డెలివరీ నిత్యావసర సరుకుల పంపిణీ అట్టర్‌ప్లాప్

7వేజీ తరువాయి



ఇస్తున్నారు. వాస్థవానికరోజుకు ఇంటింటికీ తిరిగి 90ఇళ్ళకు 15 రోజుల పాటు ప్రజలకు బియ్యం పంపిణీచేయాలని ప్రభుత్వం నిభందనలు విదించింది. ఈ నిభందనలను ఎవ్వరూ పాటించడం లేదు. ఈ బియ్యం వ్యాన్లపేరుతో జీతాలుతీసుకుంటున్నారేతప్ప వాహనాలద్వారా అసలు రేషన్ సప్లైచేయనట్లు తెలిసింది. గతంలో రేషన్ డిపో దగ్గర ఒకటైం ప్రకారం ఇన్నిరోజులు బియ్యం ఇస్తామని చెప్పి ఆ సమయం ప్రకారం అన్నిరోజులు బియ్యం ఇచ్చేవారుఆ సమయంలో వీలు చూసుకుని ఖాళీ సమయంలో సాధ్యమైనంతవరకూ మగవాళ్ళు రేషన్ డిపోలోకి వెళ్ళి సరుకులు తెచ్చుకునేవారు. కానీ కొత్తగా వచ్చిన ప్రభుత్వం ఇంటింటికబియ్యం పంపిణీచేస్థామని చెప్పి వేలసంఖ్యలో వ్యాన్లను ఏర్పాటుచేసింది. కానీ ప్రారంభం నాటినుంచీ ఇంటింటికీ బియ్యం ఎవరికీ పంపిణీ చేయనట్లు తెలిసింది. రెండుమూడు వీదులుదాటి వ్యాన్లు ఉన్నచోటికి వెళ్ళి బియ్యం తెచ్చుకోవడంకోసం చాలా ఇబ్బందికరంగా ఉందని మహిళలు అంటున్నారు. అదేవిధంగా నెలకు ఏదోఒకసారి తమకు నచ్చిన సమయంలో వచిబియ్యం వ్యాన్లు వెళ్ళిపోతున్నాయని ఇది తమకు చాలా ఇబ్బందికరంగా ఉందని రేషన్ వినియోగదారులు అంటున్నారు. ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదే అయినా ఆచరణలో ఎక్కడా ఈ బియ్యం పథకం అమలు కావడంలేదు. వేలకోట్లు ఖర్చుపెట్టి ప్రభుత్వం ఈ పథకాన్నిప్రవేశపెట్టిందేగాని ఈ పథకం పూర్తిగా అట్లర్‌ప్లాప్ అయ్యింది. అధికారయంత్రాంగం కూడా ఈ పథకం నిర్వహణ తీరుపై దృష్టిపెట్టకపోవడం ఒకకారణంగా చెప్పవచ్చు. పెన్షన్ ఏవిధంగా నెలకు ఇంటింటికీ వాలంటీర్లద్వారా ప్రభుత్వం పెన్షన్ విధానంలో తీసుకున్న చర్యలే ఈబియ్యం పథకం విషయంలో కూడా తీసుకుంటే బియ్యం ఖచ్చితంగా ఇంటింటికీ వచ్చేవి. ప్రభుత్వ సంభందిత అధికారులు జగనన్న ఇంటింటి బియ్యం పథకం నిర్వహణ తీరుపై దృష్టిపెట్టి ఇంటింటికీ బియ్యం పంపిణీ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాకాని పక్షంలో పాతపద్ధతిలోనే రేషన్ డిపోలకే బియ్యం ఇచ్చేవిధంగా చర్యలు తీసుకోవాలని అలా తమకు నచ్చిన సమయంలో వెళ్ళి బియ్యం తీసుకోవచ్చునని వీధుల్లో బియ్యంకోసం లైన్లో నుంచోవలసిన పరిస్థితి ఏర్పడదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వఆశయం నెరవేరనప్పుడు ఈ పథకం పేరుతో కోట్లు వృదాచేయడం కంటే పథకాన్ని రద్దుచేసి ప్రజాధనాన్ని ప్రభుత్వం ఆదా చేయాలని ప్రతిపక్షాలు అంటున్నాయి. లేకపోతే పాతపద్దతిలోనే రేషన్ డిపోల ద్వారా రేషన్ అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటే మంచిదని ప్రజలు అంటున్నారు. ఇది ఇలా ఉండగా రేషన్‌వ్యాన్ల ద్వారా నిత్యావసరుకుల పంపిణీదారులకు ప్రభుత్వం ఇస్తున్న జీతం సరిపోకపోవడం వల్లే ఇంటింటికి సరుకులు అందించలేకపోతున్నట్లు తెలిసింది.

## అందరూ బాగుండాలి - జగనన్న కోరిక

నక్కపల్లి,డిసెంబర్4,ప్రభాతవార్త

మన రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాలకు చెందిన ప్రజలు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ బాగుండాలి అని కోరుకునే వ్యక్తిలో ఒకరు మన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డని, నిత్యము పేదవారి కోసం ఆలోచించే వ్యక్తని రాష్ట్రకాపుకార్పోరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ అన్నారు. సర్పంచ్ నేతల జయరత్నకుమారి, పంచాయితీ కార్యదర్శి పి.వి.పి.రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో బుధవారం నూతనంగా మంజూరైన ఫించన్‌లను పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా ఫించన్‌దారుల చేతులమీదుగా ముఖ్యమంత్రి చిత్రపటానికి వీసం రామకృష్ణ పాలాభిషేకం చేయించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన మాటను తప్పించుకొనే వ్యక్తి కాదని, సకాలంలో మాటను నిలబెట్టుకొనే వ్యక్తని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందే విధంగా రూపకల్పన చేసిన ముఖ్యమంత్రి మన రాష్ట్రానికి దొరకడం అదృష్టమని అన్నారు. నూతన ఫించన్‌లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ వీసం అచ్చిరాజు, వార్డు సభ్యులు కొల్నాటి దుర్గాప్రసాద్, గొడుగుల బంగార్రాజు, కర్రి బాబ్జీ, అల్లాడ కొండబాబు, కొల్నాటి నానాజీ, దేవవరపు వెంకటసత్తయ్య, సురేష్, వైకాపా నాయకులు ఎల్లేటి సత్యనారాయణ, ముద్దా శ్రీనులతో పాటు పలువురు ఉన్నారు.

## రైతు సంక్షేమమే మన ప్రభుత్వ లక్ష్యం

### - వేంపాడు ఆర్‌బికె కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రం ఏర్పాటు

నక్కపల్లి,డిసెంబర్4,ప్రభాతవార్త

రైతు సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్యమని పాయకరావుపేట శాసన సభ్యులు గొల్లబాబూరావు అన్నారు. రైతు భరోసా కేంద్రాల దా ్వరా ధాన్యం కొనుగోలు చేసే కేంద్రాన్ని మండలంలోని వేంపాడు పిఏసిఎస్ వద్ద బుధవారం ప్రారంభించారు. ఈ సందర ్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాబూరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రైతుల సమక్షంలో రైతుభరోసా కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలనే సంకల్పంతో దళారులు, మధ్యవరు_ల ప్రమేయం లేకుండా మిల్లర్లుచేతిలో రైతన్నలు నష్టపోకుండా నేరుగా ధాన్యాన్ని కొనుగోలు చేసే కార్యక్రమం చేపట్టారన్నారు. కనీస మద్దతుధరకు ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని, అలాంటి అవకాశాన్ని రైతుభరోసా కేంద్రం ద్వారా ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి ధాన్యాన్ని కొనుగోలు చేసే కార్యక్రమంలో ఎమ్మెల్యే చేతులమీదుగా శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షురాలు సూరకాసుల రామలక్ష్మి, జిల్లా వ్యవసాయ మండలి ఛైర్మన్ చిక్కాల రామారావు, పిఏసిఎస్ అద్యక్షులు యలమంచిలి తాతబాబు, సింహాచలం దేవస్థానం బోర్డు ప్రతే ్యక ఆహ్వానితురాలు జనపరెడ్డి శేషారత్నం, మాజీ ఎంపిపి బొల్లం బాబ్జీ, వైకాపా నాయకులు విసరపు తాతారావు, దగ్గుపల్లి సాయి, లొడగల చంద్రరావు, శీరం నర్సింహమూర్తి, సూరకాసుల గోవిందు, గొర్ల బాబూరావు, వేంపాడు ఎంపిటిసి ఎరిపల్లి నగేష్, లొడగల సత్యనారాయణ, జంబో రాజు, కుంచే మధు, సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, వంకా కృష్ణ, సర్పంచ్ కిల్లాడ కృష్ణ, వ్యవసాయాధికారి ఉమామహేశ్వర్రావు తదితరులు ఉనా ్నరు.





# కొత్త పింఛన్లతో ముందే సంక్రాంతి : డిప్యూటీ సీఎం



సాలూరు, జనవరి 4 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో ఉన్న వృద్ధు లకు నూతనంగా పింఛన్లు పెంచడంతో అవ్వ, తాతల ముఖాలలో ముందే సంక్రాంతి పండగ చూస్తున్నామని రాష్ట్ర డిప్యూటీ సీఎం టిడిపి రాజన్నదొర ఆనందం వ్యక్త పరిచారు. బుధవారం ఉదయం మండలంలో ఉన్న బోగవలస గ్రామంలో వైయస్సార్ పింఛన్ కానుక కార్యక్రమం వైకాపా శ్రేణులు, వైస్ ఎంపీపీ రెడ్డి సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఉప ముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ రాష్ట్రంలో 10 వేలు పెన్షన్లు 24 లక్షల కుటుంబాలకు అందిస్తున్న జగన్ సర్కార్ ఒక్కటేనని స్పష్టం చేశారు. టిడిపి ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు మీటింగ్‌లు పెట్టి ప్రజలను పొట్టన పెట్టుకుంటున్నారని, గతంలో గోదావరి పుష్కరాలలో 29 మందిని, ఈ మధ్య జరిగిన తెలుగుదేశం పార్టీ సమావేశాలలో 11 మంది మొత్తం 40 మంది మృత్యువాత పడ్డారన్నారు. ఇప్పుదున్న ప్రజలు టిడిపి అండ్ కో అబద్ధాల మాటలు నమ్మరని, జగన్ ప్రభుత్వంలో చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలుసన్నారు. అనంతరం పెంచిన పింఛన్ కానుకలు అర్హులైన వారికి డిప్యూటీ సీఎం చేతుల మీదుగా అందించారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ రెడ్డి పద్మావతి వైస్ ఎంపీపీ రెడ్డిసురేష్ ఏఎంసీ చైర్మన్ దండి అనంత కుమారి, జిల్లా వైకాపా నాయకుడు దండి శ్రీను, వైయస్ఆర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# మళ్లీ సీఎంగా జగన్‌ను గెలిపిస్తే మరిన్ని వెలుగులు

## – ఎమ్మెల్యే బడ్డుకొండ



నెల్లిమర్ల, జనవరి 4 ప్రభాతవార్త : రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్ మోహనరెడ్డిని గెలిపిస్తే అన్ని కుటుంబాల్లో మరిన్ని వెలుగులు నిండుతాయని ఎంఎల్ఎ బడ్డుకొండ అప్పల నాయుడు అన్నారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కొత్తగా మంజూరైన లబ్దిదారులకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద బుధవారం జరిగిన కార్యక్రమంలో ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబుతో కలిసి మంజూరు పత్రాలను, పింఛను సొమ్మును అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి అంబళ్ల సుధారాణి అధ్యక్షతన జరిగిన సభలో ఎమ్మెల్యే బడ్డుకొండ మాట్లాడుతూ చంద్రబాబు వస్తే చీకటి రాజ్యమేనని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛను మొత్తాన్ని ఏటా 250 రూపాయిల వంతున 2750 కు చేర్చారని అన్నారు. వచ్చే సంవత్సరానికి పింఛను సొమ్ము 3000కు చేరుతుందని అన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి అమలుచేసిన సంక్షేమ పథకాలు మరే రాష్ట్రంలో అమలు కావడం లేదని అన్నారు. భోగాపురం విమానాశ్రయానికి రెండు,మూడు నెలల్లో శంకుస్థాపన జరుగునున్నట్లు చెప్పారు. విశాఖలో రాజధాని ఏర్పాటుచేస్తే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుందని అన్నారు. విశాఖ రాజధానికి ప్రతి ఒక్కరు మద్దతు నివ్వాలని అన్నారు. ఈ సమావేశంలో ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్యనారాయణ రాజు (సురేష్‌బాబు)తో పాటు వైసిపి పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, ఎంపీపీ అంబళ్ల సుధారాణి,దక్షిణ మధ్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు, డిసిసిబి వైస్‌చైర్మన్ చనమల్లు వెంకటరమణ, రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ రేగాన శ్రీనివాసరావు, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ జమ్ము అప్పలనాయుడు, తుమ్మలపేట పిఎసిఎస్ చైర్మన్ కోట్ల పైడినాయుడు,ఎంపీడీఓ జి.గిరిబాల, తహసీల్దార్ కెవి రమణరాజు, ఎంఇఓ ఎ.కృష్ణారావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# చిన్న గుడిపాలలో అగ్నిప్రమాదం



వేపాడ,జనవరి 4 ప్రభాతవార్త : మండలంలోని చిన్న గుడిపాల సమీపంలో లండ వారి కళ్ళాల వద్ద బుధవారం ఉదయం ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో గ్రామానికి చెందిన లండ అప్పన్న, ముత్యాల నాయుడు అన్నదమ్ములకు చెందిన వరి చేను కుప్పలు అగ్నికి ఆహుతి అయ్యాయి. వెంటనే స్థానికులు అందించిన సమాచారం మేరకు కొత్త వలస అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ఈ అగ్ని ప్రమాదంలో సుమారు 50 వేల ఆస్తి నష్టం జరిగిందని స్థానికులు తెలిపారు.అగ్ని ప్రమాదంలో వరికుప్పలు దగ్ధమవ్వగా రైతులు కన్నీట పరవంతమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ బోజంకి రామునాయుడు మాట్లాడుతూ గత ఏడాది ఇదే సమయంలో వీరికి సంబంధించిన వరి చేను కుప్పలు కాలిపోవడం కొసమెరుపుగా ఉందన్నారు. ప్రభుత్వం బాదిత రైతులకు నష్టపరిహారం చెల్లించాలని సర్పంచ్ కోరారు.

# ఘనంగా మైత్రీమీడియా సంక్రాంతి సంబరాలు



విజయనగరం (ప్రభాత వార్త) : మన సంస్కృతి, సంప్రదాయాల ఔనత్యాన్ని భావి తరాలకు తెలియజేసే గురుతర బాధ్యతను మైత్రీ మీడియా తీసుకుందని మైత్రీమీడియా యాజమాన్య ప్రతినిధి అవనాపు విక్రమ్ అన్నారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఈ ఏడాది కూడా మైత్రీమీడియా ప్రేక్షకుల కోసం పలు కార్యక్రమాలు నిర్వహించిందని ఆయన అన్నారు. బుధవారం నగరంలోని కోట జంక్షన్‌లోని ఎం.ఎం.కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్మస్, న్యూఇయర్ సందర్భంగా ట్రెజర్ కార్యక్రమాన్ని నిర్వహించి, విజేతలకు విలువైన బహుమతులు అందిస్తున్నామన్నారు. ఈ నెల 10 తేదీన గుజాడ కళాక్షేత్రంలో రంగోళి కార్యక్రమాన్ని, చిన్నారుల కోసం ఫ్యాన్సీ డ్రస్ కాంపిటేషన్ నిర్వహిస్తున్నాట్టు పేర్కొన్నారు. ట్రెజర్ హంట్లో పాల్గొన్న వారికి డ్రా తీసి, విజేతలను ఈ సందర్భంగా ప్రకటించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా రంగవల్లులు, రంగోళి పోటీలను 10వ తేదీన గురజాడ కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. సంక్రాంతి సందర్భంగా ప్రేక్షకులకు అతితక్కువ ధరకే నాణ్యమైన ఇంటర్ నెట్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చామని, ఈ అవకాశాన్ని నెట్ వినియోగదారులంతా ఉపయోగించుకోవాలని కోరారు. ఈ మీడియా సమావేశంలో మైత్రీ మీడియా డైరెక్టర్ ముదునూరు సాయి నకుల్ వర్మ, ఆపరేటర్లు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి పోటీలకు బాడంగి విద్యార్ధులు



బాడంగి, జనవరి 4 ప్రభాతవార్త : నెహ్రూ యువ కేంద్రం విజయనగరం వారు మంగళవారం జడ్పీ పాఠశాల బాడంగి ప్రాంగణంలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ గేమ్స్ ఐన కబడ్డీ, వాలీబాల్ గేమ్స్ 100మీ పరుగు ఈవెంట్స్ లో ఇంటర్మీడియర్ విద్యార్థులు,జడ్పీ పాఠశాల విద్యార్థులు పోటీ పడగా బాడంగి హైస్కూల్ విద్యార్థులు కబడ్డీ బాలుర విభాగంలో మొదటిస్థానం కబడ్డీ బాలికల విభాగంలో మొదటి స్థానంలోను వాలీబాల్ బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో 100 పరుగులో బాలురు మొదటి,రెండు స్థానాలు.బాలికలు మొదటి స్థానం కైవసం చేసుకున్నారు వీరు జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అవ్వడంతో పాఠశాల హెచ్ఎం ఎస్.త్రినాథరావు పిడి మోహన్ ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

# దేశం హయాంలోనే బీసీలకు న్యాయం



గరివిడి, జనవరి 4 ప్రభాతవార్త : తెలుగుదేశంపార్టీ హయాంలోనే వెనుకబడిన కులాల అభ్యున్నతి జరిగిందని జిల్లా తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు కిమిడి నాగార్జున అన్నారు. జిల్లా బి.సీ విభాగపు తెలుగుదేశంపార్టీ సర్వసభ్యసమావేశం చీపురుపల్లిలో గల నాగార్జున స్వగృహంలో బుధవారం జరిగింది. ఈ సమావేశంలో కిమిడి మాట్లాడుతూ బీసీల అభివృద్ధి, సంక్షేమాన్ని విస్మరించిన వైకాపా ప్రభుత్వం బిసీలపై ప్రేమ ఒలకపోయడం దారుణమన్నారు. బిసిలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతూ బీసీల మనోభావాలను దెబ్బతీసిన జగన్ సర్కార్‌కి రాబోయే ఎన్నికల్లో బీసీల తగిన గుణపాఠం చెబుతారన్నారు. కులవృత్తిదారులకు పరికరాలు అందించిన ఘనత చంద్రబాబు సర్కార్‌దేనన్నారు. కార్యక్రమంలో దేశంపార్టీ బీసీ ప్రతినిదులు అల్లు విజయ్‌కుమార్ జి.నారాయణరావు, కంది మురళీనాయుడు, దేవేంద్రనాద్ దంగాభూలోక. మెలపలి సింహాచలం. తదితరులు పాలొన్నారు.

# ఓటరు జాబితా తయారీలో బిఎల్‌ఓల పాత్ర కీలకం



పార్వతీపురం, జనవరి 4 ప్రభాతవార్త : ఓటరు జాబితా తయారీలో బిఎల్‌ఓల పాత్ర కీలకమని ఓటరు జాబితా పరిశీలకులు ఎ.బాబు అన్నారు. ఓటరు జాబితా పరిశీలకులు జిల్లాలో బుధవారం పర్యటించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓటరు నమోదు అధికారులు, సహాయ ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితాపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలకులు మాట్లాడుతూ బూత్ స్థాయి అధికారులు (బి.ఎల్.ఓ.) ఓటరు జాబితా తయారీలో కీలకంగా వ్యవహరించాలన్నారు. జిల్లాలో బిఎల్‌ఓల పనితీరు సంతృప్తికరంగా లేదని, సక్రమంగా పని చేయని బిఎల్‌ఓలపై క్రమశిక్షణాచర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. చేర్పులు, మార్పులు, తొలగింపుల అంశంలో బిఎల్‌ఓల పరిశీలన పక్కాగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు. బిఎల్‌ఓలు ఇంటింటికీ వెళ్లి పరిశీలన చేసి, తప్పులులేని ఓటరు జాబితా తయారు చేయాలని ఆయన ఆదేశించారు. నియోజక వర్గాల వారీగా కొన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలో చేపట్టిన చేర్పులు, మార్పుల జాబితాలను రేండమ్ చెక్ చేశారు. రేండమ్ చెక్‌లో పాలకొండ నియోజక వర్గం పోలింగ్ కేంద్రం 47, కురుపాం నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రం 24, పార్వతీపురం నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రం 10, సాలూరు నియోజక వర్గంలో పోలింగ్ కేంద్రం 27 బిఎల్‌ఓల పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సరైన ఓటరు జాబితా తయారీలో అలక్ష్యం, నిర్లక్ష్యం వహిస్తే ఎన్నికల కమీషన్ నిబంధనలకు లోబడి బి.ఎల్.ఓ.లు, అధికారులు చర్యలకు గురి కాగలరని సూచించారు. 18 19 సంవత్సరాల వయస్సు గల యువతను ఓటరుగా నమోదులో కొంత మేర సంతృప్తికరంగా ఉందని ఆయన అన్నారు. శాసన మండలి ఎన్నికల ఓటరు జాబితా తయారీలో అనర్హులు దరఖాస్తు చేసి ఉంటే వాటిని పరిశీలించిన, నిర్లక్ష్యంగా ఉన్న అధికారి పైనా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఎన్నికల సంఘం స్పష్టమైన నిబంధనలు జారీ చేసిందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన చర్యలను వివరించారు. ఫారం 6 12929, ఫారం 8 792, కేసులు అక్టోబరు నుండి అందాయని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు, ఓటరు నమోదు అధికారులు డా.బి.నవ్య, నూరుల్ కమర్, కె.హేమలత, సహాయ ఓటరు నమోదు అధికారులు, ఎన్నికల ఉప తహశీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బ్రెయిలీ జన్మదినోత్సవం



రామభద్రపురం, జనవరి 4 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల భవిత కేంద్రంలో ఘనంగా బ్రెయిలి జన్మదినోత్సవం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంఈఓఏ తిరుమలప్రసాద్ గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటలు ఆడుతూ బ్రెయిలి యొక్క చరిత్రను ,ఆయన ప్రపంచానికి చేసినటువంటి కృషిని వివరించారు.అనంతరము ఎంఈఓ బ్రెయిలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అనంతరం పిల్లల సమక్షంలో కేక్‌ను కత్తిరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత ఏపీఎస్ఆర్టీసీ అందించిన ఉచిత బస్ పాసులు దివ్యాంగ విద్యార్థులకు ఎంఈఓ చేతులమీదుగా అందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఇఆర్‌పిలు బి.అచ్యుతరావు,సి హెచ్.రాజేశ్వరి, ఎ.కళావతి, ఎంర్‌సి సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించడానికే గడపగడప కార్యక్రమం



పాచిపెంట, జనవరి 4 ప్రభాతవార్త : ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి గడప గడప కార్యక్రమం మన ప్రభుత్వం ఏర్పాటు చేసిందని డిప్యూటీ సీఎం మరియు గిరిజన శాఖ మాత్యులు పీడిక రాజన్న దొర అన్నారు. మండలంలో బుధవారం గురువు నాయుడుపేట గ్రామంలో గడపగడప కార్యక్రమానికి ఆయన విచ్చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం ఇంటింటికి వెళ్లి సీఎం జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు అందుతున్న విషయాలను ప్రజలను అడిగి ఆయన తెలుసుకున్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజల కష్టాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికే దక్కిందని ఆయన అన్నారు. కార్యక్రమం సర్పంచ్ చిట్టెమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈయన వెంట మండల పరిషత్ ఉపాధ్యక్షులు కొరిపిల్లి రవీంద్ర ఎంపీడీవో లక్ష్మి కాంత్ మండల వైయస్సార్ పార్టీ అధ్యక్షులు గొట్టాపు ముత్యాలు నాయుడు ఎంపీపీ ప్రతినిధి. పి.వీరమనాయుడు కోటికి పెంట, ఇజ్జాడ అప్పలనాయుడు పాచిపెంట ఎంపీటీసీ సభ్యులు దండి ఏడుకొండలు, పాంచాలి వైయస్సార్ పార్టీ నాయకులు, మండల వైయస్సార్ పార్టీ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

# బిజెపితోనే రాష్ట్రాభివృద్ధి : రాజ్యసభ సభ్యులు జీవిఎల్



శృంగవరపుకోట, జనవరి 4 ప్రభాతవార్త : రాష్ట్రాభివృద్ధి జరగాలంటే బిజెపి పార్టీ తోనే సాధ్యమని బిజెపి పార్టీ నాయకులు, రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నర్సింగరావు తెలిపారు. బుధవారం ఎస్ కోటలోని పైడిమాంబ ఫంక్షన్ హాల్లో ఎస్ కోట నియోజకవర్గ బిజెపి పార్టీ విశృత సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు జీవిఎల్ నర్సింగరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిజెపి జాతీయ పార్టీ ఆదేశాలు మేరకు రాష్ట్రంలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషిచేసే విదంగా రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలుతో విశృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఇప్పటికే బిజెపి పార్టీ ఇటు కేంద్రంలోనూ, అలాగే పలు రాష్ట్రాలలోనూ అదికారంలో ఉందని, అలాగే తెలుగు రాష్ట్రాలలోని తెలంగాణలో పార్టీ బలంగా ఉందని, ఏపీలో కూడా బిజెపి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతీ ఒక్కరూ క్షేత్రస్థాయిలో కృషి చేయాలన్నారు. విజయనగరం జిల్లాలో జాతీయ రహదారుల ఏర్పాటు, అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎస్.కోట, అరకు పర్యాటక కేంద్రానికి జాతీయ రహదారుల ఏర్పాటుకు కూడా కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో అపుడే ఎన్నికల వాతావరణం తలపిస్తుందని,అందువలన ముందుగా బిజెపి పార్టీ బలోపేతానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎం.రవీంద్ర, జిల్లా జనరల్ సెక్రటరీ సిహెచ్. జగదీశ్వరి,రాష్ట్ర ఒబిసి మోర్చా ఎగ్జిక్యూటివ్ యలమంచిలి ప్రసాద్, మండల బిజెపి అధ్యక్షుడు డి.దాసరది ,నాయకులు దిలీప్ వర్మ, రూపేష్ పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోంది

## – మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కె.ఎ.నాయుడు



గజపతినగరం, జనవరి 4 ప్రభాతవార్త : రాష్ట్రం లోని వైకాపా ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలను ఖూనీ చేస్తుందని మాజీ ఎమ్మెల్యే, నియోజక వర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి డాక్టర్ కె.ఎ. నాయుడు విమర్శించారు. బుధవారం కుప్పంలో జరిగిన సంఘటనపై ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. తమ పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పంలో పర్యటించేందుకు వెళుతుండగా పోలీసులు అడ్డుకోవడం సిగ్గుచేటు చర్య అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు తిలోదకాలు ఇస్తుందన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా జీవో నెంబర్ ఒకటి జారీ చేయడం దారుణం అన్నారు. ఇది ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకేనన్నారు. పోలీసులు వైకాపా కార్యకర్తల వ్యవహరిస్తున్నారని విమర్శించారు.

# 8న నవనీత సేవకు హాజరు కావాలి

బొబ్బిలి, జనవరి 4 ప్రభాతవార్త : ఈనెల 8న శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో నవనీతి సేవ జరుగుతుందని ఆలయ దర్మకర్త ఆర్‌విఎస్‌కెకె రంగారావు (బేబినాయన) తెలియజేసారు. బుదవారం స్థానిక ధర్బార్ మహాల్లో విలేకర్లసమావేశం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా రుక్మిణీ సత్యబామసమేత శ్రీవేణుగోపాలస్వామి ప్రపధంగా అతివైభవంగా ఈనెల 8ర జరుగుతుందని అన్నాకు. ఈకార్యక్రమంలో ఆహోభిలం జీయర్‌స్వామి ముఖ్యఅతిగా హాజరుఅవుతారని అన్నారు. ఆసందర్భంగా ఈకార్యక్రమంలో బొబ్బిలి రాజ వంశాలవారు ఆద్వర్యంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంకు భక్తులు పెద్దఎత్తున పాలొనాలని ఆయన కోరారు.

పార్వతీపురం మన్యం విజయనగరం

# వార్త

గురువారం, 05 జనవరి 2023

# బీసీల్లో ఎవరికి టికెట్ ఇచ్చినా అభ్యంతరం లేదు



విజయనగరం (ప్రభాత వార్త) : విజయనగరం నియోజకవర్గంలో బీసీలకు రాజ్యాధికారం దక్కేంతవరకు తాను అలుపెరగని పోరాటం చేస్తానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిళ్ల విజయ్ కుమార్ స్పష్టం చేశారు. ఈ నియోజకవర్గంలో బీసీ కులానికి చెందిన ఏ ఒక్కరికి టికెట్ కేటాయించినా తనకు అభ్యంతరం లేదని, బీసీ అభ్యర్థి విజయానికి శక్తి వంచన లేకుండా తన వంతు కృషి చేస్తానని విజయ్‌కుమార్ పేర్కొన్నారు. రింగ్ రోడ్డులో గల తన స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన జ్యోతిరావు పూలే విగ్రహం పక్కన ఆయన భార్య సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేయడం హర్షనీయమని, సావిత్రిబాయి విగ్రహం ఏర్పాటు చేయడం తాము సాధించిన తొలి విజయంగా అభివర్ణించారు. అయితే గత పదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన పూలే విగ్రహం పక్కన సావిత్రిబాయి విగ్రహం ఇప్పటికిప్పుడు ఏర్పాటు చేయడం తాము తీసుకువచ్చిన బీసీ నినాద ఫలితమేనన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సావిత్రిబాయి పూలే విగ్రహం ఏర్పాటు చేసి బీసీలను మభ్య పెట్టకుండా వచ్చే ఎన్నికల్లో బీసీ వర్గానికి టికెట్ కేటాయించేలా కృషి చేస్తే గౌరవప్రదంగా ఉంటుందని హితవు పలికారు. విజయనగరంలో 90 శాతం మంది ఉన్న బీసీలు ఎప్పుడూ పల్లకి మోసే బోయిలుగా మిగిలిపోతున్నారన్న విషయాన్ని బీసీ ప్రజలు గ్రహించాలని సూచించారు. ఈ సమావేశంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు అవనాపు విజయ్, మాజీ కౌన్సిలర్లు గాడు అప్పారావు, చందక రమణ, బీసీ నాయకులు రౌతు శ్రీనివాసరావు అలియాస్ (చంటి), గుంప అప్పలరాజు, కంది అప్పారావు, పిన్నింటి నాగభూషణం, రామేశ్వరం అప్పారావు, గుమ్మడి సూర్యనారాయణ, హంస శ్రీను, శబరిష్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్



గుర్ల, జనవరి 4 ప్రభాతవార్త : తహశీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సూర్యకుమారి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. బుధవారం ఉదయం కార్యాలయాన్ని సందర్శించిన సమయంలో డిప్యూటీ తహశీల్దార్ సూర్యనారాయణ, ఆర్ఐ అప్పల రాజు, సీనియర్ అసిస్టెంట్ శంకర రావులు ఉన్నారు. ఆ సమయంలో తహశీల్దార్ లేక పోవడంతో వివరాలు తెలుసుకుని ఫోన్‌లో మాట్లాడారు. భూసర్వే పరిస్థితిపై వివరాలు తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు పరిస్థితిపై ఆరా తీసిన కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అసంపూర్తిగా ఉన్న భవనాన్ని చూసి పరిస్థితి తెలుసుకున్నారు. భవనం కొరత ఉందని సిబ్బంది తెలపడంతో కొత్త భవనం మంజూరుకు కృషి చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ద్వారపూడిలో పెన్షన్లు పంపిణీ చేసిన జెడ్పీటీసీ



విజయనగరం రూరల్ జనవరి 4 ప్రభాతవార్త: జనవరి నుంచి పెంచిన పెన్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం పండుగ వాతావరణం లో నిర్వహిస్తోంది. ఇందులో భాగంగానే బుధవారం విజయనగరం మండలం ద్వారపూడిలో జెడ్పీటీసీ సభ్యులు కెల్ల శ్రీనువాసరావు ఇంటికి వెళ్ళి పెన్షన్లు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ పెన్షన్లు పెంచారని ఇంటి ఇంటికి వెళ్ళి నాయకులు ప్రచారం చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు నడిపేన శ్రీను వాసరావు, కెల్ల త్రినాథరావు, బూడిద ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించండి



బొండపల్లి, జనవరి 4 ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజలతో పాటు అవ్వా, తాతల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పల నర్సయ్య కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో బుధవారం మండలపరిషత్ అధ్యక్షుడు చల్లచల్లంనాయుడు అధ్యక్షతన వైఎస్సార్ పింఛన్ కానుకలో భాగంగా నూతనంగా మంజూరైన పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజల కష్టాలను తెలుసుకున్న జగనన్న అదికారం వచ్చిన వెంటనే పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేశామని గుర్తు చేశారు. కుటుంబాలు ఆర్థికంగా బలపడుతున్నది ముఖ్యమంత్రి వల్లేనని ఇందులో భాగంగా వైఎస్సార్ పింఛన్ కానుకను 2,700 పెంచడం జరిగిందన్నారు. అలాగే ప్రజలు ఆశీస్సులు ముఖ్యమంత్రి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఎ.ఎం.సి చైర్మన్ వి.ముత్యాలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు రాపాక సూర్యప్రకాశరావు, వైస్ ఎంపిపి బొండపల్లి ఈశ్వరరావు, ఎంపిడిఓ వేదవతి, తహశీల్దార్ శ్రీనివాసమిశ్రా, పిఎసిఎస్ అధ్యక్షులు మహంతి రమణ పాల్గొన్నారు.

# మండలాన్ని అబివృద్ధి పథంలో నడిపిస్తాం



బలిజిపేట, జనవరి 4ప్రభాతవార్త : మండలాన్ని అభివృద్ది పథంలో నడిపాలన్నదే తన ధ్యేయమని ఎమ్మెల్యే అలజంగి జోగారావు అన్నారు. బుధవారం స్థానిక మండల కేంద్రంలో జగనన్న పెన్షన్ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన సొంతనియోజక వర్గంలో ఉన్న మీరంతా నాకు ఆత్మీయులన్నారు. నాపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతగా నాయొక్క శాయుశక్తుల కృషి చేసి అభివృద్దిపథంలో నడిపిస్తామని అన్నారు.తుమరాడ, సుభద్ర గ్రామాలకు ఇంటింటికి కుళాయి పథకం మంజూరి చేసామని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరకు ఫించన్లు, జగన్న గృహాలు మంజూరిచేసామని అన్నారు. మీయొక్క సమస్యలు పై నేను వెంటనే స్పందిస్థానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు 90శాతం పూర్తి చేసిన మన ముఖ్యమంత్రికి మనం ఎంతైనా రుణపడి ఉంటామన్నారు. వచ్చే ఎన్నికల్లో మీరు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. మళ్ళీమన జగన్‌మోహనరెడ్డి ముఖ్యమంత్రిగా వచ్చేవిధంగా మీరు సైనికుల పని చేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా ప్రపంచ బ్రెయిలీ దినోత్సవం



మక్కువ, జనవరి 4 ప్రభాతవార్త : ప్రపంచ బ్రెయిలీ దినోత్సవాన్ని మక్కువ మండలంలో వెంకట భైరిపురం జిల్లా పరిషత్ హై స్కూల్లో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. లూయిస్ చిత్రపటానికి హెచ్ఎం పద్మావతి, సిబ్బంది చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అందులు చదువుకొని అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నారంటే బ్రెయిలీలిపి కారణమన్నారు.

# ఘోరంగా పారిశుధ్ద్య నిర్వహణ

### – కాలువల్లో పేరుకుపోయిన చెత్త – ప్రజల ప్రాణాలతో చెలగాటం

### – ఇదీ గుంకలాం దుస్థితి



**విజయనగరం రూరల్, జనవరి 4 ప్రభాతవార్త :**
విజయనగరం మండలం గుంకలాంలో పారిశుధ్యం ఘోరంగా ఉంది. కాలువలన్నీ పూడికతో నిండిపోయాయి. కారణంగా ఓ వైపు దోమల బెడద.. భరించలేని దుర్వాసనతో గ్రామస్తులు సతమతమవుతున్నారు. పంచాయతీల నిర్వహణకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని పదే పదే చెబుతున్నా ఆ స్థాయిలో పనులు జరగకపోగా కనీసం పారిశుధ్యం నిర్వహణను కూడా గాలికొదిశారు. సచివాలయ వ్యవస్థలో సిబ్బంది ఎంతమంది ఉన్నా.. వాలంటీర్లు ఉన్నా ఎవరూ ప్రజల ఆరోగ్యంపై దృష్టి సారించే పరిస్థితి కానరావడం లేదు. ముఖ్యంగా పల్లెల్లో పారిశుధ్యం అధ్వాన్నంగా తయారైంది.దీంతో దోమలు, ఆరోగ్యం సమస్యలు వెంటాడుతూనే ఉన్నాయి. అయినా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులెవరూ పారిశుధ్యం నిర్వహణను గాలికొదిలేస్తున్నారని విమర్శలు వినిపిస్తు న్నాయి. పారిశుధ్యం నిర్వహణకు ప్రత్యేక విభాగం ఉన్నా పంచాయతీల్లో అపరిశుభ్రత తాండ విస్తోంది. జిల్లా కేంద్రమైన విజయనగరం మండలంలోనే ఈ దుస్థితి ఉంటే జిల్లాలో పరిస్థితి ఏమేరకు ఉంటుందో చెప్పనక్కర్లేదు.కనీసం సంక్రాంతి పండగకైనా పల్లెలను పరిశుభ్రంగా తీర్చిదిద్దా లని స్థానికులు కోరుతున్నారు.

# నిరుపేద పిల్లలకు రూ.లక్ష వితరణ

### – హైదరాబాద్ కారంకి ఫౌండేషన్ ఉదారత



**నెల్లిమర్ల, జనవరి 4 ప్రభాతవార్త :**
నెల్లిమర్ల జూట్ మిల్లుకు సమీపంలో ఉన్న నిరుపేద పిల్లలు గంగ, చినతల్లి, సరస్వతిల పేరు మీద ఉమ్మడిగా హైదరాబాద్‌కు చెందిన కారంకి ఫౌండేషన్ ప్రతినిధులు బుధవారం నెల్లిమర్ల పోస్టాఫీస్‌లో లక్ష రూపాయిలను ఫిక్సిడ్ డిపాజిట్ చేశారు.ఈ బాండ్లను ఆ చిన్నారులకు స్థానిక కస్తూరిబా పాఠశాల వద్ద ఎంఎల్‌ఏ బడ్డుకొండ అప్పలనాయుడు చేతుల మీదుగా ఆ చిన్నారులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ పరిశీలకుడు అంధవరపు సూరిబాబు, కారంకి ఫౌండేషన్ ప్రతినిధులు కెవి శివనారాయణ, పిట్టా వెంకటరమణబాబులతో పాటు ఎంపీపీ అంబల్ల సుధారాణి, దక్షిణ మద్య రైల్వే సలహా మండలి సభ్యుడు అంబళ్ల శ్రీరాములునాయుడు,తహసీల్దార్ కెవి రమణరాజు, కస్తూరిబా గాంధీ విద్యాలయ ప్రత్యేక అధికారి ఉమ, అట్టాడ శ్రీనివాసరావు, కె.చక్రవర్తి పాల్గొన్నారు.

# గణిత క్యాలెండర్ ఆవిష్కరణ



**బాడంగి, జనవరి 4 ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ గణిత ఫోరమ్ ఆధ్వర్యంలో తయారు చేసిన గణిత క్యాలెండరును బాడంగి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.అక్కారావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గణిత క్యాలెండర్ విశిష్ట తను రాష్ట్ర గణిత ఫోరమ్ గౌరవ అధ్యక్షులు సిద్దాంతం త్రినాథరావు వివరించారు. బుధవారం కార్యక్రమంలో గణిత ఫోరమ్ ప్రతినిధులు సత్యన్నారాయణ, సింహాచలం, మోహన్, ఈశ్వరరావు, రమేష్, రవి, దుర్గా ప్రసాదరావు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ లబ్ధిదారులకు అకౌంట్ తప్పనిసరి



**కురుపాం, జనవరి 4 ప్రభాతవార్త :**
ఉపాధి హామీ పథకంలో ప్రతి లబ్ధిదారులకు బ్యాంక్ అకౌంట్ తప్పనిసరని పి.డి రామచంద్రరావు అన్నారు. బుధవారం స్థానిక వైయస్సార్ క్రాంతి పథక కార్యాలయం వద్ద కురుపాం గుమ్మలక్ష్మీపురం, జియ్యంవలస మండలాల ఉపాధి హామీ సిబ్బందికి పిడి రామచంద్రరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి మండలంలో ఈ పదో తేదీలోగా 5000 నుండి 7000 మంది లేబర్ కు పని కల్పించేలా కృషి చేయాలని అలాగే ప్రతి ఒక్క ఉపాధి హామీ లబ్ధిదారుడు అకౌంట్‌కు తప్పనిసరిగా ఆధార్ సీడింగ్ చేయించాలని, ఉపాధి హామీ పని దగ్గర నుంచి వేతనదారుల యొక్క హాజరును ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా అప్లోడ్ చేయాలని ఇవన్నీ కూడా చేయడానికి క్షేత్రస్థాయిలో ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు పనులన్నీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఏపీడి చంద్రమ్మ, ఏపీవోలు పి. బావాజీ, శివరామకృష్ణ ఆర్.సురేష్ నాయుడు, ఈసీలు డిఎస్ఆర్‌వి మూర్తి, మనోజ్, తేజ, టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గుజ్జంగి వలస గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు



**గుర్ల, జనవరి 4 ప్రభాతవార్త:**
మండలంలో గుజ్జంగివలస గ్రామంలో ముమ్మరంగా పారిశుధ్య పనులు చేపడుతున్నారు. గత కొన్ని రోజులుగా గ్రామంలో ఉన్న వీధి కాలువల్లో పేరుకు పోయిన చెత్తా చెదారాన్ని కులీలుతో తీయిస్తున్నారు. వీధి దీపాలు వేస్తున్నారు. పారిశుధ్య పనులు ను సర్పంచ్, గ్రామ కార్యదర్శి పర్యవేక్షణలో జరుగుతున్నాయి. గ్రామాన్ని పారిసుద్య రహితంగా గ్రామాన్ని తయారు చేసుకోవదానికి సహకరించాల న్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు తోడ్పాటు ఇవ్వాలని కోరారు. చెత్తా చెదారాన్ని దూర ప్రాంతాలకు వేయాలని సూచించారు.

# రాంబాబు సేవలు చిరస్మరణీయం



**వీరఘట్టం, జనవరి 4 (ప్రభాత వార్త) :**
రాంబాబు చేసిన సామాజిక సేవలు చిరస్మరణీయమని, వాటి వలనే వ్యక్తుల ఔన్నిత్యాన్ని మరింత రెట్టింపు చేస్తామని ఎఐటికెఎస్ఎస్ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ తూర్పుకాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బొబ్బాది పకీరునాయుడులో ఉన్నారు. బుధవారం మండలంలోని కంబర గ్రామంలో తూర్పుకాపు కార్పొరేషన్ మాజీ రాష్ట్ర డైరెక్టర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పొదిలాపు కృష్ణమూర్తి నాయుడు అన్నయ్య పొదిలాపు లక్షున్నాయుడు కుమారుడు పొదిలాపు రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఈ సందర్భంగా రాంబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్దాంజలి ఘటించారు. సందర్భంగా మాట్లాడుతూ ఎంతో సున్నిత స్వభావం, ఇతరులకు సహాయపడాలనే మంచి గుణం గల మంచి వ్యక్తి రాంబాబు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎఐటికెఎస్ఎస్ జాతీయ స్టీరింగ్ కమిటీ ఆర్గనైజింగ్ కన్వీనర్ కద్దాల శ్యామసుందరరావు, జాతీయ కోకన్వీనర్ కొమ్ము రమణమూర్తి, యువజన విభాగ రాష్ట్ర సహాధ్యక్షులు దన్నాన జోగినాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షులు మత్స పుండరీకం, శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు కోయిలాపు శ్రీనివాసరావు, జిల్లా నేత జానీ తదితరులు ఉన్నారు.

# అవ్వా తాతలకు వరం వైఎస్సార్ పెన్షన్ కానుక



**సీతంపేట, ప్రభాతవార్త జనవరి 4 :**
అవ్వా,తాతలకు వైఎస్సార్ పెన్షన్ కానుక వరమని పాలకొండ ఎమ్మెల్యే కళావతి అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్ కొత్త పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల్లో ఇచ్చిన హామి మేరకు పెన్షన్ పెంపు చేయడం జరిగిందన్నారు. ఇచ్చిన హామిని శతశాతం పూర్తిచేసిన ఘణత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దేనని పేర్కొన్నారు.అనంతరం పెన్షన్‌లను లబ్ధిదారులకు పంపిణి చేసారు. కార్యక్రమంలో మండల ఎంపిపి బిడ్డిక ఆదినారాయణ,ఎంపిడివో గీతాంజలి,ఏఎంసి డైరెక్టర్ మోహనరావు, జెడ్‌పిటిసి ప్రతినిధి రాము,వైస్ ఎంపిపి కుండంగి సరస్వతి,ఈఓపిఆర్‌డి సత్యం, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# కోవిడ్ కేసుతో ప్రజల్లో భయాందోళనలు..!

### – ప్రమాదం లేదన్న డిఎంహెచ్ఓ



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త :**
కోవిడ్ కొత్త వేరియంట్ భయాందోళనలు నెలకొంటున్న ప్రస్తుత తరుణంలో జిల్లాలో తాజాగా కోవిడ్ కేసు నమోదవడంతో జిల్లా ఒక్కసారిగా ఉలిక్కి పడింది. ఇప్పుడిప్పుడే కోవిడ్ బారినుండి బయటపడి సాధారణ కార్యకలాపాలలో నిమగ్నమైన ప్రజలు అక్కడక్కడా కొత్తకేసుల నమోదు వార్తలు వస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. మూడు రోజుల క్రితం ఆస్ట్రేలియా నుంచి వచ్చిన బొండపల్లికి చెందిన దంపతుల్లో భార్యకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ అవడంతో వైద్యాధికారులు అప్రమత్తమయ్యారు. ఈ మేరకు జిల్లా వైద్య,ఆరోగ్యాధికారి డా.ఎస్.వి.రమణకుమారి బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించి ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లండించారు. వ్యాక్సిన్ వేసుకున్న వారు భయపడాల్సిన పనిలేదని స్పష్టం చేసారు. ప్రస్తుత వాతావరణం పొగమంచుతో కూడి ఉందని,దానివలన జలుబు, దగ్గు, జ్వరం వచ్చే అవకాశం ఉండడంతో తగు జాగ్రత్తలు తీసుకోవాలని,వేడిగా ఆహారాన్ని భుజించాలన్నారు.కోవిడ్ లక్షణాలు కనిపిస్తే పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. జనవరి 1న బొండపల్లికి చెందిన భార్యాభర్తలు ఆస్ట్రేలియా నుండి సింగపూర్ మీదుగా విశాఖపట్నం ఎయిర్ పోర్టులో దిగారని,వారిలో ఎలాంటి కోవిడ్ లక్షణాలు లేవని, వారికి రాపిడ్ పరీక్షలు చేయగా ఇద్దరికీ పాజిటివ్ వచ్చిందన్నారు. ఆ తరువాత ఆర్‌టిపిసిఆర్ పరీక్ష చేయగా భార్యకు పాజిటివ్,భర్తకు నెగటివ్‌గా నిర్ధారణ అయిందన్నారు. వారిని బొండపల్లిలో హోం ఐసోలేషన్‌లో ఉంచి వైద్యుల పర్యవేక్షణ చేస్తున్నారని వారిద్దరూ ప్రస్తుతం ఆరోగ్యంగానే ఉన్నారన్నారు. వీరు 3డోసులలో వాక్సినేషన్ వేయించుకున్నప్పటికీ కోవిడ్ వచ్చింది కావున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే 80శాతం మందికి వాక్సినేషన్ పూర్తి అయిందని,మిగిలిన వారు కూడా ముందుకు వచ్చి వాక్సిన్ వేయించుకోవాలని, వాక్సిన్ వేయించుకున్నవారికి కోవిడ్ వచ్చినా ప్రమాదం తగ్గుతుందన్నారు. వాక్సిన్ వేయించుకున్నా సరే మాస్క్ తప్పనిసరిగా వాడాలని,చేతులు తరచుగా కడుక్కోవాలని,భౌతిక దూరం పాటించాలన్నారు. పండగలు,వేడుకలకు అవసరమైతే తప్ప దూరంగా ఉండడం మంచిదని ఆమె తెలిపారు.

# ఆ జిఓలు అధికార పక్షానికి వర్తించవా?

### – టిడిపి నాయకుల సూటి ప్రశ్న



**నెల్లిమర్ల, జనవరి 4 ప్రభాతవార్త :**
రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం బ్రిటిష్ పాలన సాగిస్తున్నదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు సువ్వాడ రవి శేఖర్, డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ ఆరోపించారు. నగర పంచాయతీలోని జరజాపుపేటలో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. సీఎం జగన్ పాలనా తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సెక్షన్ 30,జిఓ నం.1 నియంతృత్వ పాలనకు నిదర్శనమని అన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఖూని అయ్యిందని వారు పేర్కొన్నారు. సభలను, ర్యాలీలను నిషేదించడంలో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. చంద్రబాబుకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక అరాచక జిఓలను జారీ చేశారని వారు వివరించారు. ప్రజలు జగన్ పాలనను గమనిస్తున్నారని అన్నారు.సిఎం జగన్ జారీ చేసిన జిఓలు అధికార పక్ష నాయకులకు వర్తించవా? అని వారు ప్రశ్నించారు.ఉత్తర్వులు జారీ చేసిన రోజే ముఖ్యమంత్రి జగన్ రాజమండ్రిలో ఎలా సభ నిర్వహించారని, విజయనగరం కలెక్టర్ కార్యాలయం సమీపంలో మంత్రి బొత్స సత్యనారాయణ ఎలా సభ నిర్వహించారని వారు ప్రశ్నించారు. ప్రభుత్వం జారీ చేసిన జిఓలు తక్షణమే ఉపసంహరించుకోవాలని ,లేదంటే పోరాటం తప్పదని బంగార్రాజు, రవిశేఖర్, చంద్రశేఖర్ హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు, జిల్లా కార్యదర్శి లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి లీలావతి, నాగేశ్వర రావు, అవనాపు సత్యనారాయణ,అట్టాడ శ్రీధర్ (బుజ్జి),కింతాడ కళావతి,కాళ్ల సత్యవతి, కాళ్ల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బారం.. అభివృద్ధి శూన్యం

### – మాజీ ఎమ్మెల్యే కోళ్ల



**శృంగవరపుకోట, జనవరి 4 ప్రభాతవార్త :**
వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం పూర్తిగా అప్పుల్లో కూరుకుపోయిందని అభివృద్ధి కుంటుపడిందని ఎస్.కోట టీడీపీ పార్టీ మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు. బుధవారం ఎస్ కోటలోని బర్మకాలనీ చాకలి వీదిలో "మనఖర్మ మనరాష్ట్రానికి" కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను,అరాచకాలు, అవినీతి వాటిపై ప్రజలకు వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వ్యవస్థలు నాశనమైయ్యాయని ధనార్జనే ధ్యేయంగా వైసీపీ పరిపాలన సాగిస్తుందన్నారు.టీడీపీ పార్టీతోనే రాష్ట్రభివృద్ధి జరుగుతుందని,పార్టీ అదినేత చంద్రబాబు నిర్వహిస్తున్న సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైసీపీ పార్టీ ఓర్వలేక పోతున్నారని తెలిపారు. ఏది ఏమైనా రానున్నది టీడీపీ ప్రభుత్వమేనని ,వైసీపీ ప్రభుత్వానికి ప్రజలు తరిమి తరిమి కోడతారని ఆమె తెలిపారు.ఈకార్యక్రమంలో మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జిఎస్ నాయుడు, విశాఖ పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాపుగంటి శ్రీనువాసరావు, ఐటిడిపి రాష్ట్ర సెక్రటరీ సిహెచ్ కిరణ్ పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమగ్ర భూసర్వేతో అద్భుత ఫలితాలు

### – ఎమ్మెల్యే అప్పలనరసయ్య



**గజపతినగరం జనవరి 4 ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర భూసర్వేలో చిన్నపాటి లోపాలు ఉన్నాయని, వాటిని అధిగమిస్తే నూరుశాతం అద్భుత ఫలితాలు సాధించవచ్చని స్థానిక శాసనసభ్యులు బొత్స అప్పలనరసయ్య అన్నారు. ఈ విషయాన్ని జిల్లా మంత్రి బొత్స సత్యనారాయణ ద్వారా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లనున్నట్లు తెలిపారు. బుధవారం స్థానిక మండల సర్వసభ్య సమావేశం సమావేశానికి ఆయన హాజరయ్యారు. సమగ్ర భూ సర్వేపై తహశీల్దార్ మరడాన అరుణకుమారి సభలో వివరిస్తుండగా, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు క్షేత్రస్థాయిలో తలెత్తుతున్న సమస్యలను ఆమె దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఎమ్మెల్యే అప్పల నరసయ్య కలుగ జేసుకుని, ఎక్కడ కూడా 20% దాటి భూ సర్వే పూర్తి చేయకపోవడానికి గల కారణాలు ఏమిటి అని తాసిల్దార్ని ప్రశ్నించారు. తక్కువ సమయం, వివాదస్పద సమస్యలు కారణంగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే స్థానిక ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అవసరమని, వారి సహాయాన్ని తీసుకుంటే నూటికి నూరు శాతం మంచి ఫలితాలు వచ్చునన్నారు. తద్వారా ప్రభుత్వానికి ఈ కార్యక్రమం మంచి పేరు తీసుకువస్తుంది అన్నారు .అలాగే ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పింఛన్లపై ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేయడం తగదన్నారు. పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వము పింఛన్లు అందజేస్తుందన్నారు. ఏ ఒక్క చోట కూడ పింఛన్లు కోత విధించడం జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లాన జ్ఞానదీపిక జడ్పీటీసీ గార తువుడు, వైస్ ఎంపీపీ కర్రి శ్రీదేవి, జి.దమయంతి, ఏఎంసీ చైర్మన్ వేమలి ముత్యాలనాయుడు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సామంతుల పైడిరాజు, పిఎసిఎస్ అధ్యక్షులు కరణం ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో కూర్మారావుకి స్వర్ణం



**గరివిడి, జనవరి 4 ప్రభాతవార్త :**
రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో శ్రీరాంనగర్, శ్రీరాంజూనియర్ కళాశాలకు చెందిన టి.కూర్మారావునే విద్యార్థికి బంగారు పతకం లభించింది. రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ వాలీబాల్ పోటీలు యలమంచిలిలో ఇటీవల జరిగాయి. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కూర్మారావుకి స్వర్ణ పతకం వరించింది. స్వర్ణ పతక విజేత కూర్మారావుకి కళాశాల కరస్పాండెంట్ టి.కమలాకరరావు, ప్రిన్సిపాల్ ఎం.బాస్కరరావు, పి.డి.బి. శ్రీనివాసరావు, బి.రవి తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందించారు.

# పప్పుల చీటీలు కట్టించి మోసపోయాం..!

### – ఖాతాదారుల ఒత్తిడితో తీవ్ర మానసిక వేదన – 'ఎఆర్ బెనిఫిట్ ఫుడ్' ఏజెంట్లు నిరసన



**విజయనగరం కలెక్టరేట్, జనవరి 4 ప్రభాతవార్త :**
ఇటీవల వెలుగులోకి వచ్చిన 'పప్పుల చీటీల మోసం'లో బాధితులు సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది.ఈ ఉదంతంలో మోసపోయిన వారంతా ఒక్కొక్కరుగా రోడ్లపైకి వచ్చి తమకు జరిగిన అన్యాయంపై గగ్గోలు పెడుతున్నారు. దాదాపుగా విజయనగరం డివిజన్‌లోని అన్ని మండలాల్లోనూ బాధితులున్నారు. వీరంతా మధ్యవర్తుల ద్వారా మోసపోయిన వైనాన్ని వివరిస్తూ లబోదిబోమంటున్నారు. నెల్లిమర్ల మండలం కొండగుంపాం సచివాలయ పరిధిలో పనిచేస్తున్న వాలంటీరు శ్రీలేఖ 'ఎ.ఆర్ బెనిఫిట్ ఫుడ్' పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి పరారైన సంగతి తెలిసిందే. ఆమెకు సమీప బంధువైన మజ్జి రమేష్,మజ్జి అప్పలరాజులతో కలిసి తమకు తెలిసిన బంధువులు, మిత్రుల వద్ద నుండి నెలకు 3వందల రూపాయలు చొప్పున సంవత్సరం పాటు 3వేల ఆరువందల రూపాయలను ఒక్కొక్కదగ్గర నుంచి వసూలు చేసి బోర్డు తిప్పేసారు. విజయనగరం చుట్టుపక్కల ఆయా మండలాల్లోని గ్రామాలతో పాటు విజయనగరం,నెల్లిమర్ల నగర పంచాయితీల్లో వేలాది మంది నుంచి కోట్లాది రూపాయలను ఈ విధంగా వసూలు చేసి సదరు నిర్వాహకులు పరారయ్యారు. ఈ పథకంలో డబ్బులు కట్టినవారికి 24రకాల నిత్యావసర వస్తువులను అందజేస్తారు. సంవత్సరం అంతా కడితే డిసెంబరు నెలలో సరకులను అందజేయడం జరుగుతుంది. దీంతో సంక్రాంతి పండగకు అక్కరకు వస్తాయని ఎదురు చూసిన వారంతా ఖంగుతిన్నారు. నిర్ణీత కాలపరిమితి ముగియడంతో సరకులను ఇవ్వాలని మధ్యవర్తులను అడుగగా మోసం వెలుగు చూసింది.ఈ చీటీల వసూలు కోసం వారు ఆయా ప్రాంతాలలో కమిషన్ ప్రాతిపదికన ఏజెంట్లను కూడా నియమించుకున్నారు. ఇప్పుడు ఈ చీటీలు కట్టిన వారంతా ఏజెంట్లను నిలదీస్తుండడంతో ఏం చేయాలో పాలుపోక తలలు పట్టుకుంటున్నారు. ఈ విధంగా తమ బంధువులు,తెలిసిన వారిదగ్గర నుంచి లక్షలాది రూపాయలను వసూలు చేసి సదరు నిర్వాహకులకు అందజేసారు.తీరా వారు పరారవడంతో ఏజెంట్లపై తీవ్ర ఒత్తిడి తెస్తున్నారు. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లోని ఏజెంట్లంతా కలిసి బుధవారం జిల్లా కలెక్టరేట్ వద్ద నిరసన చేపట్టారు. నిర్వాహకులు చెప్పిన మాటలు విని కమిషన్‌కు ఆశపడి ఈ స్కీంలో చేర్పించామని ఇప్పుడు వారంతా తమపై తీవ్ర ఒత్తిడి తెస్తూ నానా దుర్భాషలాడుతున్నారని వాపోయారు. ఈ పరిస్థితిపై జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి నిందితులను పట్టుకుని తమకు న్యాయం చేయాలని కోరారు. సమస్య పరిష్కారం కాకపోతే తమకు చావే శరణ్యం అని వాంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన డిపో రైస్ స్వాధీనం



**సాలూరు, జనవరి 4 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ప్రజా పంపిణీ పథకం ద్వారా తక్కువ ధరకు చౌకుదారు డిపోలలో అందించే బియ్యం అక్రమంగా నిల్వఉంచి అక్రమ దారులు పక్కదారులలో ఎక్కువ రేటుకు అమ్ముకొని దందా సాగిస్తున్నారు. అలాంటి వారిపై పోలీస్ శాఖ నిఘాపెంచి అక్రమంగా డిపో రైస్ తరలిపోకుండా చూస్తున్నారు.అందులో భాగంగా సాలూరు మండలం పెదబోరబంద గ్రామంలో డిపో రైస్ నిల్వచేసి ఉందని సమాచారం అందుకున్న రూరల్ ఎస్ఐ ప్రయోగమూర్తి, బుధవారం గ్రామానికి చేరుకుని దాడులు నిర్వహించారు. ఈ దాడులలో అదే గ్రామానికి చెందిన వి.శ్రీనివాసరావు అక్రమంగా నిల్వ ఉంచిన 1, 270 కిలోల పీడీఎస్ రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు.

# ఇది ప్రజాస్వామ్యమా? రాచరికమా? : మాజీ మంత్రి కోండ్రు



**రేగిడి, జనవరి 4 ప్రభాతవార్త**
రాజకీయ పార్టీలను నియంత్రించాలనే ఉద్దేశ్యంతోనే బహిరంగ సభలు, ర్యాలీలను నిషేదిస్తూ అర్ధరాత్రి వేళ హడావిడిగా ఉత్తర్వులు ఇవ్వడం ద్వారా వైసిపి ప్రభుత్వం తన నిరంకు శత్వ ధోరణి బయటపడిందని ఇది ప్రజాస్వామ్యమా? రాచరికమా? అని మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ప్రజా వ్యతిరేకత రోజు రోజుకి పెరుగుతుందన్నారు. ఆర్టికల్ 19ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నిషేదించాలని వైసిపి ప్రభుత్వం నిర్ణయించుకుందా? ఖచ్చితంగా ఏదో ఒక రోజు జీవించే హక్కును కూడా హరించే విధంగా వీళ్ల ప్రవర్తన ఉంది, ముఖ్యమంత్రి హోదాలో జగన్‌రెడ్డి విజయవాడ బెంజి సర్కిల్‌లో అన్ని మార్గాలు మూసేసి చెత్త వాహనాలకు, రేషన్‌బళ్లకు జెండాలు ఊపలేదా? అప్పుడు ప్రజలకు కలిగిన ఇబ్బందులు కనిపించలేదా? ముఖ్యమంత్రి పర్యటన అనగానే అన్నీ మార్గాల్లో దుఖాణాలు మూయించేస్తున్నారు. ఆర్టీసీ బస్సులు పార్టీ కార్యక్రమాలకు మళ్లించేస్తున్నారు. ఇవేవీ జన జీవనాన్ని స్తంభింపజేయడం లేదా? శాంతిభద్రతల పేరుతో హక్కులు కాలరాయడం రాజ్యాంగ ఉల్లంఘనే అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ సమావేశాలకు సైతం పూర్తి స్థాయిలో భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర హోమ్‌శాఖకు ఉంది, పోలీసులకు ముందుగానే అనుమతులకు లేఖలు ఇచ్చినా తగినంత భద్రత ఇవ్వకపోవడం శోచనీయమన్నారు. వైసిపి ప్రభుత్వంకు ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత పెరుగుతుందనే భయంతో ఈ చీకటి జీవోలు అమలు చేస్తున్నారని కోండ్రు మండిపడ్డారు. జీఓ ఆర్టీ 01 తీసుకురావడంతో కందుకూరు ఘటనలో వైసిపి కుట్రకోణం ఉందని మాకు అనుమానాలున్నాయి. వైసిపి వాళ్ల ఉద్దేశపూర్వకంగా అలజడి, తోపులాట సృషించారని మాకు అనుమానాలున్నాయి. దీనిపై సిబిఐతో లోతుగా విచారణ చేయించాలని వైసిపి ప్రభుత్వాన్ని కోండ్రు మురళీమోహన్ డిమాండ్ చేశారు.

### మద్దువలస అంబేద్కర్ గురుకుల కాలేజీలో

# విద్యార్థులకు అన్నీ ఇబ్బందులే?

### – రుచిలేని భోజనం, దోమల్లో పడుకోవడం



**వంగర, జనవరి 4 ప్రభాతవార్త :**
మండలం మద్దువలస జిఎంసి బాలయోగి గురుకుల కాలేజీలో 575 మంది విద్యార్థులు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అక్కడ విద్యార్థులకు భోజన,వసతి తదితర అన్నీ సమస్యలే, సమస్యలు.భోజనం నుండి నిద్ర పోయే వరకూ సమస్యలతో సత మతమవుతున్నారు. ఆకాలేజీ లో వార్డెన్ 575 మంది విద్యార్థులకు వార్డెన్ పెట్టిందేతినాలి. ఎలావున్నా అ భోజనాన్నే తినాలి. మాట్లాడానికి లేదు. ఇదీ మద్దువలస జిఎంసి బాలయోగి కాలేజీ పరిస్థితి. గురుకుల కాలేజీనిజి బుధవారం వెళ్లి భోజనం,తదితర వాటిని పరిశీలించగా ఈ దినం విద్యార్థులకు పెట్టిన రుచి,శుచి లేని వంటలతో సరిపెడుతున్నారు. వెజిటబుల్ బిర్యానీ (పలావా) తెల్లగా,వైట్ రైస్ లా, తినటానికి కూడా పనికి రాని వంట చేసి 575 మంది విద్యార్థులకు పెట్టటం, వార్డెన్ పెట్టిందే తినటం తప్ప వేరే గత్యంతరం లేదు. దీంతోవిద్యార్థులు,తప్పనిసరి పరిస్థితిలో భోజనం చేయక తప్పటంలేదని,భోజనం చేసిన విద్యార్థులు బాగు లేదని అంగీకరించారు. హాస్టల్లో వండిన బిర్యానీని పరిశీలించిగా ఆ బిర్యానీ తెల్లగా, రుచిలేకుండా ఉందని కాలేజీ వార్డెన్ దుర్గమ్మను ప్రశ్నించగా ప్రభుత్వం ఇస్తున్న సామగ్రితో వంటలు చేపించి విద్యార్థులకు పెడుతున్నామని తెలియజేశారు. అంతేకాకుండా రసం కూడా మంచినీళ్ల వలే ఉండి ఏమీ రుచికరంగా లేదన్నది చెప్పకతప్పదు. ఈ విధంగా రుచికర మైన భోజనం 575 మంది పిల్లలకు పెట్టకపోయిననూ ఎవరూ పట్టించుకోవడం లేదన్నది ఆరోపణలున్నాయి. ఇదిలావుండగా రాత్రి పూట పడుకొనే డార్మెటరీ గదిలో పూర్తిగా సంవత్సరాలుగా ఫ్యాన్లు తిరగకపోవటంతో విద్యార్థులు తీవ్రఇబ్బందులకుగురౌతున్నట్లు స్వయంగా తెలియజేయడంలో ఆకాలేజీలో విద్యార్థుల పరిస్థితి ఏవిధంగా ఉందన్నది ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దోమలు బాధతో, ఇంత మంది విద్యాలు ఇబ్బందులు రాత్రి వేళ వర్ణాతీతంగా ఉన్నాయి. ఈ దోమకాటు వల్ల డెంగ్యూ, మలేరియా, కలరా వంటి బాధలు సంభవించే ప్రమాదం ముంది ఒక విద్యార్థి డెంగ్యూతో మరణించినట్లు తెలిసింది. క్లాస్ టీచర్, ఇంచార్జ్ ప్రిన్సిపాల్ విశాఖపట్నం తదితర హాస్పటల్‌కు తీసుకెళ్లి వైద్య సౌకర్యాలు అందించినప్పటికీ చివరకు ప్రాణం పోయినట్లు తెలిసింది. పడుకొనే రూమ్స్‌లో ఫాన్స్ లేక దోమల కాటుకు విద్యార్థులు బలై పోతున్నారన్న ఆరోపణలున్నాయి. అదేవిధంగావిధంగా ఇక విద్యార్థుల తరగతి గదుల్లో కూడా అక్కడక్కడ కొన్ని ఫ్యాన్లు తిరగగా కొన్ని ఫ్యాన్లు పాడయ్యాయి. 15 తరగతి గదుల్లో కూడా ఇదే పరిస్థితి ఉంది. అక్కడ కూడా విద్యార్థులకు ఇబ్బంది పడక తపడం లేదని విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆ అంబేద్కర్ గురుకుల కాలేజీలో ఉన్నటువంటి లేవట్రీ, బాత్ రూమ్స్ కూడా, నానా దరిద్రంగా కనిపిస్తున్నాయి. ఈ కాలేజీలో ఆరవ తరగతి నుండి ఇంటర్మీడియట్ సెకండియర్ వరకూ గల మహిళా విద్యార్థులు సుమారుగా 575 మంది మహిళలా విద్యార్థులు అక్కడ చదువుకొంటున్నారు. ఇలాంటి ఇబ్బందుల్లో జిఎంసి కాలేజీలో విద్యార్థులు బాధలు వర్ణాతీతంగా ఉన్నాయి.ఇలాంటి బాధల విద్యార్థులు చదువులను కొంసాగించడం ప్రత్యేకంగా చెప్పాలి. విద్యార్థులకు భోజన, వసతి, తదితర ఇబ్బందులను ఆ కాలేజీ ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నించినా అందులో బాటులో లేరు.

# 'టైటానిక్' నటి ప్రశంసలు...



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్‌ఎన్టీఆర్ హీరోలుగా నటించిన చిత్రం ఆర్‌ఆర్‌ఆర్.గత ఏడాది మార్చి 24న భారీస్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అనూహ్య స్పందన అందుకోవటంతోపాటు బాక్సాఫీసు రికార్డులను బద్దలుకొట్టి కొత్త రికార్డులు సృష్టించింది. ఈ మూవీ పెద్ద సక్సెస్ అందుకోవటంతో హాలీవుడ్ సహా అనేక దేశాల ప్రేక్షకులు, సినీ ప్రముఖులు ప్రశంసలు కూడ అందుకుంది. అంతేకాకుండా ఆస్కార్ వంటి పలు ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ అవార్డులకు సైతం నామినేట్ అవుతూ దూసుకెళ్తోంది.. కాగా ప్రముఖ హాలీవుడ్ నటి , ఫ్రాన్సెస్ ఫిషర్ తన ట్విట్టర్ వేదికగా ఈచిత్రంపై ప్రశంసల జల్లుకురిపించారు.. కొన్నేళ్ల తర్వాత రిలీజ్ అయి ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద విజయం అందుకున్న 'టైటానిక్' మూవీలో హీరోయిన్ కేట్ విన్స్లెట్‌కు తల్లిపాత్రలో ఫ్రాన్సెస్ ఫిషర్ నటించారు. తనకు ఆర్‌ఆర్‌ఆర్ మూవీలో రామ్‌చరణ్ నటన డ్యాన్స్ ముఖ్యంగా కీలక సీన్స్‌లో ఆయన పెర్ఫామెన్స్ బాగా నచ్చిందని పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఆమె పెట్టిన ట్విట్టర్ పోస్ట్ ట్రెండింగ్ మారి వైరల్ అవుతోంది.

# 'ధూమ్ ధామ్' ఫ్యాన్స్‌మీట్



టాలీవుడ్ నాచురల్‌స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం 'దసరా'.. ఈచిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు.. శ్రీలక్ష్మి వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ అయినఫస్ట్‌లుక్‌తోపాటు ధూమ్ ధామ్ దోస్తాన్.. సాంగ్ యూట్యూబ్‌లో



మంచి స్పందన రాబట్టుకుంది.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. కాగా ఈమూవీని సమ్మర్ కానుకగా ఈ ఏడాది మార్చి 30న భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు.. కాగా బుధవారం నాని తన ఫ్యాన్స్‌తో 'ధూమ్ ధామ్ ఫ్యాన్స్ మీట్' నిర్వహించారు. తనని కలవటానికి వచ్చిన ప్రతి ఒక్క అభిమానితో ఎంతో ఓపికగా ఫొటోలు దిగారు.. మరికొందరితో కాసేపు ముచ్చటించారు. దీంతో ఆయన అభిమానులుఎంతో ఆనందం వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# పవర్‌ఫుల్ యాక్షన్ మూవీగా 'వరిసు'



ఇళయదళపతి విజయ్ నటించిన తాజా చిత్రం 'వరిసు'.. ఈచిత్రానికి వంశీపైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు ఈచిత్రాన్ని భారీవ్యయంతో నిర్మిస్తున్నారు. తొలి నుంచి విజయ్ అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో మంచి అంచనాలున్నాయి.. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు , సాంగ్స్ అన్నింటికీ మంచి స్పందన వస్తోంది.. ఇప్పటి వరకు మూవీపై ఉన్న అంచనాలను మరింతగా పెంచేశాయి.. కాగా బుధవారం ఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌లో విజయ్ పవర్‌ఫుల్ డైలాగులు, స్టైల్, యాక్టింగ్ ఎంతో బాగున్నాయి. యాక్షన్ సీన్స్‌తో పాటు థమన్ సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అదరిపోయేలా ఉన్నాయి. కార్తీక్ విజువల్స్ ఆకట్టుకున్నాయి.. యూట్యూబ్‌లో ఈ ట్రైలర్ భారీ వ్యూస్ తో దూసుకుపోతోంది.. ఈ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ 'వారసుడు' ట్రైలర్‌ను బుధవారం రాత్రి విడుదల చేశారు. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతి కానుకగా ఈనెల 12న ప్రేక్షకుల వద్దకు ఈచిత్రం రాబోతోంది.




న్యూ ఫొటో లుక్
జాన్వీకపూర్

# కింగ్ నాగార్జునచే 'పాప్ కార్న్' ట్రైలర్ రిలీజ్

ముఖ పరిచయం లేని అబ్బాయి, అమ్మాయి ఓ షాపింగ్ మాల్‌లోకి ఎంటర్ అవుతారు. అక్కడ షాపింగ్ పూర్తిచేసుకుంటారు. లిఫ్ట్ ఎక్కుతారు. ఎక్కగానే ఆ అమ్మాయి తాను లిఫ్ట్ నుంచి బయటకు వెళ్లిపోవాలనుకుంటుంది.. ఆ అబ్బాయి తనని లాగి పెట్టి ఒకటి కొడతాడు.. అడిగితే ప్రాంక్ చేశానంటాడు.. అలాంటి ఈజీ గోయింగ్ మైండ్ సెట్ ఉన్న అబ్బాయి తనొక మ్యూజీషియన్.. ఇక అమ్మాయి విషయానికొస్తే.. తనొక ఎద్ద అందగత్తెననే కాన్ఫిడెనన్స్‌తో ఉంటుంది. ఇలాంటి భిన్నమైన మనస్తత్వాలున్న వీరిద్దరు అనుకోకుండా షాపింగ్ మాల్‌లోని లిఫ్ట్‌లో ఇరుక్కుంటారు. ఆతర్వాత ఏం జరిగిందనేది తెలియాలంటే పాప్‌కార్న్ సినిమా చూడాల్సిందేనని మేకర్స్ అంటున్నారు..




అవికా గోర్, సాయి రోన్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్ కార్న్... ఎంఎస్ చలపతి రాజుసమర్పణలో ఆచార్య క్రియేషన్స్, అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై బోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ గంధం దర్శకత్వం వహిస్తున్నారు. బుధవారం ఈ మూవీ ట్రైలర్నుు కింగ్ నాగార్జున విడుదల చేశారు. సినిమా పెద్ద హిట్ కావాలని యూనిట్‌కు అభినందనలు తెలిపారు. రొటీన్‌కు భిన్నంగా దర్శకుడు మురళి గంధం పాప్‌కార్న్ మూవీని తెరకెక్కించినట్టు ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని దర్శక, నిర్మాతలు తెలిపారు.

# ప్రతి పాటకు సవాల్ ఉంటుంది...

ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న 'నటసింహ' నందమూరి బాలకృష్ణ -గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో 'వీరసింహారెడ్డి', మెగాస్టార్ చిరంజీవి-బాబి కొల్లి కాంబినేషన్‌లో 'వాల్తేరు వీరయ్య' చిత్రాలు సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నాయి.. వీరసింహారెడ్డి ఈనెల 12న విడుదల కానుండగా, ఈనెల 13న 'వాల్తేరు వీరయ్య' ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈరెండు చిత్రాల్లోని పాటలు ఇప్పటికే అనూహ్య స్పందన రాబట్టుకున్నాయి.. ఈ పాటలకు ప్రముఖ రచయిత రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. ఈసందర్భంగా రామజోగయ్యశాస్త్రితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



**'నీకేమో అందమెక్కువ.. నాకేమో తొందరెక్కువ'.. పాట గురించి చెప్పండి?**

ఈ లిరిక్స్‌లో సౌండింగ్ సరదాగా అన్పించింది.. దేవిశ్రీ ప్రసాద్‌తో చెప్పాను.. దాని చుట్టూ ఒక కాన్సెప్ట్ అనుకుని ఒక ట్యూన్ ఇచ్చారు. పాట చాలా అద్భుతంగా వచ్చింది.

**ఈ రెండు సినిమాల్లో యాక్టర్‌గా ఎక్కడైనా మెరిశారా?**

'వీరసింహారెడ్డి' మా బావ మనోభావాలు పాటలో ఓ చోట కన్పిస్తా.

**సంక్రాంతి సినిమాలన్నిటికీ లిరిక్స్ రాశారు కదా.. ఈ సంక్రాంతి మీదే అన్పిస్తోంది?**

అనుకుంటే జరగదు. అలా కుదిరిందంతే.

**చాలా పాటలు రాస్తూనే ఉంటారు కదా.. ఎక్కడైనా రైటర్స్ బ్లాక్ ఉంటుందా?**

అలా ఏమీ ఉండదు.. ఇన్నాళ్ల అనుభవంతో టెక్నిక్, అలవాటు ప్రకారం కంటెంట్ ఇవ్వటం జరిగిపోతుంది.. అయితే గొప్ప పాట రావాలి.. నెక్స్ట్ లెవల్ కంటెంట్ కావాలంటే మాత్రం కొంత సమయం పడుతుంది.

**'వీరసింహారెడ్డి','వాల్తేరు వీరయ్య'లో అలా నెక్స్ట్‌లెవల్ కంటెంట్ అనుకునే పాటలు ఏంటి?**

వీరసింహారెడ్డి వాల్తేరు వీరయ్య చిత్రాల్లో అన్ని పాటలు నెక్స్ట్‌లెవల్‌లో ఉంటాయి.. ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకంగా ఉంటుంది.. పెద్ద సినిమాలకు వచ్చేసరికి కావాల్సిన సమయం ఇస్తారు. పైగా అఖండ సినిమాకు రాయలేదు.. ఆ పట్టుదల ఉంటుంది.. క్రాక్ తర్వాత గోపీచంద్‌తో మళ్లీ కలిసి పనిచేస్తున్నాను.. వీరసింహారెడ్డి సింగిల్ కార్డ్ రాశాను.. మొదటి నుంచి కథ చెప్పారు. కథ చెప్పిన తర్వాత బలంగా రాసే అవకాశం ఉంటుంది. తమన్‌తో కలిసి అన్ని పాటలు అద్భుతంగా చేశాం.. విడుదలైన మూడు పాటలు సూపర్‌హిట్ అయ్యాయి.. నాలుగోపాట కూడ అంతకు మించి ఉంటుంది.

**సింగిల్ కార్డ్ రాస్తున్నప్పుడు మీపై ఒత్తిడి ఉంటుందా?**

సింగిల్ కార్డ్ అయినా, ఒక్క పాట అయినా, దర్శ:కుడి కల కోసమే గేయరచయిత పనిచేస్తాడు.. దర్శకుడు విజన్‌కితగ్గట్టు అడుగులు వేయటంలోనే గేయ రచయిత గొప్పదనం ఉంటుంది.. అయితే సింగిల్ కార్డ్ రాయటంలో ఒక సౌలభ్యం ఉంటుంది.. పాటలన్నీ ఒకరే రాస్తారు కాబట్టి ఏ పాటలోఎలాంటి మాట వాడాం.. ఏభావం చెప్పాం.. ఫ్లో సరిగా ఉందోలేదో చెక్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆరు పాటలు ఆరుగురు రాస్తే మాత్రం ఈ కోఆర్డినేషన్ పని దర్శకుడు చూసుకోవాల్సి వస్తుంది.

**పెద్ద హీరోల సినిమాలకు రాస్తున్నప్పుడు అభిమానుల అంచనాలు అందుకోవటం సవాల్‌గా ఉంటుందా?**

ప్రతి పాటకు సవాల్ ఉంటుందండీ.. ఉదాహరణకు ఒక ప్రేమ పాటే రాస్తున్నాం అనుకోండి.. మనమే ఇప్పటికి బోలెడు ప్రేమ పాటలు రాసుంటాం.. ఈ పాటలో ఏం కొత్తగా చెప్పాలనే ఒత్తిడి కచ్చితంగా ఉంటుంది. బాలయ్యగారికి ఇదివరకే కొన్ని పాటలు రాశాం.. ఈ సారి ఏం కొత్తగా చెప్పాలనే ఒత్తిడి, సవాల్ ఉంటుంది..

**మా బావ మనోభావాలు.. ఐడియా ఎవరిది?**

మా బావ మనోభావాలు ఐడియా నాదే.. ఒకసారి తమన్‌తో చెబితే దాచిపెట్టమని చెప్పాడు.. తర్వాత దర్శకుడు గోపీచంద్‌కు చెప్పటం పాట చేయటం జరిగింది. మనోభావాలు అందరూ సమకాలీనంగా వాడే మాటే.

**మాస్ మొగుడు..పాట గురించి?** మాస్ మొగుడు పాట మంచి ఊపుతో ఉంటుంది. క్లైమాక్స్‌కి తగ్గట్టుగా ఉంటుంది.

**వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య ఈరెండు చిత్రాలు ఎలా ఉండబోతున్నాయి?**

వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య రెండు సినిమాలు ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్‌తో పాటు మంచి మ్యూజికల్ ట్రీట్ ఇస్తాయి. ఈ రెండు చిత్రాలు బూమ్ బద్దలు రికార్డులు సృష్టిస్తాయి.



'వీరసింహారెడ్డి', 'వాల్తేరు వీరయ్య' బూమ్ బద్దలు రికార్డులు సృష్టిస్తాయి..

**బాలకృష్ణ, చిరంజీవి చిత్రాలకు పాటలు రాస్తున్నప్పుడు ప్రత్యేకంగా ఎలాంటి శ్రద్ధ తీసుకుంటారు? వాళ్ల నుంచి మీరు అందుకున్న కాంప్లిమెంట్స్?**

బాలకృష్ణ, చిరంజీవి గార్ల ఇమేజ్ పాట రాయటానికి ఒక ఊతమిస్తుంది.. కొన్ని మాటలు వాళ్ల ఇమేజ్‌కే రాయగలం.. చిరంజీవిగారికి రాసిన పాట విని చాలా బావుందని అన్నారు. అలాగే మనోభావాలు పాట షూటింగ్ జరిగినపుడు సెట్‌కి వెళ్లాను. బాలకృష్ణగారు కూడ బావుందని అభినందించారు. మనోభావాలు పాట విజువల్‌గా కూడ చాలా కిక్ ఇచ్చింది.

**ట్యూన్‌కి లిరిక్స్ రాస్తారా? లిరిక్స్‌కి ట్యూన్ చేస్తారా?**

సంగీత దర్శకుడికి, లిరిక్ రైటర్‌కి కేంద్ర బిందువు దర్శకుడు.. ఆయన కథ, సందర్భం, విజన్‌కి తగ్గట్టు పనిచేయాల్సి ఉంటుంది.. ఎక్కువ సమయాల్లో ట్యూన్‌కే లిరిక్స్ రాస్తాను.

**యువ గేయరచయితలకు మీరిచ్చే సలహా?**

మనలో ఆసక్తి, పాటకు రాసే లక్షణం ఉందో లేదో చూసుకోవాలి.. కొందరు చాలా మంచి కవిత్వం రాసే ప్రతిభ కలిగి ఉంటారు. కానీ ఇక్కడ ట్యూన్‌కి రాయటం ప్రధానం.. అలాగే కొన్ని సార్లు ట్యూన్ లేకుండా కూడ రాయాలి.. ఎంతగొప్పగా రాసినా సింపుల్‌గా రాయటం ఇక్కడ ప్రధానం.. బాగా చదవాలి.. అన్నికంటే ముఖ్యంగా ఓర్పు, పట్టుదల, సహనం ఉండాలి

# నేటి కాలంలో సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవాలి

## 'ఏ జర్నీ టు కాశీ' రిలీజ్ డేట్

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్య రావు, అలెగ్జాండర్ సాల్ని కోవ్, ప్రియా పాల్వాయి, కేటలిన్ గౌడ ముఖ్య తారాగణంగా ముని కృష్ణ దర్శ కత్వంలో కెపి లోకనాథ్, దొండ్ల బాలాజీ, శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఏజర్నీ టు కాశీ... ఈచిత్రం జనవరి 6న విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ప్రముఖ దర్శకుడు శేఖర్ సూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు,. టైటిల్ చాలా బాగుంద"న్నారు.. కాశీతో నాకు మంచి అనుబంధం ఉందన్నారు. 2014 లో షూటింగ్ కోసం నేను కాశీలో 60 రోజులు ఉన్నానని, ట్రైలర్ చూశానని అన్నారు. బాగా బాగుందన్నారు. దర్శకుడి ఉద్దేశ్యం అద్భుతంగా ఉంద న్నారు.. నేటి కాలంలో మన సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవా లన్నారు. ఇలాంటి మంచి కథ తీసిన దర్శకుడు , నిర్మాతలకు నా కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రేక్షకులు ఇలాంటి సినిమాలు చూడాలన్నారు. జనవరి 6న విడుదల అవుతుందన్నారు. అందరూ తప్పకుండా చూడాలన్నారు. దర్శ కుడు ముని కృష్ణ మాట్లాడుతూ, ఈచిత్రం కాశీ యాత్రకు సంబంధించిన కథ అన్నారు. కాశీ బ్యాక్‌డ్రాప్‌లో ఒక కుటుంబ కథ అన్నారు. మేం ఈచిత్రాన్ని చాలా ఎంటర్‌టైన్‌మెంట్‌గా



తీర్చిదిద్దామన్నారు. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా కథగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దొరడ్ల బాలాజీ, సింగర్ గోమతి అయ్యర్. సంగీత దర్శకుడు ఫణికళ్యాణ్, హీరోయిన్ కేటలిన్ గౌడ తదితరులు మాట్లాడారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: 'జగమే మాయ' యూనిట్

ధన్య బాలకృష్ణ, చైతన్యరావు, తేజ ఐనంపూడి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం 'జగమే మాయ'.. సునీల్ పుప్పాల దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని జ్యాపి స్టూడియోస్ బ్యానర్‌పై ఉదయ్ కోలా, శేఖర్ అన్నే నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం ఘన విజయం సాధించింది.. తెలుగు, తమిళ, హిందీ, అన్ని




భాషల్లో ప్రేక్షకులను అలరించింది ఈ నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉదయ్ కోలా మాట్లాడుతూ, తెలుగుతో పాటు హిందీ, మలయాళ, కన్నడ, తమిళ భాషల్లో విడుదల చేశామన్నారు. అన్ని భాషల్లో టాప్ ట్రెండింగ్‌లోఉందన్నారు. హాట్‌స్టార్ టీంకు కృతజ్ఞతలు అని తెలిపారు. సునీల్ అద్భుత స్క్రిప్టుతో వచ్చాడని, చాలా హార్డ్‌వర్క్‌చేశాడన్నారు. ధన్య బాలకృష్ణ, చైతన్యరావు, తేజ అందరూ వండర్‌ఫుల్‌గా నటించారన్నారు. వంశీ శేఖర్‌గారు, హాస్‌టాగ్ మీడియా ఎంతో సపోర్ట్‌చేసిందన్నారు. అందరికీ ధన్యవాదాలు అన్నారు. సునీల్ పుప్పాల మాట్లాడుతూ నిర్మాతగారు నాపై నమ్మకంతో ఉన్నారని, ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చైతన్యరావు, తేజ ఐనంపూడి తదితరులు మాట్లాడారు.

# కొత్త వెబ్ సిరీస్ టైటిల్

అందాల భామ రెజీనా కసాండ్రా ఇటీవల 'శాకిని డాకిని' చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే.. ఈ సినిమాలో ఆమె ట్రైనీ పోలీసు పాత్రలో మెప్పించారు.. ఇపుడు ఆమె 'జాన్‌బాజ్ హిందుస్తాన్ కే' అనే



వెబ్‌సిరీస్‌లో పవర్‌ఫుల్ ఐపిఎస్ అధి కారిణిగా కన్పిం చనున్నారు. ప్రముఖ ఓటిటి ప్లాట్‌ఫామ్ జీ5 ఈ ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌ను ప్రకటించింది.. ఈ వెబ్‌సిరీస్ లో రెజీనా కసాండ్ర హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసిరీస్ సంబంధించిన ప్రకటన వీడియో ఆన్‌లైన్‌లో విడుదలైంది.. శ్రీజిత్ ముఖర్జీ దీనికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇందులో బరున్ సోబ్తి, మితా వశిష్ట్ , సుమిత్ వ్యాస్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈసిరీస్ అందుబాటులోకి రానుంది. ప్రీమియర్ తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.

శ్రీకాకుళం వార్త
25 Glorious years



## పంచాయతీలో పింఛన్లను పంపిణీ చేసిన సర్పంచ్ సింహాద్రినాయుడు

**కొత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం గురండి గ్రామ పంచాయతీలో గురండి సర్పంచ్ బోర సింహాద్రినాయుడు చేతుల మీదుగా పలువురు పింఛనుదారులకు పెన్షన్‌లు పంపిణీ చేశారు. కొత్త యేడాది జనవరి 1 నుంచి పెంచిన పింఛన్లు ఒక్కో లబ్ధిదారునికి 2750 రూపాయలును సర్పంచ్ సింహాద్రినాయుడు అందజేశారు. ఈ మేరకు సర ్పంచ్ సింహాద్రినాయుడు మాట్లాడుతూ పంచాయతీకి ప్రభుత్వం అన్ని రకాల పింఛన్లు కలిపి మొత్తంగా 12 కొత్త పెన్షన్లను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. గురండి గ్రామానికి మూడు, దాశరదీపురానికి మూడు, కాశీపురంనకు ఆరు పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. మంజూరైన అన్ని పింఛన్లను లబ్ధిదారుల ఇంటికి వెళ్లి 2750 రూపాయలు చొప్పున అందించారు. పింఛన్లు తీసుకున్న లబ్ధిదారులందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బోర సింహాద్రినాయుడు, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ రాజారావు, సచివాలయ కన్వీనర్లు రాఘవ, సునీత, వాసు దేవరావు వార్డు మెంబర్లుతో పాటు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## బీచ్ అభివృద్ధే నా ధ్యేయం



**గార, జనవరి 4 ప్రభాతవార్త**

కళింగపట్నం బీచ్ అభివృద్ధే నా ధ్యేయమని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. బుధవారం కళింగపట్నం బీచ్ పునరుద్దనకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ బీచ్ గత తుపాన్‌లో దెబ్బ తినడంతో దీనిని మళ్లీ బాగు చేయాలని సుమారు ఏడు కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి జగన్ ఆమోదించారని జగన్మోహన్‌రెడ్డికి దీనిపై మాట్లాడిన వెంటనే స్పందించి నిధులు మంజూరు చేశారని అన్నారు. ఈ బీచ్ అభివృద్ధి చెందితే ఈ ప్రాంతాల వారికి టూరిజం అభివృద్ధి కింద లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఎంపిపి గొండు రఘురాం మాట్లాడుతూ ఈ నియోజక అభివృద్ధికి ధర్మాన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీహరి, సర్పంచ్ బుద్దా అనితా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**పెన్షన్లు పంపిణీ:** మండలంలోని కొత్తగా మంజూరైన పెన్షన్‌లను ఎంపిపి గొండు రఘురాం ఆధ్వర్యంలో ఆయన క్యాంపు కార్యాలయంలో బుధవారం పంపిణీ చేశారు.

## ర్యాలీలు, రోడ్‌షోలు నియంత్రించే జీఓను తక్షణమే ఉపసంహరించుకోవాలి : సిర్ల ప్రసాద్

**కొత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త**



రాష్ట్రంలో ర్యాలీలు, రోడ్‌షోలు నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓను తక్షణమే ఉపసం హరించుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సిర్ల ప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధ వారం మండల కేంద్రమైన కొత్తూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే ఈ జీఓను తీసుకు వచ్చిందని ఆయన అన్నారు. పోలీసులకు సర్వాధికారులు కట్టబెట్టే ఈ జీఓ అలనాటి బ్రిటిష్ కాలం పోలీసు చట్టాన్ని తలపిస్తుందన్నారు. పోరాడి సాధించుకున్న హక్కులు ఏ పేరుతో అణచివేసినా సిపిఎం వ్యతిరేకిస్తున్నదని రాష్ట్రంలోని కందుకూరు గుంటూరులో ఘటనలను ఆసరా చేసుకుని అప్రజాస్వామికమైన ఈ జీఓ తీసుకుని రావడం ప్రజల భావ ప్రకటన, స్వేచ్ఛపై దాడి చేయడమేనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ర్యాలీలు, రోడ్‌షోలు నియంత్రణకై రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జీఓను అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర హక్కుల సంఘాలు తక్షణమే తీవ్రస్థాయిలో వ్యతిరేకించాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## కన్నెత్తి చూడని అధికారులు

**ఆమదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త**

పట్టణంలో మెయిన్‌రోడ్డులో అంబికా ఎలక్ట్రికల్ షాపు ఎదురుగా ఉన్న మిల్క్‌షేక్ షాపుపై అధికారులు చర్యలు తీసుకోవడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారు. ఫ్రూట్‌జ్యూస్ పేరుతో రసాయనాలు వినియోగించి ప్రజలను అనారోగ్యాలకు గురి చేస్తున్న మిల్క్ షేక్ షాపులో మున్సిపల్‌శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఎటువంటి తనిఖీలు నిర్వహించకపోవడంతో పలు అనుమానాలకు తావిస్తోంది. రసాయనాలతో మిల్క్‌షేక్, ఫ్రూట్‌జ్యూస్ అమ్మకాలు పేరిట పలు పత్రికల్లో కథనాలు వచ్చినా అధికారులు కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. షాపులో ఎటువంటి తనిఖీలు నిర్వహించినా రాజకీయ పలుకుబడితో అధికారులను ముప్పుతిప్పలు పెట్టడం జరుగుతుందని షాపు యజమాని బహిరంగంగానే చెబుతున్నాడు. అధికారులు తనిఖీలు చేసినా ప్రతినెలా ఎవరి మామూళ్లు వారకి అందిస్తున్నామని అంటున్నాడు. ప్రజల అనారోగ్యంతో చెలగాటం ఆడుతున్న ఈ షాపుపై కనీస చర్యలు తీసుకోకపోవడంపై మున్సిపల్ అధికారుల తీరును పట్టణవాసులు తప్పు పడుతున్నారు. మిల్క్‌షేక్, ఫ్రూట్‌జ్యూస్ అంటూ కలుషిత నీటిలో రసాయనాలు, కుళ్లిన పండ్లు వినియోగించి ప్రజలకు అమ్మకాలు చేస్తున్నారు. దీని వలన జీర్ణాశయ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు కూడా వచ్చినట్లు వైద్యులు చెబుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా నడిరోడ్డుపై ఇటువంటి విక్రయాలు చేయడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నట్లు ఉంటుందని పలువురు అంటున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తనిఖీలు నిర్వహిస్తే పలు విషయాలు వెలుగులోకి వస్తాయి.

## ఒంగ్రుజోల యూత్ ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి క్రికెట్ టోర్నీ

**కొత్తూరు, జనవరి 4 ప్రభాతవార్త**



కొత్తూరు మండలం ఒంగ్రుజోల గ్రామ పంచాయతీ యూత్ ఆధ్వర్యంలో డివిజనల్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్సై ఆర్.వేణుగోపాల్, ఎం.గోవిందలు ప్రారంభించినట్లు టోర్నీ నిర్వాహకులు ఒంగ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర స్థానిక విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా టోర్నీ ప్రారంభకులు ముఖ్య అతిథి కొత్తూరు సిఐ ఆర్.వేణుగోపాల్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలన్నారు. క్రీడల ద్వారా దేశానికి అలాగే వ్యక్తిగతంగా పేరు ప్రఖ్యాతలు సాధించిన వారి సేవలు కీర్తి ప్రతిష్టలు గురించి గుర్తు చేశారు. దీంతో పాటు మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతోదోప ాదపడతాయన్నారు. బుధవారం ప్రారంభ మ్యాచ్‌లో మూడు టీంలు పాల్గొన్నట్లు టోర్నీ నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఒంగ్రుజోల సర్పంచ్ ప్రతినిధి గంధవరపు నాగేంద్ర మండల కార్యదర్శి వరాహలింగం సచివాలయ కన్వీనర్ సంతోష్ బి.శివ, నరసింహారావులతో పాటు క్రికెట్ టోర్నీ మేనేజ్‌మెంట్ జన్ని సోమేశ్వరరావు, కొర్రాయి సాయికుమార్‌లు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**మందస, జనవరి 4 ప్రభాతవార్త**



మందస మండలం అంబుగాం గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొట్ర భాగీరధి, వైశ్యరాజు జనార్ధన, బిడిమి గ్రామంలో రెండు రోజుల క్రితం మరణించిన దున్న జనార్ధనల కుటుంబ సభ్యులను మాజీ మంత్రి గౌతు శివాజీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషలు పరామర్శించారు. పలాస మండలం గురుదాసుపురం గ్రామంలో ఇటీవల మరణించిన కదంబాల సరస్వతి, జోగ ధర్మారావు కుటుంబ సభ్యులను, బోడ్డపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన లక్ష్మణరావు కుటుంబాన్ని పరామర్శించి సంతాపాన్ని, ప్రగాడ సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు కుత్తుం లక్ష్మణ్, జినగ ధర్మారావు, కుత్తుమ ప్రకాష్, కిక్కర ఢిల్లీరావు, సార జోగారావు, మురిపింటి కుమార్‌రాజా, అబ్బ రుద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాడుబడిన బావిని పరిశీలన



**కోటబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త**

మేజర్ పంచాయతీ కోటబొమ్మాళిలోని రెడ్డికవీధి చివరిలో ఉన్న పాడుబడిన తాగునీటి బావిని సర్పంచ్ కాళ్ల సంజీవరావు, పంచాయతీ ఈఓ ఆర్.యోగేశ్వరరావులు బుధవారం పరిశీలించారు. ఆ ప్రాంతానికి చెందిన ప్రజలు పాడుబడిన తాగునీటి బావిలో మురికి నీరు చేరుతుందని అందువలన బావిలోని నీరు వినియోగించలేకపోతున్నామని సర్పంచ్ దృష్టికి తీసుకురాగా బావికి మరమ్మతులు జరిపి తాగునీరు వినియోగించే విధంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచ్ తన కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి, వివిధ రకాలైన పింఛన్లు, పారిశుధ్యం, తాగునీరు, తదితర అంశాలపై వార్డు సభ్యులతో చర్చించారు. ఈ సమావేశంలో పలువురు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి

**కోటబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త**



తన సుదూర పాదయాత్రలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్న వ్యక్తి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అని మండలం చీపుర్లపాడు పంచాయతీ సర్పంచ్ నేతింటి అప్పలస్వామి చిన్నమ్ముడు, మండల విప్ బొడ్డు అప్పన్నలు అన్నారు. బుధవారం గ్రామంలో పలువురికి పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2500 రూపాయల నుంచి 2750రూపాయలు పెరిగిన పింఛనును వారు అందజేశారు. ప్రజా సంక్షేమం ఒక్క వైసిపి ప్రభుత్వంలోనే జరుగుతుందని ప్రజలంతా గమనించాలని వారు కోరారు. అనంతరం ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పింఛనుదారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నవారిలో ఉన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులకు పరామర్శ

**కోటబొమ్మాళి, జనవరి 4 ప్రభాతవార్త**



మేజర్‌పంచాయతీ కోటబొమ్మాళికి చెందిన నౌపడ సత్యన్నారాయణమూర్తి (సత్తిబాబు) ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన నేపథ్యంలో బుధవారం పలువురు టీడీపీ నాయకులు తన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతిని తెలిపారు. మృతుని భార్య కుమార్తెలకు ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు కింజరాపు హరివరప్రసాద్, మాజీ ఎంపిపి తర్ర రామకృష్ణ, కింజరాపు అచ్చెన్నాయుడు (న్యాయవాది), మాజీ సర్పంచ్‌లు గుండ లక్ష్మణరావు, పైల తవిటయ్య, రోణంకి లీలామోహన్, శిమ్మ నారాయణరావుతో పాటు కోటబొమ్మాళి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ గోవిందరావు తదితరులు ఉన్నారు.



## కొత్త పింఛన్లు మంజూరు

**మందస, జనవరి 4 ప్రభాతవార్త**

మండలంలో కొండలోకం సచివాలయంలో కొత్త పెన్షన్లు 25 మందికి మంజూరయ్యాయని మండల పరిషత్ అధ్యక్షులు డొక్కరి దానయ్య తెలిపారు. అదే విధంగా ఈ కార్యక్రమంలో సుమారు 15 మంది టీడీపీ కార్యకర్తలు సమక్షంలో దానయ్య మరియు చంద్రమ్మ సమక్షంలో వైసిపిలో చేరారు. కార్యక్రమంలో శివ, సన్యాసి, సీతారాం, సర్పంచ్‌లు ఢిల్లీరావు, నవిత పాల్గొన్నారు.

## క్రికెట్ విజేత ఏఆర్ బేకరీ టీమ్

**ఆమదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త**



ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలసలో నిర్వహించిన శ్రీరామాంజనేయ క్రికెట్ టోర్నమెంట్‌లో ఏఆర్ బేకరి జట్టు విజేతగా నిలిచింది. వారం రోజులుగా నిర్వహిస్తున్న టోర్నీలో 23 జట్లు పాల్గొన్నాయి. ఈ మేరకు మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఏఆర్ బేకరి జట్టు, గాజుల కొల్లివలస జట్టు తలబడ్డాయి. ఇందులో ఏఆర్ బేకరి జట్టు విజేతగా నిలిచింది. గాజుల కొల్లివలస జట్టు ద్వితీయ స్థానంతో సరిపెట్టుకుంది. రాగ చీమలవలస తృతీయస్థానాన్ని దక్కించుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు. బహుమతుల ప్రధానోత్సవానికి ఆమదాలవలస నియోజకవర్గ వైసిపి నాయకుడు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సువ్వారి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన జట్లుకు షీల్డులు, నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. కార్యక్రమంలో విశిష్ట అతితిగా పేడాడ వైకుంఠరావు, వైసీపీ నాయకులు చింతాడ శివ, పైడి విజయరామరాజు, బాగాది నేతాజీ, గురుగుబెల్లి రాజశేఖర్, గురుగుబెల్లి అరవింద్, సంజయ్, తేజ, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపి వైద్యుల సమావేశం



**మెళియాపుట్టి, జనవరి 4 ప్రభాతవార్త**

మెళియాపుట్టి మండలంలో ఆర్‌ఎంపి, పిఎంపి వైద్యులు బుధవారం నాడు పట్టుపురం శ్రీకాశీ విశ్వేశ్వరస్వామి ఆలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్‌ఎంపి అద్యక్షులు గణేష్ ప్రధాన్ మాట్లాడుతూ రాబోయే కాలంలో కరోనా తీవ్రత ఎక్కువగా ఉంటుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు తీసుకుని ప్రజలకు ప్రథమ చికిత్స చేయవల్సిందిగా కోరారు. అత్యవసర సమయంలో 108 వాహనాన్ని వినియోగించి దగ్గర్లో ఉన్నటువంటి ఆరోగ్యకేంద్రానికి వ్యాధి తీవ్రతను బట్టి సంబంధిత డాక్టర్ల దగ్గరకు పంపించవల్సిందిగా కోరుతూ ప్రతి ఒక్కరు కూడా ఆర్‌ఎంపి, పిఎంపి సభ్యత్వం తీసుకోవల్సిందిగా కోరారు. అలాగే జాడిపల్లి ప్రముఖ ఆర్‌ఎంపి వైద్యులు పైడి రాజు యూనియన్ బలోపేతానికి ఆర్థికసాయం అందించి ఎవరికీ ఎటువంటి ఇబ్బందులు ఉన్నా యూనియన్‌ని సంప్రదించవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్‌ఎంపి సోదరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

**సోంపేట, జనవరి 4 ప్రభాతవార్త**



సోంపేట మండలం నడుమూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన ట్యాబ్స్‌ను పంపిణీ చేసిన ఉప్పలాం సర్పంచ్ బట్టి మాధవరావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని అలాగే పేద విద్యార్థులకు ఉన్నత విద్య భారం కాకూడదని ఉద్దేశంతో ప్రతి ఒక్క విద్యార్థికి ఉన్నత విద్య అందివ్వాలని లక్ష్యంతో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ సర్పంచ్ సూరాడ పాపారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కామరాజు, ఉపాధ్యాయ బృందం, ఎస్‌ఎంసి చైర్మన్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**సారవకోట, జనవరి 4 ప్రభాతవార్త**

వాంగ్రాయి పంచాయతీ (బెజ్జి) గ్రామానికి చెందిన బలగ ఉమా (46) నెల్లూరుకు వెళ్లి తిరుగు ప్రయాణంలో తిలారు రైల్వేస్టేషన్‌లో దిగి ఆమె మరిద సీపాన వెంకట్ (48) ఊడిగలపాడు జలుమూరు మండలం అసామి ద్విచక్ర వాహనంపై స్వగ్రామానికి కొద్ది నిమిషాల్లో చేరుకునే లోగా బుధవారం వడ్డినవలస మలుపు వద్ద రహదారిపై ద్విచక్ర వాహనం వెనుక చక్రం ఫంక్చర్ అవ్వడంతో అదుపు చేసుకోలేకపోవడం వలన జారి పడగా తల వెనుక భాగంలో బలమైన గాయం తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది.సీపాన వెంకట్‌కి చేయి విరగడంతో 108 వాహనంలో పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోస్టుమార్టం నిమిత్తం మృతురాలికి పాతపట్నం తరలించారని బంధువులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై బి.లావణ్య తెలిపారు.

## సిక్కోలు డ్వాక్రా బజార్‌ను సద్వినియోగం చేసుకోండి



**ఆమదాలవలస, జనవరి 4 ప్రభాతవార్త**

మహిళా స్వయంశక్తి సంఘాలలో సభ్యులు తీసుకున్న రుణాల నుంచి తయారు చేస్తున్న వస్తువులను మార్కెట్ చేసుకోవడానికి వీలుగా శ్రీకాకుళం మున్సిపల్ హైస్కూల్ సెవెన్‌రోడ్ జంక్షన్‌లో జిల్లా స్థాయిలో ఎగ్జిబిషన్ కం సేల్ నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ క్రాంతిపదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మారావు తెలిపారు. బుధవారం మండల మహిళా సమాఖ్యలోతమ్మినేని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన పాలకవర్గ సమావేశంనకు హాజరై మాట్లాడారు. మన మహిళలు తయారు చేస్తున్న నాణ్యమైన వస్తువులు కొనుక్కోవడానికి మనం తయారు చేసిన వస్తువులు అమ్ముకోవడానికి సిక్కోలు డ్వాక్రా బజార్‌ను ఈ నెల 9వ తేదీ వరకు సద్వినియోగం చేసుకోమని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు రేణుక, వేణమ్మ అకౌంటెంట్ కళ్యాణి, క్లస్టర్ కోఆర్డినేటర్లు, గ్రామసంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## ఈ-కలెక్షన్ పాయింట్ ద్వారా రైతు ఉత్పత్తులు సేకరణ

**పలాస, జనవరి 4 ప్రభాతవార్త**



రైతులు పండించిన ఉత్పత్తులను ప్రభుత్వం నిర్ణయించిన సరసమైన ధరకు కొనుగోలు చేసి, వాటిని ఆర్‌బికెలు ద్వారా కొనుగోలుదారులకు విక్రయం చేసే సంస్థను పలాస మండలం, తర్లాకోట పంచాయతీ, సిరిపురంగ్రామంలో గిరిజన యువతీ యువకులు మరియు గిరిజనేతర సభ్యులతోకూడిన 10 మంది బోర్డు సభ్యులతో నిర్మించడం జరుగుతుంది. వందలాది రైతు కుటుంబాలకు లబ్ధి చేకూరేలా చేయడంతో పాటు రైతులకు ఆర్థిక స్వావలంబన చేకూర్చే విధంగా ఈ కలెక్షన్ సెంటర్ అందుబాటులో ఉంటుందనే ఉద్దేశంతో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముందుచూపుతో డిసిసిబి సహకారంతో శ్రీమహదేవ్ హార్టికల్చర్ ఫార్మర్ ప్రొడ్యూస్ కంపెనీ నిర్మాణం కోసం రూ.13లక్షల 50వేలు చెక్కును బుధవారం పలాస ప్రగతి భవన్‌లో బోర్డు సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పలాస పిఎసిఎస్ అధ్యక్షులు పైల వెంకటరావు (చిట్టి) వైస్ ఎంపిపి దాలమ్మ, చైర్‌పర్సన్ లక్ష్మణరావు, మోహనరావు, సెక్రటరీ సోమేష్, రమేష్, దానయ్య పాల్గొన్నారు.

## ఇచ్ఛాపురం సిఐగా ఈశ్వర్‌ప్రసాద్

**ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త**



ఇచ్ఛాపురం సిఐగా రాజాన ఈశ్వరచంద్ర ప్రసాద్ బాధ్యతలు స్వీకరించారు. ఆయన శ్రీకాకుళం టూటౌన్ సిఐగా పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన సిఐ డివివి సతీష్‌కుమార్ దిశా పోలీస్‌స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు. సిఐను రూరల్ ఎస్సై కె.రామకృష్ణ, సర్కిల్ సిబ్బంది స్వాగతం పలికారు. విధుల్లో చేరిన అనంతరం ఉన్నతాధికారులను కలిసేందుకు సిఐ వెళ్లారు.

## కిడ్నీ బాధితునికి ఆర్థికసాయం



**ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త**

కవిటి మండలం బొరివంక బొగిడియాపుట్టుగకు చెందిన రాము అనే వ్యక్తికి కిడ్నీ వ్యాధి సోకింది. తల్లి కొడుకులిద్దరూ కిడ్నీ వ్యాధికి గురి కావడంతో నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు బెల్లుపడ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించింది.

## కేన్సర్ రోగికి ఆర్థిక వితరణ



**ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త**

కేశుపురం పంచాయతీ నీలాపుపుట్టుగకు చెందిన మజ్జి సంతోషి అనే మహిళ కేన్సర్ వ్యాధితో గత కొద్ది నెలలుగా బాధ పడుతుంది. నిరుపేద కుటుంబానికి చెందిన సంతోషికి వైద్యం నిమిత్తం నీలాపుపుట్టుగ హెల్పింగ్‌హ్యాండ్స్ 12వేల రూపాయలు ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో కామేశ్వరరావు, వెంకటేష్, జ్ఞానేశ్వరరావు, నరేంద్ర, దుర్గాప్రసాద్, తేజ, రాజు, జోగారావు, సోమేష్,పాల్గొన్నారు.

## వైఎస్సార్ ఆసరా జాబితా విడుదల



**ఇచ్ఛాపురం, జనవరి 4 ప్రభాతవార్త**

రుణమాఫీ పథకంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలో వైఎస్సార్ ఆసరా జాబితాను మెప్మా మిషన్ మేనేజర్ జానకిరామారావు విడుదల చేశారు. 557 సంఘాలకు గాను 6095 మంది సభ్యులకు 4.38 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగినట్లు సోషల్ ఆడిట్ పత్రాలను 23 వార్డులకు సంబంధించి సచివాలయాల్లో జాబితాను విడుదల చేశారు. సభ్యులు జాబితా సరి చూసుకోవాలని సూచించారు. అంతకు ముందు మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి 6, 7, 20 మరియు 23 వార్డులకు చెందిన ఆరు స్వయం సహాయక సంఘాలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, సంతోష్ పాల్గొన్నారు.

## పింఛన్లతో భరోసా



**కవిటి, జనవరి 4 ప్రభాతవార్త**

వైఎస్సార్ పెన్షన్ కానుక పింఛన్లతో నిరుపేదలకు భరోసా లభించిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ అన్నారు. అగ్నికుల క్షత్రియ భవనంలో కొత్తగా మంజూరైన పింఛనుదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. పెరిగిన 2750 రూపాయల మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనింగ్ కార్పోరేషన్ చైర్మన్ నర్తురామారావు, సీడ్ ఏపీ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపిపి కడియాల పద్మ, వైస్ ఎంపిపి పూడి నేతాజీ, కర్రి గోపయ్య, సర్పంచ్ పూడి లక్ష్మణరావు, బర్ల నాగభూషణ్‌రెడ్డి, కృష్ణ రౌళో, పాండవ శేఖర్ దువ్వ వివేకానంద, యలమంచిలి నీలయ్య ఎన్ని అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మ్యాచ్ మధ్యలో లైటర్ కావాలన్న లబుషేన్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా జట్లమధ్య సిడ్నీవేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలిరోజు ఆసక్తికరమైన సన్నివేశం కనిపించింది. ప్రపంచనంబర్‌వన్ టెస్ట్‌ప్లేయర్ మార్నస్ లబుషేన్ సిగరెట్ లైటర్ కావాలంటూ డ్రెస్సింగ్‌రూమ్‌వైపు సైగచేసాడు. ఊహించని ఈ హఠాత్పరిణామంతో మైదానంలో ఉన్నవారితోసహా వ్యాఖ్యాతలు సైతం విస్తుపోయారు. ఎందుకు లైటర్ అడుగుతున్నాడో తెలియక ఆసీస్ డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉన్నవారు కాసేపు తలలు పట్టుకున్నారు. కామెంటేటర్ ఇషాగుహా అయితే లబుషేన్ సిగరెట్ కాల్చాలని అనుకుంటున్నాడేమో అంటూ సహచరులతో చర్చించాడు. మయొత్తానికి లబుషేన్ చేసిన ఈసంజ్ఞ తొలిరోజు ఆటకు హైలైట్‌గా నిలిచింది. అప్పటికే చాలాసేపు హెల్మెట్‌తో సమస్యగా ఉన్న లబుషేన్ పలుసార్లు తీస్తూ వేసుకున్న లబుషేన్ దాన్ని రిపేర్‌చేసేందుకుగాను సిగరెట్‌లైటర్ తేవాలని డ్రెస్సింగ్‌రూమ్‌కు మెసేజ్‌చేసాడు. లబుషేన్ సైగచేసిన తర్వాత డ్రెస్సింగ్‌రూమ్ సిబ్బందికి అతనెందుకు లైటర్ ఆడుగుతున్నాడో అర్థంకాలేదు. కాసేపటికి సమాచారం తెలిసివారు లైటర్‌ను తీసుకెళ్లి లబుషేన్ సమస్య పరిష్కరించారు. ఈలైటర్‌తో లబుషేన్ హెల్మెట్ లోపలిభాగంలో కాలుస్తూ రిపేర్‌చేసాడు.



# శ్రీలంకతో భారత్ అమీతుమీ!

## నేడు పుణేలో రెండో టి20

**ముంబయి:** కొత్త ఏడాదిని థ్రిల్లింగ్ విక్టరీతో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధంగా ఉంది. ఎలంకతోమూడు టి20ల సిరీస్‌లోభాగంగా గురువారం పూణె వేదికగా జరిగే రెండో టి20లో అమీ తుమీ తేల్చుకోనుంది. తొలిమ్యాచ్‌విజయంతో ఉత్సాహంగా ఉన్న టీమిండియా అదేజోరులో రెండో టి20ని కూడా గెలిచి మరో మ్యాచ్ మిగిలిఉండగానే 2:0తో సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటున్నది. తద్వారా మూడో టి20ని ప్రయోగాలకు వాడుకోవచ్చని, బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చని భావిస్తోంది. గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిన శ్రీలంకజట్టు రెండో టి20 గెలుపే లక్ష్యంగా బరిలోకి వస్తోంది. సిరీస్‌రేసులో రెండో మ్యాచ్ గెలిచి నిలవాలన్న పట్టుదలతో ఉంది. తొలిమ్యాచ్‌లో అనూహ్యకాంబినేషన్‌తో దిగిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని రాబట్టింది. టీమ్‌కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే బరిలోకి దిగే అవకాశం ఉంది. పూణె పిచ్‌స్లోగా ఉన్న నేపథ్యంలో టీమిండియా స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో బరిలోకి దిగాల్సిన అవసరం ఉంది. దీపక్‌హుటా, అక్షర్‌పటేల్, యుజ్వేంద్ర చాహల్‌రూపంలోముగ్గురు స్పిన్నర్లున్నా నాలుగో స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ లేదా వాషింగ్టన్ సుందర్‌ను తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే హర్షల్ పటేల్ బెంచ్‌కు పరిమితం కానున్నాడు. ముగ్గురు స్పిన్నర్లతో సరిపెట్టుకుంటామని భావిస్తే మాత్రం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పు ఉండదు. పిచ్‌కండిషన్స్ బట్టి తుదిజట్టును ఎంపికచేస్తారు. ఇక స్టార్ బ్యాటర్ సంజుశాంసన్ రెండో టి20 ఆడటంపై సందేహాలే. మోకాలి గాయంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. తొలిటి20లో క్యాచ్ అందుకునేందుకు డైవ్‌చేసినపుడు సంజు మోకాలికి గాయం అయింది. ప్రస్తుతంముంబయిలోనే ఉన్న ఆతడు వైద్యపరీక్షల్లో ఉన్నాడు. సంజూ దూరమైతే రాహుల్‌త్రిపాఠికి ఛాన్స్‌వస్తుంది. లేదంటే సుందర్ ఆడతాడు. ఓపెనర్లుగా ఇషాన్‌కిషన్, శుభమన్‌గిల్‌లు కొనసాగుతారు. ఫస్ట్‌డౌన్‌లో సూర్యకుమార్‌యాదవ్ బరిలోకి వస్తాడు. నాలుగోస్థానంలో సంజూశాంసన్, ఐదోస్థానంలో హార్ధిక్‌పాండ్యా, ఆరోస్థానంలో దీపక్‌హుడా బరిలోకి దిగనున్నాడు. దీపక్ హుడా తొలిమ్యాచ్‌లో దుమ్మురేపాడు. ఇక జట్టులో పేసర్లుగా శివమ్‌మావి, ఉమ్రాన్ మాల్లిక్‌లుంటారు.ఇక తుదిజట్టులో ఇషాన్‌కిషన్, శుభమన్‌గిల్ సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్/ రాహుల్ త్రిపాఠి, హార్ధిక్ పాండ్య దీపక్‌హుడా, అక్షర్‌పటేల్, అర్షదీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, హర్షల్ పటేల్/ కుల్దీప్ యాదవ్/ వాషింగ్టన్ సుందర్, శివంమావిలు ఉంటారని అంచనా.

# వైడ్ ఇవ్వలేదని అంపైర్‌పై తిట్లపురాణం!

**ముంబై:** శ్రీలంకతో జరిగే తొలి టి20లో మ్యాచ్ విన్నింగ్ పర్‌ఫార్మింగ్‌చేసిన టీమిండియా ఆల్‌రౌండర్ దీపక్ హుడాపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో సహనం కోల్పోయిన దీపక్‌హుడా అంపైర్‌పై నోరుపారేసుకున్నాడు. అసభ్యపదజాలం ఉపయోగించాడు. దీనికి సంబంధించిన విడియోనెట్టింటవైరల్‌కాగా దీపక్‌పై నెటిజన్లు మండిపడుతున్నారు.



అంపైర్లను గౌరవించడంనేర్చుకోవాలని హితవు చెపుతున్నారు. అంపైర్ల తప్పిదంతో సహనం కోల్పోవడం సహజమే అయినా అసభ్యపదజాలం ఉపయోగించడం సరికాదని క్రికెట్‌మ్యాచ్‌లను కోట్లమంది వీక్షిస్తారన్న ఇంగితం ఉండాలని మండిపడుతున్నారు. భారత్ ఇన్నింగ్‌స 18వ ఓవర్‌లో ఈఘటన జరిగింది. కసున్‌రజితా వేసిన ఈ ఓవర్‌ఐదో బంతిని ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా వేయగా వైడ్‌గా వెళ్లింది. అయితే దీపక్‌హుడా ఆఫ్‌స్టంప్‌వైపు కదలడంతో అంపైర్ అనంతపద్మనాభన్ వైడ్ ఇవ్వలేదు. దీనితో అసహనంతో దీపక్ హుడా నీ అక్క..అంటూ హిందీలో రాయలేని బూతుపదం ఉపయోగించాడు. ఇదికాస్తా స్టంప్‌మైక్‌లో రికార్డయింది. తర్వాత బంతిని సింగిల్‌తీసిన దీపక్‌హుడా వైడ్‌కోసం అంపైర్‌తో వాగ్వాదానికి కూడా దిగాడు.



# బాబానీమ్‌కరోలి ఆశీస్సులుపొందిన కోహ్లీ కపుల్!

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ దంపతులు బృందావనంలోని బాబానీమ్ కరోలి ఆశ్రమాన్ని సందర్శించారు. బుధవారం ఆశ్రమంలోని బాబా నీమ్‌కరోలి సమాధిస్థల్‌ను దర్శించిన కోహ్లీ, అనుష్కలు బాబా ఆసీస్సులుపొందారు. ఎంతోపేరొందినీ ఆశ్రమానికి పెద్దసంఖ్యలోజనం వస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో ఉన్న ఈ ఆలయాన్ని 1967లో ప్రారంభించారు. ఆశ్రమంలోనే నీమ్‌కరోలిబాబా మహాసమాధి మందిర్‌ను నిర్మించారు. ఇక్కడ సీతారామ లక్ష్మణ, హనుమాన్ మందిరంతోపాటు రూమ్‌లను సైతం నిర్మించారు. యుపిలోని ఫిరోజాబాస్‌లోని అక్బర్‌పూర్‌లో ఒక బ్రాహ్మణకుటుంబంలో కరోలిజన్మించారు. ఇక కోహ్లీపరంగాచూసేన టి20 ప్రపంచకప్ ఆడిన తర్వాత భారత్ తిరిగొచ్చిన విరాట్ న్యూఇయర్ సెలబ్రేట్‌కోసం భార్య అనుష్కతోకలిసియుఎఇ వెళ్లాడు.అక్కడినుంచి రాగానే కోహ్లీ దంపతులు బృందావనం వెళ్లి బాబా నీమ్‌కరోలి ఆశ్రమాన్ని సందర్శించారు. విరాట్ దంపతులు బాబా నీమ్‌కరోలి అనుచరులు. వీరిద్దరూ 2022 నవంబరులో ఉత్తరాఖండ్‌లోని ఆయన ఆశ్రమాన్ని కూడా సందర్శించారు. ఆశ్రమంలో ఆలివ్‌జాకెట్, బ్లాక్‌టీషర్ట్‌తో విరాట్, బ్లాక్‌క్యాప్ ధరించగా బ్లాక్‌స్వెట్టర్‌తో అనుష్కశర్మ మాస్క్‌తో తనముఖాన్ని కవర్‌చేసింది. వీరిద్దరిఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి.




# బుల్లెట్‌వేగంతో ఉమ్రాన్‌మాలిక్ బౌలింగ్

## శ్రీలంక కెప్టెన్‌ను ఔట్‌చేసిన కాశ్మీరీ పేసర్

**వాంఖడే:** ముంబయిలోని వాంఖడే స్టేడియంలో శ్రీలంకతో జరిగిన తొలివన్డేలో భారత్‌రెండుపరుగులతేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. కీలకదశలో లంక కెప్టెన్ షనక వికెట్‌తీసిన ఉమ్రాన్‌మాలిక్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. షనకనౌట్‌చేసిన బంతిని ఉమ్రాన్ గంటకు 155 కిలోమీటర్ల వేగంతో సంధించాడు. భారత బౌలర్ విసిరిన ఫాస్ట్ బాల్ రికార్డులు నమోదుచేసింది. అంతకుముందు ఈరికార్డు జస్‌ప్రీత్ బుమ్రా పేరిట ఉంది. 153.36 కిలోమీటర్ల వేగంతో బుమ్రా సంధించాడు. ఇన్నింగ్స్ 17వ ఓవర్ బౌలింగ్‌చేసిన ఉమ్రాన్ మాలిక్ బుల్లెట్ లాంటి బంతితో షనకనుపెవిలియన్‌చేర్చాడు. బౌండరీకోసం యత్నించిన షనక ఎక్స్‌ట్రాకవర్‌లో ఉన్న చాహల్‌కు క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. షనకను ఔట్‌చేసిన బంతిని ఉమ్రాన్ మాలిక్ గంటకు 155 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసాడు. 2018:19లో జరిగిన బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీలో అడిలైడ్ వేదికగా జరిగిన తొలిటెస్టులో బుమ్రా గంటకు 153.36 కిలోమీటర్లవేగంతో బంతిని విసిరాడు. తర్వాతస్థానంలో మహ్మద్‌షమీ 153.3 కిలోమీటర్లవేగంతో సంధిస్తే నవదీప్‌సైనీ 152.85 కిలోమీటర్లవేగంతో బంతులు సంధించారు. ఈ మ్యాచ్‌లో దసున్‌షనకను ఔట్‌చేయడంద్వారా మాలిక్ మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఈమ్యాచ్‌లో ఉమ్రాన్ నాలుగు ఓవర్లలో 27 పరుగులిచ్చి రెండు వికెట్లుతీయగా అంతర్జాతీయ టి20ల్లోకి ఎంట్రీ ఇచ్చిన శివమ్‌మావి నాలుగు వికెట్లుతీసి అందరినీ ఆకట్టుకున్నాడు.

# ఐపిఎల్‌కంటే వన్డే వరల్డ్‌టోర్నీ ముఖ్యం

## మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌కంటే వన్డేప్రపంచకప్‌కే ప్రాధాన్యతనివ్వాలని టీమిండియా మాజీఓపెనర్ గౌతమ్ గంభీర్ అనానడు. ఐపిఎల్ కంటే ప్రపంచకప్ గెలవడం ముఖ్యమన్నాడు. ఈ ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డేప్రపంచకప్‌కోసం టీమిండియా పకడ్బందీగా సిద్ధంకావాలనిసూచించాడు. అవసరమైతే ఈ మెగా టోర్నీకోసం ఐపిఎల్ 2023సీజన్ ఆడకుండా ఆటగాళ్లను పక్కనపెట్టాలనికూడా తెలిపాడు. సుమారు రెండున్నరనెలలపాటు ఐపిఎల్‌జరుగుతుందని, ఆటగాళ్లపై పని ఒత్తిడిభారం కాకుండా బిసిసిఐ ప్రణాళికలు వేయాలనిగంభీర్‌సూచించాడు. అందుకోసం ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరపాలని కోరాడు. ప్రపంచకప్‌కోసం కీలక ఆటగాళ్లను ఐపిఎల్‌లో ఆడించకపోయినా ఫ్రాంచైజీలు బాధపడకూడదని చెప్పాడు. ప్రపంచకప్ కంటే ఏదీ ముఖ్యమైందికాదని సూచించాడు. ఐసిసి వన్డేప్రపంచకప్ 2023ను దృష్టిలోపెట్టుకుని భారత భవిష్యత్తుపర్యటనల ప్రణాళిక ఉంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో పాల్గొనే టాప్ ఆటగాళ్ల ఫిట్‌నెస్ ఫామ్‌పై ఎప్పటికప్పుడు ఫ్రాంచైజీలతో కలిసి ఎన్‌సిఎ పర్యవేక్షించాలనిసూచించాడు. 2023 ప్రధాన లక్ష్యం వన్డే ప్రపంచకప్ టోర్నీయే కావాలని అన్నాడు. పెద్దప్లేయర్ ఐపిఎల్ మిస్ అయినా పెద్దనష్టమేం లేదన్నాడు. ఐపిఎల్‌ప్రతి ఏడాద ఇజరుగుతుందని వరల్డ్‌కప్ నాలుగేళ్లకోసారి మాత్రమే వస్తుందని, తనవరకూ తాను ఐపిఎల్ నెగ్గడం కంటే ప్రపంచకప్ సాధించడమే ముఖ్యమని గంభీర్ స్పష్టంచేసాడు.

# లాభాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు

**న్యూఢిల్లీ, జనవరి 4:** ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గడచిన ఆర్థిక సంవత్స రంలో (2021-22) 51శాతం పెరిగి రూ.2.49 లక్షల కోట్లుగా ఉంది. ఒఎన్‌జిసి,ఇండియన్‌ఆయిల్, పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, సెయిల్ అత్యధిక లాభాలను తెచ్చి పెడు తున్నా యి. 2020-21లో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం రూ.1.65 లక్షల కోట్లుగా ఉంది. ఇక నష్టాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల నష్టం అంతకుముందు ఆర్థిక సంవ త్సరంలో ఉన్న రూ.23వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్లకు తగ్గింది. అంటే నష్టాన్ని 38శాతం తగ్గించుకున్నట్లు తెలుస్తోం ది. బిఎస్‌ఎన్‌ఎల్, ఎంటిఎన్‌ఎల్, ఎయిర్ ఇండియా అస్సెట్ హోల్డింగ్స్, ఈస్టర్న్‌కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, అలయన్స్ ఎయిర్ ఏవియేషన్ ఎక్కువనష్టాలతో నడుస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల స్థూల ఆదాయం 2021-22లో రూ.31.95 లక్షల కోట్లుగా ఉంది. ఇది అంతకుముందు ఆర్థికసంవత్సరంలో రూ.24.08 లక్షల కోట్లుగా ఉంది. అంటే యేడాదిలో 33శాతం వృద్ధి చెం దింది. ముఖ్యం గా పెట్రో లియం రిఫైనరీ మార్కెటింగ్, ట్రేడింగ్ అండ్ మార్కె టింగ్, పవర్ జనరేషన్ కంపెనీలే ఆదాయంలో 69శాతం వాటా సమకూరుస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరినట్లయింది. 2021-22 సంవత్సరానికి ప్రభు త్వ రంగ సంస్థలు ప్రకటించిన డివిడెండ్ రూ.1.15 లక్షల కోట్లుగా ఉంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ రూ.73 వేల కోట్లు గానే ఉంది. ఇక ప్రభుత్వరంగ సంస్థలు ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్ డ్యూటీ జిఎస్‌టి, కార్పొరేట్ పన్ను, కేంద్ర ప్రభుత్వ రుణాలపై వడ్డీ చెల్లింపులు, డివిడెండ్, ఇతర సుంకాల రూపంలో కేంద్ర ప్రభుత్వ ఖజానాకు 2021-22లో రూ.5.07 లక్షల కోట్ల భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టాయి. ఇది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.4.97 లక్షల కోట్లుగా ఉంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపెట్టాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబరు సమావేశ మినిట్స్ బుధవారం రాత్రి వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ చివరికి 636.75 పాయింట్లు క్షీణించి 60,657.45 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 189.60 పాయింట్లు నష్టపోయి 18,042.95 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతీ సుజుకీ, టిసిఎస్ ఈ రెండు షేర్లు మాత్రమే లాభపడ్డాయి. టాటా



స్టీల్, టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.78 వద్ద నిలిచింది. రేడియంట్ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ షేర్లు బుధవారం మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర 94రూపాయలతో పోలిస్తే షేరు 10శాతం పెరిగి 103 రూపాయల వద్ద నమోదైంది. ఢిఫెన్స్ కంపెనీ అపోలో మైక్రోసిస్టమ్స్ షేరు గత ఆరు నెలల్లో 161 శాతం లాభాలను అందించింది. బుధవారం ఇంట్రాడేలో 5శాతం పెరిగింది. చివరికి 3.46 శాతం లాభపడి రూ.317.30 వద్ద నిలిచింది. టివిఎస్ ఎలక్ట్రానిక్స్ షేర్లు 20శాతం పెరిగి 352.35 రూపాయల వద్ద అప్పర్‌సర్క్యూట్‌కి చేరింది.

# కొత్త యేడాదిలో అంబానీ ఫస్ట్ డీల్..

**ముంబై, జనవరి 4:** ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా కొనసాగుతూ వస్తున్న ముఖేష్ అంబానీ కొత్త యేడాదిలో నయా డీల్‌కు తెర తీశారు. ఈయనకు చెందిన రిలయన్స్ రిటైల్ ముఖ్యమైన ప్రకటన చేసింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కంపెనీ గుజరాత్‌కు చెందిన సోస్యో హుజూరి బేవరేజెస్‌లో 50శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది కూల్ డ్రింక్స్ తయారు చేసే కంపెనీలు. సోస్యో బ్రాండ్ కింద కూల్ డ్రింక్స్ తయారు చేసి విక్రయిస్తోంది. ఇప్పుడు రిల యన్స్ రిటైల్‌కు చెందిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఈ బ్రాండ్‌ను సొంతం చేసుకుంది. కొత్త డీల్ ప్రకారం చూస్తే, సోస్యో హజూరి బేవరేజెస్‌లో అంబానీలకు 50శాతం వాటా, మిగిలిన సగం వాటా హజూరి కుటుం బానికి ఉంటుంది. సోస్యో హజూరి బేవరేజెస్ కంపెనీ 100 యేళ్ల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తూ రావడం విశేషం. భారత స్వాతంత్ర్య పోరాటంలో స్వదేశీ ఉద్య మం ఉత్పత్తి సోస్యోను 1923ఓ అబ్బాస్ అబ్దుల్ రహీం హజూరి స్థాపించారు. దేశీయ సాఫ్ట్ డ్రింక్స్ మార్కెట్లో కార్యకలాపాలు అందిస్తున్న ప్రముఖ కంపెనీల్లో సోస్యో హజూరి బేవరేజెస్ కూడా ఒకటిగా కొనసాగుతోంది. రిలయన్స్ రిటైల్ తాజా జాయింట్ వెంచర్‌తో బేవరేజెస్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకో నుంది.




రిలయన్స్ రిటైల్ ఇప్పటికే చంపా బ్రాండ్‌ను కూడా కొనుగోలు చేసిన విషయం విదితమే. సోస్యో ఫార్ములేషన్ అనుభవంతో కస్టమర్లకు ఇంకా వినూత్న మైన ప్రొడక్టులను కూడా అందుబాటులోకి తెచ్చే అవకా శం ఉంటుంది. ఆర్ఆర్‌వి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ మాట్లాడు తూ, వంద యేళ్ల నాటి చరిత్ర కలిగిన స్వదేశీ బేవరేజెస్ బ్రాండ్ సోస్యోను తమ కన్స్యూమర్ బ్రాండ్ పోర్ట్‌ఫోలియోలోకి ఆహ్వానిస్తున్నామ న్నారు. తమ బల మైన నెట్‌వర్క్, పరిజ్ఞానం, వినియోగదారులవల్ల సోస్యో బ్రాండ్ ఎదుగుదలకు మరింత దోహదపడతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రిల యన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌తో భాగస్వామ్యం కుదుర్చు కోవడం ఆనందంగా ఉందని సోస్యో హజూరి బేవరేజెస్ చైర్మన్ అబ్బాస్ హజూరి తెలిపారు. తమకు బలమైన, సుముఖమైన భాగస్వామి లభించిందని, దీనివల్ల సోస్యో వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

# 'బికె మోడీ' రియాల్టీలో వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జనవరి 4:** రానున్న ఐదేళ్లలో దేశీయంగా రియాల్టీ, వెల్‌నెస్ విభాగాలలో కార్యకలాపాల విస్తరణపై దృష్టిపెట్టినట్లు బికె మోడీ గ్రూప్ తాజాగా పేర్కొంది. భారీ వృద్ధి అవకాశాలున్న ఈ రెండు రంగాలలో బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో ఉన్నట్లు వెల్లడించింది. రియాల్టీ, వెల్‌నెస్ విభాగాలలో కొత్త టెక్నాలజీలకు వీలున్నట్లు గ్రూప్ వ్యవస్థాపకులు బికె మోడీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత ప్రాజెక్టులలో విదేశీ ఇన్వెస్టర్లను భాగస్వాములు చేయనున్నట్లు తెలియచేశారు. ఒక డెవలపర్‌తో కలిసి ఇప్పటికే ముంబైలో వాణిజ్య రియాల్టీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ బిజినెస్‌ను మరింత విస్తరించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ స్మార్ట్ సిటీ ఆలోచనపై స్పందిస్తూ యుపిలోని రామ్‌పూర్‌లో మిక్స్‌డ్ వినియోగానికి వీలైన ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నట్లు మోడీ తెలియచేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.